ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 188, పేజీలు : 10+6 వెల : 8.00



వర్షారౌత్‌ను ప్రశ్నించిన ఇడి అధికారులు 5లో
తైవాన్ కీలక అధికారి అనుమానాస్పద మృతి


# రాష్ట్రంలో 16 హెల్త్ హబ్‌లు



## మూడేళ్లలో రూ.100కోట్లతో 100పడక ఆస్పత్రులు నిర్మించేవారికి ఉచితంగా ఐదెకరాల భూమి

## అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ వంటి ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి

## అవినీతి విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదు: సిఎం జగన్


**విజయవాడ, ఆగస్టు6 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో వైద్యఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు16 హెల్త్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారుకనీసం రూ.100కోట్లు పెట్టుబడితో 100 పడకల మల్టీ/సూపర్ స్పెషాలిటి ఆస్పత్రిని 3 ఏళ్ళలో పూర్తి చేసే విధంగా ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే వారికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు.ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి ప్రతి జిల్లా కేంద్రంలోను,నగరపాలక సంస్థ పరిధిలోను హెల్త్‌హబ్‌ను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.ఏపీ ఈ విషయంలో జిల్లాల కలెక్టర్లుకు,నగరపాలక సంస్థల కమిషనరులకు ప్రభుత్వం తరపున మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 5 ఎకరాలు వరకు భూమిని ఉచితంగా మార్గదర్శక పద్దతిలో కేటాయించాలని ఆదేశించారు.ముందుకుగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో హెల్త్‌హబ్‌లు ఏర్పాటు చేసి,క్రమంగా దశల వారిగా అన్ని జిల్లా కేంద్రాల్లోను హెల్త్ హబ్‌లు ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోంది.ఈ క్రమంలోనే అన్ని జిల్లా కేంద్రాల్లో హబ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళలో నాడు-నేడు అమలుచేసి, వాటి పరిస్థితులను సమూలంగా మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆధునీక వైద్యం,సూపర్ స్పెషాలిటీ సేవల కోసం ఇక జిల్లా,రాష్ట్రం దాటి పోనవసరంలేదన్నారు.క్యాన్సర్,గుండె సంబంధిత చికిత్సలు,నెప్రాలాజీ, యురాలజీ, ఆర్థోపెడిక్ చికిత్సలతో సహా అన్ని ఇతర వ్యాధులకు సూపార్ స్పెషాలిటీ వైద్య చికిత్సలు మన రాష్ట్రంలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుదారులకు 50శాతం బెడ్లు కేటాయించడం ద్వారా అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలాజీ వంటి ప్రత్యేక వైద్య సేవలు ఇంటి దగ్గరల్లో లభ్యమగుతాయన్నారు,ఆరోగ్యంతో పాటుగా ఇతర సంక్షేమ కార్యక్రమాలకు ప్రాథాన్యతను ఇస్తామన్నారు. రాష్ట్రంలో పాఠశాలల విద్యార్దుల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.ముఖ్యంగా సంక్షేమ హాస్టల్‌లో విద్యార్దుల ఆరోగ్య స్దితిగతుల ప్రత్యేక శ్రద్ద తీసుకుంటామన్నారు.ప్రతి సంక్షేమ వసతి గృహాన్ని తరచుగా వైద్య ఆరోగ్యకార్యకర్తలు,వైద్యాధికారులు సందర్శిస్తారన్నారు.ప్రభుత్వం ఇప్పటికే తీసుకున్న కార్యచరణను అనుసరించి నాడు-నేడులో భాగంగా హాస్టళ్ళలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు. అన్ని హాస్టళ్ళలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. ఆహారంలో అన్నిరకాల పౌష్టికాహారం ఇవ్వాలి. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా ≫2



# ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ ఎన్నిక

మొత్తం పోలయిన ఓట్లు: 725
ధన్‌ఖడ్- 528
మార్గరెట్ ఆల్వ- 182
11న బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** భారత ఉపరాష్ట్రపతిగా పశ్చిమబెంగాల్ గవర్నర్ జగదీప్ ధన్‌ఖడ్ ఎన్నికయ్యారు. విపక్ష కూటమి అభ్యర్థి మార్గరెట్ ఆల్వాపై ఆయన విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. పోలింగ్‌లో బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ అభ్యర్థిగా పోటీ చేసిన జగదీప్‌ధన్‌ఖడ్‌కు 528 ఓట్లు రాగా ఆయనపై పోటీ చేసిన విపక్షాల అభ్యర్థి మార్గరెట్ ఆళ్వాకు 182 ఓట్లు మాత్రమే వచ్చాయి.శనివారం పార్లమెంటు హాలులో పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు జరిగింది. మొత్తం 780మంది ఓటర్లలో 725మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. 15ఓట్లు చెల్లని ఓట్లుగా ప్రకటించారు. మొత్తం 92.94 శాతం ఓట్లు పోలయినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. విజేతకు 356 ఓట్లు రావాల్సి ఉంటుంది. అదే ధన్‌ఖడ్‌కు 528 ఓట్లు రావడంతో ఆయనే విజేతగా ప్రకటించారు. చెల్లుబాటు అయిన ఓట్లలో ధంకర్‌కు 74.36 శాతం ఓట్లు వచ్చాయి. గడచిన ఆరు పర్యాయాలు జరిగిన ≫2




## వినూత్న రాకెట్ నేడు నింగిలోకి

### ఇస్రోకు గేమ్ ఛేంజర్ ఎస్ఎస్ఎల్‌వి

### అమెరికా స్పేస్ ఎక్స్ కన్నా తక్కువ రోజుల్లో తయారీ

### అంతరిక్షంలోకి ఆజాది శాట్, ఈవోఎస్2 ఉపగ్రహాల ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 6 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు మరో కీలక ఘట్టానికి చేరువయ్యారు. తక్కువ ఖర్చు, ఎక్కువ ఆదాయం అనే లక్ష్యంతో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వీ) పేరుతో సిరీస్‌లోని తొలి రాకెట్ నిర్మించి ప్రయోగిస్తున్నారు. భారత్ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలు స్వయంగా తయారు చేసుకోవడం ప్రారంభించిన తర్వాత ఇది 6వ రకం ఉపగ్రహ ప్రయోగ వాహకనౌక. శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎల్‌వీ), ఆగ్మెంటెడ్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎఎస్ఎల్‌వీ), పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్‌వీ), జియో సింక్రనస్ లాంచ్ వెహికల్ (జీఎస్ఎల్‌వీ)లతో పాటు అతి పెద్ద రాకెట్ జీఎస్ఎల్‌వీ మార్క్3 సిరీస్‌లను భారత శాస్త్రవేత్తలు విజయవంతంగా రూపొందించి ఉన్నారు. ప్రస్తుతం 6వ తరహా రాకెట్ శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో మొదటి ప్రయోగ వేదికపై నింగికి ఎగిరేందుకు సిద్ధంగా ఉంది. ప్రతికూల వాతావరణం భయపెట్టినప్పటికీ శనివారం ఆకాశం మరోసారి ప్రశాంతంగా మారడంతో శాస్త్రవేత్తలు ముందుగా ప్రకటించినట్లుగానే ఆదివారం ఉదయం 9.18 గంటలకు ఎస్ఎస్ఎల్‌వీ-డీ1 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి కేవలం 7 గంటల కౌంట్‌డౌన్ సమయాన్ని తీసుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున 2.18 గంటలకు కౌంట్‌డౌన్ మొదలవుతుందని ఇస్రో వర్గాలు వెల్లడించాయి. ఈ రాకెట్ ద్వారా భారత భూపరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-02తో పాటు 750 మంది బాలికలు రూపొందించిన ఆజాద్‌కి శాట్ ఉపగ్రహాలను భూమినుంచి 356 కిలో ≫2



# తెలంగాణ సహా 7 రాష్ట్రాల్లో హై అలర్ట్

## అధికంగా పెరుగుతున్న కరోనా కేసులు

## ఒక్క రోజులో 19 వేలు పైనే, మరో 49 మంది మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దేశంలో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతుండటంతోకేంద్రం ఏడు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీచేసింది. ఢిల్లీతోపాటు మరు ఆరు రాష్ట్రాల్లో కేసులు పెరుగుతుండటంతో పరీక్షలు పెంచాలని, కేసులను వెంటనే గుర్తించి కొవిడ్ నిబంధనలు వెంటనే అమలుచేయాలనిఆదేశాలు జారీచేసింది. ఢిల్లీ, కేరళ, కర్ణాటక, వమారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్‌భూషణ్ హెచ్చరికలు జారీ చేసారు. రానున్న పండుగ లసీజన్‌లో జనసమూహాలు మరింతపెరిగే ప్రమాదం ఉందని, అందువల్ల వైరస్ వ్యాప్తికి ఎక్కువ దోహదకారి అవుతుందని వెంటనే కట్టడి కార్యాచరణ వేగవంతంచేయాలని ఆదేశించారు. ఏడురాష్ట్రాల్లోని అన్ని జిల్లా ల్లోను ముందు పరీక్షలు ముమ్మరంచేయాలని ఆర్‌టిపిసిఆర్, ర్యాపిడ్ యాంటిజెన్ పరీక్షలు మరింతగాచేయాలని సూచించారు. ఎక్కువ కేసులున్న జిల్లాలను మరింతగా పర్యవేక్షణచేయాలని, పాజిటివ్‌రేటు ఎక్కువ ఉన్న క్లస్టర్లపై ప్రత్యేకకార్యాచరణ అమలుచేయాలని కోరారు. ఢిల్లీకిరాసిన లేఖలో దేశరాజధానిలో కూడా ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని, సగటున రోజుకు 811కేసులు చొప్పున గడచిన ≫2

# విశాఖలో తొలి మంకీపాక్స్?

## ఆందోళనలో ప్రజలు: భయం అక్కరలేదంటున్న జిల్లా వైద్యశాఖాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి

**జ్ఞానాపురం (విశాఖపట్నం), ఆగస్టు 6, ప్రభాతవార్త:** విశాఖలో తొలి మంకీఫాక్స్ వైరస్ కేసు నమోదైనట్టు తెలుస్తోంది. ఈ కేసు పుర్వాపరాలను చెప్పడానికి జిల్లా వైద్యశాఖ ఇష్టపడటం లేదు. విశాఖలో మంకీఫాక్స్ తొలికేసు నమోదు కావడంతో నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఇప్పటివరకు సుమారు నాలుగు మంకీఫాక్స్ కేసులు నమోదు కావడం, తాజాగా విశాఖలో ఈ కేసు వచ్చినట్టు వైద్యులు బహిర్గతం చేయడంతో మంకీఫాక్స్ అనుమానిత కేసు విశాఖ చేరిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 23ఏళ్ళ వైద్య విద్యార్థికి ఈ వ్యాధి సోకినట్టు వైద్యవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ విద్యార్థి ఇటీవల హైదరాబాద్ నుంచి విశాఖ వచ్చినట్టు తెలుస్తుంది. దీనిపై జిల్లా వైద్యశాఖాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. వైద్య విద్యార్థిని కెజిహెచ్‌లో చికిత్స అందించేందుకు తొలుత జిల్లా వైద్యశాఖ కెజిహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మైథిలి అంగీకరించలేదని తెలుస్తోంది. ఇప్పటికే కోవిడ్ కేసులు, అత్యవసరంగా వైద్యం అందించే కేసులకు అవసరమైన వసతులు మాత్రమే ≫2

# కుప్పం టౌన్‌బ్యాంక్‌లో రూ 2.43కోట్లకు తేలని లెక్కలు

## రీ ఆడిటింగ్‌లో స్పష్టం

## తాత్కాలిక ఉద్యోగులకు కీలక కుర్చీలు ఇచ్చే యత్నాలు?

## బ్యాంకు మనుగడపై ఖాతాదారుల్లో ఆందోళన




కుప్పం పట్టణంలోని సహకార టౌన్‌బ్యాంక్

**కుప్పం, ఆగస్టు 6 ప్రభాతవార్త:** సుమారు వంద సంవత్సరాల చరిత్రకు దగ్గరవుతున్న కుప్పం సహకార కోఆపరేటివ్ టౌన్‌బ్యాంక్‌లో గత ంలో బంగారు రుణాల పేరిట, నగదు లోన్ల పేరిట దాదాపు 2 కోట్లకు పైగా నిధులు పక్కదారి పట్టిన విషయం పాఠకులకు విదితమే. అయితే ఈ నగదుకు సంబంధించి ప్రస్తుతం మరోమారు బ్యాంకు పాలకవర్గం 2018-19సం॥కుగాను రీ ఆడిటింగ్ చేయించగా సుమారు 2.43కోట్ల రూపాయలకు సంబంధించి లెక్కలు తేలలేదని ఆడిటింగ్ అధికారులు నిర్ధారణ చేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. దీంతో బ్యాంకు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న నేపథ్యంలో ఖాతాదారులు ఆందోళనకు గురవుతున్నారు. వైకాపా అధికారంలో వచ్చాక 2020లో టౌన్‌బ్యాంక్ ఛైర్మన్‌గా పివి ఉపేంద్రకుమార్ మరో ఇద్దరి ్న పిఐసి కమిటీ సభ్యులుగా నియమించారు. నూతన బ్యాంకు కమిటీ బ్యాంకు పరిధిలో సుమారు రెండు కోట్ల మేర నిధులు పక్కదారి పట్టాయని అవకతవకలు వెలికితీయడంతో ఈ విషయం చర్చకు దారి తీసింది. ఈ వ్యవహారంలో బ్యాంకుకు చెందిన ఐదుమంది ఉద్యోగులను అప్పట్లోనే తొలగించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఈ వ్యవహారంలో మరో ఇద్దరు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు నిర్ధారించి వారిని విధులనుంచి తొలగించారు. గతంలో 2కోట్ల రూపాయల పక్కదారి వ్యవహారంలో సుమారు 70లక్షల దాకా మాత్రమే రికవరీ అయినట్లు సమాచారం. అయితే బ్యాంకులో జరిగిన కుంభకోణం వెలికితీసిన పాత పాలకవర్గాన్ని కాదని ఈ వ్యవహారం ఇలాగే కొనసాగుతుండగా టౌన్‌బ్యాంక్‌కు ఈఏడాది ఫిబ్రవరిలో ఛైర్మన్‌గా భాగ్యరాజ్ ప్రభంజన్ ఛైర్మన్‌గా మరో ఇద్దర్ని సభ్యులుగా కొత్త పాలకవర్గాన్ని నియమించారు. నూతన పాలకవర్గం గతంలో బ్యాంకులో జరిగిన అవకవతకలకు సంబంధించి విధుల నుంచి తొలగించిన ఇద్దర్ని అధికార పార్టీ నేతల ఒత్తిడితో మరలా ఉద్యోగంలో తీసుకున్నట్లు సమాచారం. రీ ఆడిటింగ్‌లో వారి తప్పు లేదని తెలిస్తే కొనసాగిస్తామని లేకుంటే విధులనుంచి తొలగిస్తామని చెప్పి పాలకవర్గం ≫6

# సిఎం జగన్ హస్తినకు పయనం


**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం సాయంత్రం ఢిల్లీ వెళ్ళారు.ఆయన శనివారం శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస జూనియర్ కాలేజీ మైదానంలో జరిగిన శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ కుమారుడి వేడుకల్లో పాల్గొన్నారు.వధువరులను దీవించారు.అనంతరం విశాఖ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.ఈరాత్రికి వన్‌జన్‌పథ్‌లో ఆయన బస చేస్తారు.ముఖ్యమంత్రి ఢిల్లీ చేరుకున్న సందర్భంలో పార్టీకి చెందిన ఎంపీలు ఘనంగా స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి 7వ తేది ఆదివారం ఉదయం 9జ30గంటలకు రాష్ట్ర పతిభవన్ చేరుకుంటారు.ఆ తరువాత నుంచి సాయంత్రం 4.30గంటల వరకు అక్కడే జరిగే నీతి ఆయోగ్ గవరి ్నంగ్ కౌన్సిల్ ఏడవ సమావేశంలో పాల్గొంటారు. సీఎం జగన్ ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షాలను కలుసుకునే అవకాశం ఉంది.



## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 58.80 కోట్లు |
| మరణాలు-64.34 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 19,406 |
| మరణాలు - 49 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 652 |
| మృతులు -0 |

# ప్రధానితో చంద్రబాబు భేటీ



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాత వార్త ప్రతినిధి:** అజాదీకా అమృ త్సోవ్ సందర్భంగా శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీ నిర్వహించిన సమావేశంలో ఏపీ విపక్షనేత చంద్రబాబు పాల్గొన్నారు.ఈ సమావేశం అనంతరం చంద్రబాబుతో ప్రధాని నరేం ద్రమోడీ చాలా స్వల్పకాలం పాటు ముచ్చటించారు.వీరిద్దరు మాట్లాడుకోవడం విపక్షవర్గాలు ప్రాధాన్యతంశంగా ప్రచారం చేస్తున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల తరువాత మోడీ, చంద్ర బాబులు ప్రత్యేకంగా సమావేశమైన సందర్భాలు లేవు.అయితే నేటి పరిణామం రాజకీయ దిశలో చోటు చేసుకుందనే ప్రచారం జరుగుతుంది. ఏపీలో పవన్ నేతృత్వంలో జెసీపీ. బీజెపి, టీడీపి నడుమ పొత్తు ఉండే అవకాశాలున్నాయనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని చంద్రబాబుతో మాట్లాడటం విశేషతతో కూడుకున్న అంశంగా ప్రచారం జరుగుతుంది. ప్రచారంలో వున్న మరో సమాచారాన్ని అనుసరించి మోడీ చంద్రబాబుల నడుమ అయిదు నిమిషాలకు మించి చర్చ జరగలేదంటున్నారు. చంద్ర బాబును మోడీ ఆయన ఆరోగ్యం గురిం, ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఎన్టీఆర్ కుమార్తె ఉమామహేశ్వరి గురించి ఆరా తీసారంటున్నారు.




7-8Pg2exHNWMJQE:Layout 1 8/7/22 12:31 AM Page 1





శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ధన్‌ఖడ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఎంపి విజయసాయిరెడ్డి

## ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన జగదీప్ ధన్‌ఖడ్‌ను అభినందించిన విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** భారతదేశ 14వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన జగదీప్ ధన్‌కర్‌కు శనివారం వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. రాజ్యసభ ఛైర్మన్‌గా, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో, ప్రజల సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో ధన్‌కర్ చారిత్రక పాత్ర పోషిస్తారని తాను ఖచ్చితంగా అనుకుంటున్నట్టు విజయసాయిరెడ్డి ట్వీట్టర్ వేదికగా వివరించారు.

## ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్ ఎన్నిక

≫ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతోగెలిచిన అభ్యర్థిగా జగదీప్ ధన్‌ఖడ్‌నిలిచారు. 1997నుంచి చూస్తే ధన్‌ఖ డ్‌కే అత్యధిక మెజార్టీ లభించింది. సుమారు 55 ఎంది ఎంపిలు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓట్లు వేయలేదని అధికారికంగా నిర్ధారణ జరిగింది. బెంగాల్ తృణమూల్‌కాంగ్రెస్‌కు మొత్తం 36 మంది ఎంపిలున్నారు. వారిలో 23గ్గురు లోక్‌సభలో ఉన్నారు. వీరంతా కూడా ఎన్నికల్లో పాల్గొనలేదు. అయితే ఇద్దరు ఎంపిలు మాత్రం తమ ఓట్లువేసారు. విపక్ష అభ్యర్థి మార్గరెట్ ఆల్వా ధంకర్ విజయంపై ఆయన్ను అభినం దించారు. వివిధప్రతిపక్షాల నాయకులకు కూడా ఆమె తనకు సహరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యాయి. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాసామ్యపటిష్టత, పార్ల మెంటు హుందా తనాన్ని పునరుద్ధరించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని ఆళ్వా ఈసందర్భంగా పేర్కొన్నారు. 1951 లో జాట్‌కుటుంబంలో జన్మించిన ధంకర్ రాజస్థాన్‌లోని కిథానాఅనే చిన్నగ్రామంనుంచి అంచలెంచెలుగా ఎదిగారు. ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి చీఫ్ జెపినడ్డాలు ధన్‌ఖడ్‌ను అభినందించారు. ధంకర్‌కు ఎన్డీయేతర పక్షాలనుంచి కూడా మద్దతు లభించింది. నవీ న్‌పట్నాయక్ బిజుజనతాదళ్, జగన్‌మోహన్‌రెడ్డికి చెందిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్, మాయా వతి బహుజన్‌సమాజ్‌పార్టీ, చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ, జార్ఖండ్‌ముక్తి మోర్చా, అకాలిదళ్, ఏక్‌నాథ్‌షిండే శివసేన వర్గాలు మద్దతిచ్చాయి. తెలంగాణ రాష్ట్ర సమితి, ఆమ్‌ద్మీపార్టీ, శివసేన ఉద్ధవ్ థాకే వర్గానికి చెందిన తొమ్మిది మంది ఎంపిలు మాత్రం మార్గరెట్ ఆల్వాకు మద్దతిచ్చారు.



శనివారం పార్లమెంట్ భవనం వద్ద టిడిపి పార్లమెంట్ సభ్యులతో చంద్రబాబు

# రాష్ట్రంలో 16 హెల్త్ హాబ్‌లు

≫ అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బీసీ, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్లలో 4,84,862 మంది విద్యార్థులున్నారని అధికారులు తెలిపారు. దాదాపు 43వేల హాస్టళ్లకు స్వంత భవనాలు ఉన్నాయని తెలిపారు. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఆ హాస్టళ్లలో మార్పులు చేస్తామని సీఎం జగన్ పేర్కొన్నారు. ఎన్నికల్లో నవరత్నాలను ప్రణాళికలో అమలు చేస్తామని ప్రకటించి చామన్నారు.అన్నట్టుగానే నిబద్ధతతో ప్రజలకు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన అనేక సంక్షేమ పథకాలపై ఆయా ప్రభుత్వ యంత్రాంగానికి చెందిన అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.ఈ విషయంలో విషయంలో క్షేత్ర స్థాయి నుంచి ఉన్నత యంత్రాంగం వరకు అలసత్వం ఉండకూడదన్నారు. అధికార యంత్రాంగంలో సహ ఏ రంగంలోనైనా అవినీతిని ఎంత మాత్రం సహించేది లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు.అవినీతి విషయంలో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. అవినీతి నిరోధానికి తీసుకున్న చర్యలపై 14400 కాల్‌సెంటర్, కేబినెట్ సబ్‌కమిటీ నివేదిక, ఐఐఎమ్ అహ్మదాబాద్ నివేదిక, రివర్స్ టెండరింగ్, జ్యుడీషియల్ ప్రివ్యూ తదితర అంశాలపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు..1902 నెంబర్‌ను ఏసీబీతో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుండి అవినీతిపై వచ్చే ఫిర్యాదులను కూడా స్వీకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను మానిటరింగ్ చేసే వ్యవస్థ బలంగా ఉండాలన్నారు, 1902కు వచ్చే కాల్స్‌పై బలోపేతమైన అమలు విభాగం ఉండాలన్నారు., దీనికి కలెక్టర్ కార్యాలయాను కూడా అనుసంధానం చేయాలని సూచించారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎమ్‌డివో, టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండకూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు. అవినీతికి ఆస్కారంలేని విధానాలతో మనం ముందుకు వెళ్ళాలన్నారు. అవినీతి అంటే భయపడే స్థాయికు రావాలన్నారు. 14400 నెంబర్‌పై మరింత ప్రచారం నిర్వహించాలని, పర్మినెంట్ హోర్డింగ్స్ పెట్టాన్నారు. కొన్ని అవినీతి కేసుల విచారణ 25 ఏళ్లుగా కొనసాగుతుండటంలో అవినీతి నిరోధకత విషయంలో సీరియస్‌గా లేమనే సంకేతాలు ప్రజల్లోకి వెడుతున్నాయన్నారు. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన తర్వాత వెంటనే చర్యలు తీసుకునేలా విధానాలు ఉండాలన్నారు. దీనికోసం అసెంబ్లీలో చట్టం తీసుకువచ్చేలా బిల్లును రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పైస్కూల్లో ఉన్న 50% అవినీతిని నిర్మూలించామన్నారు.మిగిలిన 50% అవినీతిని కూడా నిర్మూలించాలన్నారు. విద్యవ్య వస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు.ప్రతి జిల్లా,పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.గేత,నేత,మత్స్యకార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి,వారి సమస్యలను నేరుగా గమనించిందు వలనే అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యకలాపాలు అమలులోకి వచ్చాయన్నారు.60లక్షల మందికి ఐదేళ్లుగా పెన్షన్లు అందచేస్తున్నామన్నారు.పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి ఉండి గమనిస్తే వారి సమస్యలు అనేకంగా గుర్తించగలుగుతామన్నారు. వాటిని పరిష్కరించడానికి వీలు కుదురుతుందన్నారు. కార్యకర్తలు పార్టీ పథకాలను ప్రజల మధ్యకు తీసుకుని వెళ్ళాలన్నారు. వీటిపై కొందరు సృష్టించే అపోహాలను ప్రజల నుంచి తొలిగించాలన్నారు .ప్రభుత్వం గ్రామీణ వాతావరణంలో ప్రశాంతత, సంఘటితను ఆశిస్తుందన్నారు.ప్రభుత్వం గుండెల నిండా జనం అజెండాగా పనిచేస్తుందన్నారు. మనం సంక్షేమంపై సంతకం చేస్తున్నామంటే ప్రతి కార్యక్రమం అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.

## 7 రాష్ట్రాల్లో హై అలర్ట్

≫ నెలరోజులుగాపెరుగుతున్నట్లు తెలిపారు. ఈనెల ఐదో తేదీన ఏకంగా 2202 కేసులు నమోదయిన సంగతి తెలిసిందే. పాజిటివిటీరేటు కూడా 10శాతానికిపైబడింది. దేశంలోని మొత్తం వారం కేసుల్లో ఒక్క ఢిల్లీలోనే 8.2శాతం కేసులునమోదయ్యాయి. 1.86 రెట్లు కేసులుపెరుగుతున్నట్లు వెల్లడించారు.గతనెల 29వ తేదీ 1492 కేసులునమోదయితే ఆగస్టు ఐదో తేదీ ఏకంగా 2202 కేసులు వచ్చాయి. 5.90శాతం ఉన్న పాజిటివిటీరేటు రానురాను 9.86శాతానికి చేరింది. కేరళలో కూడా 2347 కేసులు సగటున ప్రతిరోజు వస్తున్నాయి. మహారాష్ట్రలో 2135 కేసులు కూడా ఉన్నాయి. జిల్లాల వారీగా వైరస్ పెరుగుతున్నట్లు ఆయన తెలిపారు. అంతర్జాతీయ ప్రయాణీకులు దేశంలోకి రాగానే వారి నమూనాలుసేకరించి జన్యుకణాలతో బేరీజువేయాలనిసూచించారు. అలాగే ఏడురాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా అర్హులైన జనాభాకు వ్యాక్సినేషన్‌కూడా వేగవంతంచేయాలని సెప్టెంబరు 30వ తేదీవరకూ కొవిడ్ వ్యాక్సినేషన్ అమృత్ మహోత్సవ్ నడుస్తున్నందున ఈ లోపే వ్యాక్సినేషన్‌ను పూర్తిచేయాలని సూచించారు. కాగా గడచిన 24 గంటల్లో దేశంలో 19,406 కేసులునమోదుకాగా 49 మంది చనిపోయారు. క్రియాశీలకేసులు మొత్తం 0.31శాతంగ ఆఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.50శాతం కాగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. ఇక రోజువారి పాజిటివిటీరేటు సగటు, 4.96శాతం కాగా వారం ప్రాతిపదికన గణిస్తే 4.63శాతంగా ఉంది. ఇక దేశవ్యాప్తంగా 205.92 కోట్ల కరోనా టీకాలువేసినట్లుకేంద్రం వెల్లడించింది. గత 24 గంటల్లో రికవరీలు 19,928మందివరకూ ఉన్నారు. కొత్తకేసులకంటే రికవరీలు ఎక్కువగా నమోదుకావడం కొంత ఊపిరినిచ్చే అంశం. రాష్ట్రాల వారీగాచూస్తే మహారాష్ట్రలో 2024 మందికిసోకి ఐదుగురుచనిపోయారు. కేరళలో 1303 మందికిసోకి 12 మంది చనిపోగా కర్ణాటకలో 2042 మందికిసోకి ఇద్దరుచనిపోయారు.

తమిళనాడులో 1141, ఆంధ్రప్రదేశ్‌లో 231, ఉత్తరప్రదేశ్‌లో 878, పశ్చిమబెంగాల్‌లో 783, ఢిల్లీలో 2419, ఒడిశాలో 836, రాజస్థాన్‌లో 431, గుజరాత్‌లో 947, ఛత్తీస్‌ఘర్‌లో 435, మధ్యప్రదేశ్‌లో 169, హర్యానాలో 1055,బీహార్‌లో 212, తెలంగా ణలో 984,పంజాబ్‌లో 461,జమ్ముకాశ్మీర్‌లో 823, ఉత్తరాఖండ్‌లో 331, జార్ఖండ్‌లో 125, హిమాచల్‌ప్రదేశ్‌లో 780, గోవాలో 156, మిజోరమ్‌లో 181,త్రిపురలో 118, ఛండీఘర్‌లో 126, సిక్కింలో 100 చొప్పున కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి.

## శ్రీశైలంలో 1 క్రస్ట్‌గేట్ ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు 6,ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వయర్ క్రస్ట్‌గేట్లు నాలుగింటిని మూసివేసి కేవలం 1 క్రస్ట్‌గేట్‌ను మాత్రమే నీటి విడుదల చేయండ జరుగుతుంది. 1 క్రస్ట్‌గేట్లను ఒకోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి స్పిల్‌వే గుండా 2.7937 క్యూసెక్కుల నీరు దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది.ఎగువ దూరాల నుండి గేట్ల ద్వారా 32.324 కూసేక్కుల నీటి విడుదల చేస్తుండగా విద్యుత్ ఉత్పత్తి ద్వారా 41.191 క్యూసెక్‌ల నీరు, సుంకేసుల నుండి 62.040 కూసెక్కుల నీరు మొత్తం 1,35,555 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చి చేరుతుంది శనివారం సాయం త్రం ఆరు గంటల సమయానికి శ్రీశైలం జలాయం నీటి మట్టం 884.70 అడుగులు ఉండగా నీటి నిల్వ సామర్థ్యం 213.8824 టీయంసీలుగా నమోదు అయింది. కాగా శ్రీశైలం కుడిగట్టు విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తుత్పత్తి చేస్తూ 31693 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఎదమగట్టు జల విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తత్పి 31784 కూ..నీటిని విడుదల చేస్తున్నారు.



వారం - వర్జ్యం

**7-8-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష
దశమి రా.7-18; అనూరాధ మ.1-06
వర్జ్యం రా.6-21 ల 7-51
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వారఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** భూ తగాదాలు తీరుతాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

**మిథునం:** వ్యాపారులకు లాభదాయకం. అనుకోని వార్తలు వింటారు.

**కర్కాటకం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**కన్య:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఊహించని ధన లాభ సూచన.

**తుల:** ప్రతికూలతలు ఏర్పడినా ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. పెట్టుబడులు లాభిస్తాయి. గృహ యోగం.

**ధనుస్సు:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మకరం:** ప్రయాణం లాభిస్తుంది. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**కుంభం:** మొండి బకాయిలు వసూలవుతాయి. కుటుంబంలో మనస్పర్థలు.

**మీనం:** ఆరోగ్య సమస్యలను అలక్ష్యం చేయకండి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వినూత్న రాకెట్ నేడు నింగిలోకి

≫ మీటర్ల తక్కువ ఎత్తులో ప్రవేశపెట్టనున్నారు.

**సరికొత్త రాకెట్ ప్రయోగానికి సర్వంసిద్ధం:** 10 కిలోల నుంచి 500 కిలోల తేలికైన బరువు కలిగిన ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడానికి మన శాస్త్రవేత్తలు ఈ ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్‌ను రూపొందించారు. మినీ, మైక్రో, నానో ఉపగ్రహాలను తక్కువ ఎత్తులో చేర్చడానికి శాస్త్రవేత్తలకు తక్కువ ఖర్చుతో కూడిన ఎస్ఎస్ఎల్‌వీ ఒక మంచి ఆయుధంగా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. తక్కువ ఎత్తులో పరిభ్రమిస్తున్న కారణంగా అదనపు ఆదాయాలు ఉంటాయని కూడా విశ్వసిస్తున్నారు. దీనివల్ల కక్ష్యలోకి చేరిన ఉపగ్రహం భూమి చుట్టూ ఎక్కువసార్లు ప్రదక్షణలు చేసే అవకాశం ఉంటుందని, ఈ కారణంగా ఎక్కువ ప్రాంతాలను గుర్తించి తనలో ఉన్న కెమెరాలతో ఛాయాచిత్రాలు తీసి పంపగలదని శాస్త్రవేత్తలు అంటున్నారు. గతంలో ఎక్కువ దూరంలో శాటిలైట్లు ప్రవేశపెట్టినప్పుడు రోజుకు 14 మార్లు మాత్రమే ప్రదక్షణలు చేసే సామర్థ్యం కలిగి ఉండేవి. ప్రస్తుతం ఈ సంఖ్య 18కి చేరుతుందని అంటున్నారు. గత ఆరేళ్లుగా ఈ తరహా రాకెట్ల తయారీపై శాస్త్రవేత్తలు దృషిపెట్టారు. రూ.169 కోట్లతో ప్రాజెక్టుకు సంబంధించిన పరిశోధనలు, ముందస్తు పరీక్షలు ఇప్పటికే విజయవంతంగా నిర్వహించారు. అయితే అంతా సిద్ధం చేసుకున్నాక మధ్యలో కొవిడ్ మహమ్మారి కారణంగా ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగం ఆలస్యమైంది. ఆదివారం ఉదయం ఈ సరికొత్త రాకెట్ ప్రయోగానికి సరిపోయే ముహూర్తం కుదిరింది.

**స్పేస్ ఎక్స్ ఫాల్కన్-9 కన్నా తక్కువ రోజుల్లోనే..**

అమెరికాలోని ప్రపంచ ప్రసిద్ధి చెందిన ప్రైవేట్ సంస్థ స్పేస్ ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ తయారీ, ప్రయోగాలకు 21 రోజుల సమయం తీసుకుంటుంది. అయితే మన తాజా ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ కేవలం మూడంటే మూడురోజుల్లో తయారీ ప్రయోగానికి సిద్ధం చేసుకోవచ్చు. భారత శాస్త్రవేత్తలకు ఘన విజయాలలో ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన పీఎస్ఎల్‌వీ రాకెట్ల తయారీకి కూడా 60 రోజుల సమయం పడుతుంది. ప్రస్తుతం స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ 34 మీటర్ల ఎత్తులో రెండు మీటర్ల వెడల్పుతో మూడు ఘన ఇంధన మోటార్ల దశ కలిగి, ప్రయోగ సమయంలో 120 టన్నుల బరువు ఉండేలా రూపొందించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తన సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో నిరూపించుకునేందుకు ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్లను ఇస్రో ఉపయోగించుకోనుంది. రాకెట్ శీర్ష భాగాన ప్రత్యేకంగా వెలా సిటి ట్రిమ్మింగ్ మాడ్యూల్ (వీటీఎం)ను ఏర్పాటు చేశారు. 50 లీటర్ల ద్రవ ఇంధనంతో నిండిన ఈ వీటీఎం ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టే సమయంలో కీలకపాత్ర పోషిస్తుంది.

**సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శ్రీహరికోటలోనే ఉండి ఎస్ఎస్ఎల్‌వీ డీ-1 ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన మహేంద్రగిరిలోని ఎల్‌పీఎస్‌సీ డైరెక్టర్‌గా ఉన్న సమయంలోనే ఎస్ఎస్ఎల్‌వీ ప్రాజెక్టుకు ఒక రూపం వచ్చింది. అంతకుముందు పీఎస్ఎల్‌వీ రాకెట్ తయారీలో వెహికల్ డైరెక్టర్‌గా ఉన్న హాటన్‌తో పాటు పలువురు ఇస్రో ఛైర్మన్లు స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ అవసరాన్ని గుర్తించారు.

ఈ కారణంచేత మాజీ ఛైర్మన్లు కె.శివన్, రాధాకృష్ణన్, కిరణ్‌కుమార్ వంటివారు సిరీస్ తొలి రాకెట్ ప్రయో గం సందర్భంగా షార్‌కు వస్తున్నట్లు తెలిసింది. రెండురోజుల ముందే ఇస్రో ఛైర్మన్ తిరుమల, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేటలలోని ఆలయాల్లో ఎస్ఎస్ ఎల్‌వీ విజయాన్ని కోరుతూ పూజలు చేశారు. శనివారం ఉదయం షార్ డైరె క్టర్ రాజరాజన్ ఆధ్వర్యంలో ఎంఆర్ఆర్ సమావేశం అనంతరం లాంచ్ ఆథ రైజేషన్ బోర్డు సమావేశాలు జరిపి వాతావరణ పరిస్థితులను అధ్యయనం చేసి రాకెట్ ప్రయోగ సమయాన్ని నిర్ధారించారు. ప్రయోగం తర్వాత సాధారణ రాకెట్ల లాగా క్రింది భాగాన స్ట్రాపాన్ బూస్టర్లు లేకపోవ డంతో ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్ తొలి దశ నుంచే మండటం ప్రారంభిస్తుంది. మూడు ఘన ఇంధన దశలు ఒక్కొక్కటిగా పూర్తయిన తర్వాత చివరిగా వీటీఎం అంటుకొని మొదట ఈవోఎస్-02 ఉపగ్రహాన్ని, అనంతరం ఆజాదీ శాట్‌ను అంతరిక్షంలోకి రాకెట్ ప్రవేశపెడుతుంది. భూమి నుంచి 356 కిలోమీటర్ల ఎత్తులో ఈ ఉపగ్రహాలను విడిచిపెట్టడానికి కేవలం 13.2 నిమిషాల సమయం మాత్రమే ఉండేలా శాస్త్రవేత్తలు ప్రణాళిక సిద్ధం చేశారు.

## విశాఖలో తొలి మంకీపాక్స్?

≫ మాత్రమే ఆసుపత్రిలో ఉండటంతో ఆమె అనుమానిత మంకీఫాక్స్ కేసు చికిత్సకు అంగీకరించలేదని తెలుస్తోంది. ప్రభుత్వ టిబి, ఐడి ఆసుపత్రిలో కూడా అనుమానిత రోగిని చేర్చలేదని ఆసుపత్రి సూపరంటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఈ వైద్య విద్యార్థిని ప్రైవేటు వైద్య కళాశాలలో చేర్చించి చికిత్స అందిస్తున్నారు. ఐసోలేషన్ వార్డును ఈ విద్యార్థికి కేటాయించి గోప్యంగా చికిత్స అందిస్తున్నట్టు తెలుస్తుంది. అదే ఆసుపత్రిలో ఈ వైద్య విద్యార్థికూడా స్టూడెంట్ కావడంతో అక్కడే చికిత్సను అందిస్తున్నట్టు తెలుస్తుంది. రోగికి ముందుగా జ్వరం రావడం, అనంతరం చర్మంపై చిన్నపాటి పొక్కులు రావడంతో స్వతహాగా విద్యార్థి కూడా వైద్య కోర్సులో ఉండటంతో అనుమానంతో వైద్యులను సంప్రదించడం, చికిత్సకు హుటాహుటిన తరలించే ఏర్పాట్లు చేసినట్టు తెలుస్తుంది. ఏది ఏమైన ముందస్తు చర్యలో భాగంగా జిలా వైద్యశాఖ రోగి నుంచి సేకరించిన శాంపిల్స్‌ను పూణేలో ఉన్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ విభాగానికి పంపించారు. పూర్తి సమాచారం వచ్చే వరకు రోగిని ఐసోలేషన్ గదిలోనే ఉంచి చికిత్స అందించనున్నట్టు డిఎంహెచ్ఒ తెలిపారు.

**ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి:**మంకీఫాక్స్ విశాఖ చేరిందన్న వార్తను సమాచార మాంధ్యమాల ద్వారా తెలుసుకున్న విశాఖవాసులు ఆందోళన చెందుతున్నారు. హైరిస్క్ ట్రాన్స్‌మిషన్ ఆఫ్ వైరస్‌గా ప్రభుత్వం గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భారత్‌లో ఈ తరహా కేసులు ఇప్పటి వరకు నాలుగు గుర్తించినట్టు తెలుస్తుంది. విశాఖ వైద్య విద్యార్థికి ఈ వ్యాధి సోకినట్టు నిర్ధారిస్తే ఇది ఐదవ కేసుగా నమోదుకానుంది. ఈ వైరస్ పోక్స్‌వైరిడీ కుటుంబానికి చెందినదిగా వైద్యులు చెబుతున్నారు. జంతువుల నుంచి మనుషులకు అలాగే మనుషుల నుంచి మనుషులకు కూడా ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉండటంతో ఐసోలేషన్‌లో ఉంచి రోగికి చికిత్స అందించాల్సి ఉంది. తొలి ఐదు రోజుల్లో జ్వరం,శరీర నొప్పులు, లింఫ్‌నోడ్స్ వాయిడం, ముఖంపై చిన్నపాటిపొక్కులు వచ్చేఅవకాశాలున్నట్టువైద్యులు చెబుతున్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:06/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 459276
2nd Prize Rs.7000/- 64019
3rd Prize Rs.3500/-
38259 41026 44994 51449 52798
77849 82579 82780 83774 99748
4th Prize Rs.200/-
0576 0872 1794 3087 3574 3809 4379
6039 6788 8391
5th Prize Rs.100/-
1893 2076 2347 2915 3546 5303 7358
7933 8684 9944
6th Prize Rs.50/-
0042 1115 3112 4371 5938 7833 8973
0172 1349 3131 4584 6397 7962 9071
0187 1480 3217 4592 6437 8100 9096
0272 1496 3331 4692 6619 8199 9207
0474 1545 3412 4705 6761 8246 9456
0538 1776 3447 4737 6907 8247 9638
0614 2023 3614 4933 7134 8332 9665
0645 2307 3718 5133 7160 8580 9738
0689 2385 3759 5236 7292 8616 9768
0737 2507 3834 5293 7332 8695 9789
0849 2605 3853 5403 7425 8730
0900 2718 3948 5591 7437 8767
0972 2841 4173 5596 7589 8781
1062 2917 4233 5717 7718 8810
1078 3079 4312 5838 7794 8869

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 963952
2nd Prize Rs.7000/- 63553
3rd Prize Rs.3500/-
00331 00854 04040 16296 16928
22898 49147 80761 81195 90438
4th Prize Rs.200/-
3367 4079 4100 4798 5689 8451 8866
9492 9846 9883
5th Prize Rs.100/-
0832 0919 2496 3826 4278 4738 5206
8251 8633 8696
6th Prize Rs.50/-
0031 1322 2762 4406 6562 7961 9228
0328 1324 2854 4928 6563 7985 9535
0431 1404 2899 4965 6590 8021 9539
0484 1677 2926 5075 6592 8119 9647
0500 1747 3087 5231 6797 8371 9673
0502 1815 3236 5273 6871 8675 9722
0527 1847 3435 5275 7008 8707 9781
0626 1848 3442 5488 7015 8854 9988
0868 2037 3858 5776 7055 8917 9989
0910 2061 3947 5934 7311 8932 9995
1174 2076 4007 5939 7471 9000
1219 2158 4031 5979 7476 9003
1245 2342 4134 6006 7538 9083
1250 2343 4156 6116 7569 9141
1307 2476 4232 6126 7728 9145

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:06/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 643625
2nd Prize Rs.7000/- 47270
3rd Prize Rs.3500/-
03522 17178 28531 40002 42771
44926 48218 53179 82563 95185
4th Prize Rs.200/-
1717 3039 4201 4865 4867 5013 5633
6513 8691 9345
5th Prize Rs.100/-
1616 1639 3833 4176 5461 6026 6446
7191 8480 8950
6th Prize Rs.50/-
0092 1496 2852 4683 6072 7123 8970
0098 1631 3058 4734 6081 7128 8977
0228 1705 3108 4884 6122 7386 9165
0247 1968 3235 4927 6131 7406 9211
0398 2022 3403 5032 6202 7523 9297
0540 2140 3495 5103 6405 7529 9489
0559 2266 3553 5482 6418 7546 9535
0569 2292 3626 5511 6461 7751 9628
0618 2314 3784 5541 6584 7783 9653
0667 2345 3816 5550 6752 7824 9940
0807 2362 3905 5603 6793 7995
0811 2452 4009 5617 6912 8210
0840 2469 4379 5665 7000 8420
1117 2615 4613 5698 7041 8449
1480 2620 4646 5911 7103 8635

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 786349
2nd Prize Rs.7000/- 71862
3rd Prize Rs.3500/-
05107 15541 28580 38324 42252
42627 57298 69770 74421 96255
4th Prize Rs.200/-
0430 0760 3282 3799 5125 6485 7757
7945 8336 9226
5th Prize Rs.100/-
1817 1974 2597 3670 3835 5779 6286
6382 8093 8332
6th Prize Rs.50/-
0082 1653 3319 4550 6296 8121 9262
0224 1763 3346 4622 6426 8217 9309
0382 1787 3348 4658 6518 8312 9400
0662 1807 3435 4739 6552 8464 9480
0829 1808 3476 5114 6647 8469 9494
0973 1867 3645 5198 6796 8532 9576
1014 1902 3735 5289 6875 8539 9626
1036 1973 3788 5297 6939 8615 9686
1327 2357 3805 5341 6962 8656 9878
1342 2504 3923 5418 7045 8683 9991
1343 2509 3983 5783 7198 8737
1359 2616 3998 5796 7219 8743
1407 2855 4164 5838 7524 8984
1489 2967 4457 5874 7526 9016
1507 3091 4510 6147 7601 9206

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:06/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 125694
2nd Prize Rs.7000/- 53858
3rd Prize Rs.3500/-
25480 37987 48828 49762 51627
56304 68005 68048 80428 96316
4th Prize Rs.200/-
0238 0343 0556 5597 6214 7369 8265
8446 9609 9962
5th Prize Rs.100/-
2529 2584 4077 4414 4669 4734 5268
6476 6559 9296
6th Prize Rs.50/-
0098 1414 3980 5134 6506 7726 9521
0304 2160 4013 5142 6814 7751 9526
0491 2258 4131 5193 7067 7758 9562
0498 2380 4161 5280 7158 8130 9567
0527 2540 4163 5352 7174 8297 9629
0734 2541 4218 5715 7213 8300 9639
0835 2564 4242 5816 7426 8302 9695
0856 2701 4289 5839 7483 8543 9706
0998 2792 4351 5859 7546 8578 9757
1005 2898 4442 5976 7620 8682 9976
1065 2947 4589 6178 7641 8899
1109 2971 4814 6237 7650 8939
1183 3284 4841 6253 7656 8996
1391 3332 4854 6257 7685 9110
1407 3606 5033 6468 7706 9173

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 376138
2nd Prize Rs.7000/- 97905
3rd Prize Rs.3500/-
18472 22522 30454 34701 35035
73176 77699 91384 97148 99132
4th Prize Rs.200/-
2605 3310 4297 6396 6623 8203 8669
9305 9367 9632
5th Prize Rs.100/-
0012 0719 1519 1614 4337 4413 5687
6701 9184 9315
6th Prize Rs.50/-
0003 1661 3136 4658 6053 7142 8789
0056 1785 3196 4667 6080 7211 8960
0092 1855 3325 4797 6111 7220 9015
0132 2082 3401 4853 6135 7615 9242
0460 2133 3492 4888 6198 7633 9344
0529 2161 3499 4926 6329 7643 9359
0653 2252 3596 4978 6442 7743 9455
1012 2337 3741 5127 6458 7776 9624
1094 2478 3789 5331 6503 7826 9866
1257 2638 3803 5341 6527 7843 9965
1281 2644 3910 5403 6760 7873
1357 2658 3953 5421 6773 7932
1457 2697 3983 5554 6805 7933
1549 2858 4080 5575 6810 8435
1606 2942 4612 5778 7069 8467

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:06/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 315194
2nd Prize Rs.7000/- 42071
3rd Prize Rs.3500/-
03297 12884 18424 26317 27991
30971 43299 53094 53544 59260
4th Prize Rs.200/-
1080 1371 1855 4512 5085 5089 5966
6470 6872 8718
5th Prize Rs.100/-
0036 1831 4039 4086 4271 5557 5698
5750 8553 8870
6th Prize Rs.50/-
0246 1566 3584 4651 6111 7541 9358
0304 1689 3696 4741 6131 7841 9445
0576 1786 3846 4754 6160 8351 9463
0645 2293 3917 4837 6191 8442 9488
0843 2420 3955 5110 6341 8521 9538
1056 2577 4066 5171 6452 8623 9554
1098 2627 4121 5210 6720 8788 9701
1105 2682 4181 5261 6771 8958 9761
1113 2725 4195 5289 6843 8994 9831
1122 2801 4311 5393 6876 9065 9917
1150 2968 4334 5399 6992 9111
1155 3198 4345 5450 7031 9113
1189 3287 4365 5473 7050 9174
1431 3425 4582 5807 7291 9285
1534 3502 4587 6107 7412 9296

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 827339
2nd Prize Rs.7000/- 51524
3rd Prize Rs.3500/-
10888 21828 47840 50929 53502
65044 77823 90034 93947 99965
4th Prize Rs.200/-
0367 1137 2632 2641 2710 6673 6901
7414 7851 9808
5th Prize Rs.100/-
1539 2192 3030 5318 5999 6927 7831
8868 9418 9644
6th Prize Rs.50/-
0008 1204 2539 4729 5974 7261 8986
0159 1298 2578 4797 5992 7294 9047
0264 1339 2696 4876 6157 7368 9066
0289 1467 2862 4970 6196 7467 9186
0290 1535 2891 5092 6300 7569 9233
0295 1597 3152 5345 6377 7916 9466
0504 2159 3295 5535 6438 7925 9558
0587 2256 3405 5547 6503 7953 9731
0673 2266 3766 5613 6530 7974 9736
0758 2283 3970 5618 6657 8098 9912
0773 2298 4203 5638 6719 8323
0785 2344 4244 5747 6869 8507
0890 2407 4421 5763 6987 8527
0959 2426 4598 5779 7108 8607
1020 2519 4715 5927 7244 8815

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:06/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 462810
2nd Prize Rs.7000/- 72827
3rd Prize Rs.3500/-
02141 04441 07786 24647 57239
59770 66243 66782 79151 92519
4th Prize Rs.200/-
2144 4679 5555 5824 6985 8069 8649
8984 9052 9290
5th Prize Rs.100/-
1073 2067 2081 2754 3824 4637 4731
5091 8607 9058
6th Prize Rs.50/-
0122 2055 3270 4322 5729 7758 9409
0363 2176 3315 4345 5738 7943 9498
0991 2217 3416 4396 5943 8014 9512
1159 2219 3473 4499 6004 8063 9566
1191 2246 3648 4502 6144 8127 9640
1208 2311 3687 4529 6183 8259 9644
1218 2341 3737 4576 6246 8317 9655
1268 2398 3774 4638 6375 8394 9707
1315 2517 3871 4776 6838 8467 9713
1431 2594 3929 4826 6924 8545 9865
1649 2613 3953 4897 7025 8639
1675 2658 4065 5030 7073 8887
1705 2694 4102 5263 7082 8985
1707 3110 4247 5280 7087 8994
2009 3146 4314 5628 7701 9265

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 947913
2nd Prize Rs.7000/- 45699
3rd Prize Rs.3500/-
13713 36025 37887 58967 59644
66741 71267 77627 85091 93379
4th Prize Rs.200/-
0133 0317 1702 3942 4545 4825 8286
8551 8562 9336
5th Prize Rs.100/-
0203 0708 2244 2351 2632 3928 4121
4612 5489 5555
6th Prize Rs.50/-
0095 1260 3513 5183 6317 7885 9518
0147 1276 3798 5287 6380 7950 9521
0199 1509 3959 5335 6788 8036 9582
0247 1916 4126 5348 6805 8425 9586
0281 2136 4223 5428 6951 8432 9621
0475 2175 4244 5430 6971 8504 9648
0543 2426 4453 5441 6973 8573 9784
0593 2500 4569 5597 7189 8702 9793
0770 2698 4604 5621 7216 8746 9846
0809 2807 4834 5639 7396 8777 9872
0850 3017 4961 5641 7463 8853
0910 3250 4963 5683 7522 8923
0952 3256 5070 6066 7536 9026
1061 3296 5135 6198 7654 9256
1253 3441 5137 6316 7809 9516

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:06/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 126965
2nd Prize Rs.7000/- 94281
3rd Prize Rs.3500/-
15398 26442 37636 48234 59510
59947 61657 72809 83398 94707
4th Prize Rs.200/-
0405 1753 2977 6329 6466 8106 8738
9035 9263 9405
5th Prize Rs.100/-
0878 2106 2752 3125 3204 3974 4175
4463 6383 9837
6th Prize Rs.50/-
0007 1263 2309 4360 5671 7908 8938
0150 1297 2350 4699 5701 7953 8971
0179 1560 2474 4719 5797 8000 9020
0253 1564 2520 4753 6362 8023 9102
0340 1575 2632 4805 6484 8187 9176
0390 1632 2760 4962 6602 8265 9177
0418 1634 3101 4989 6616 8366 9330
0670 1652 3163 5202 6713 8404 9478
0821 1665 3210 5205 6814 8531 9479
0967 1740 3437 5306 7197 8581 9784
1031 1826 3495 5411 7240 8661
1107 2087 3822 5504 7402 8789
1159 2113 3843 5510 7436 8868
1197 2185 3847 5518 7724 8924
1237 2251 4200 5557 7850 8932

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 647523
2nd Prize Rs.7000/- 82377
3rd Prize Rs.3500/-
14464 25576 47353 47993 58549
69174 71363 71729 82997 93297
4th Prize Rs.200/-
0740 0891 1633 1733 2162 6081 7706
7969 8867 9697
5th Prize Rs.100/-
1112 1218 1260 6252 6493 6980 7253
8949 9213 9571
6th Prize Rs.50/-
0297 2149 3663 4854 6165 7503 9136
0346 2242 3705 4908 6283 7563 9142
0600 2282 3732 5119 6317 7708 9159
0663 2287 3801 5139 6335 7767 9164
0683 2338 4076 5236 6413 7980 9260
1038 2439 4114 5296 6425 7983 9361
1053 2588 4179 5593 6510 8082 9528
1078 2644 4190 5602 6569 8125 9564
1416 2800 4288 5605 6609 8129 9741
1630 2951 4380 5616 6680 8221 9899
1782 2996 4442 5753 6732 8242
1871 3502 4492 5768 6790 8365
1880 3570 4530 5808 6877 8378
1949 3592 4674 5919 7066 8608
1988 3596 4837 6144 7406 8767

# బ్రహ్మోత్సవాలకు ఘాట్‌లో విద్యుత్ బస్సులు నడిచేనా?

## 50 కొత్తబస్సుల మాటేమిటో?




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంప్రదాయంగా తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసి నూతన బస్సులు నడపడం ఆనవాయితీ. గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా బ్రహ్మోత్సవాలను ఆలయానికే పరిమితం చేసి ఏకాంతంగా నిర్వహించిన విషయం విదితమే. ఇప్పుడు ఈ ఏడాది సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 5వతేదీ వరకు తొమ్మిదిరోజులు పాటు అంగరంగ వైభవంగా భక్తుల మధ్య జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకుఆర్టీసి విద్యుత్ బస్సులు నడిపేందుకు సిద్ధమవుతోంది. తిరుమల ఘాట్‌లో డీజిల్‌తో నడిచే బస్సుల వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణం కలుషితమైపోయిందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరికలు చేశారు. ఈ నేపథ్యంలో రెండు సంవత్సరాల ముందే తిరుమల-తిరుమల మధ్య ఘాట్‌లో డీజిల్ వాహనాలకు బదులు విద్యుత్‌తో నడిచే వాహనాలను నడపాలనే ఆలోచనకు వచ్చారు.అయితే ఆ ఆచరణ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. అదేగాక రోజురోజుకూ అంతర్జాతీయ మార్కెట్‌లో డీజిల్ ధరలు కూడా అమాంతంగా పెరిగి ఆర్టీసికి డీజిల్ భారం మరింత గుదిబండలా తయారైంది. తిరుమలఘాట్‌లో విద్యుత్ బస్సులు నడిపే ప్రయోగాన్ని ఆర్టీసి అధికారులు పరిశీలించారు. ఘాట్‌లో విజయవంతంగా నడవడంతో మరిన్ని బస్సులను తీసుకువచ్చి పూర్తిస్థాయిలో విద్యుత్ బస్సులు నడపాలనే ఆలోచన ఉంది. ఇందుకు ఇప్పటికే కొన్ని డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా రీ మోడల్ చేసే పనిలో ఉన్నారు. కొన్ని బస్సులను రీమోడల్ చేశారు. ఇంజన్, గేర్‌బాక్స్, డీజిల్ పైపుట్యాంకులను తొలగించి వాటి స్థానంలో విద్యుత్ బ్యాటరీలను అమర్చారు. ఏడాది క్రిందటే తిరుమల ఘాట్‌లో విద్యుత్ బస్సును పరీక్షించారు. తొలుత విద్యుత్ బస్సులు జులై మొదటి వారంలో ఘాట్‌లో చక్కర్లు కొడతాయని భావించారు. అయితే అందుకు తగ్గట్లు మౌళిక వసతులు విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు, అలిపిరి,తిరుమల డిపోల్లో విద్యుత్ బస్టాండులు మార్పుచేసే పనులు మొదలు కాలేదు. ఇప్పటికీ ఈ రెండు డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులకోసం అదనపు సౌకర్యాలు ఏర్పాట్లు ఎక్కడివేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉంది. ఈ నేపథ్యంలో రానున్న సెప్టెంబర్‌లో బ్రహ్మోత్సవాలు మొదలు కానున్నాయి. ఆ రోజుకు తిరుమలకు కొత్త బస్సులు రావలసి వుంది. అయితే విద్యుత్‌తో నడిచే బస్సులు వస్తాయా?లేక డీజిల్ బస్సులను తీసుకువస్తారా అనేది స్పష్టతరావడంలేదు. పైగా తిరుమల-తిరుపతి మధ్య 50వరకు విద్యుత్‌తో నడిచే బస్సులను వినియోగించాలని ఆర్టీసి అధికారులఅభిప్రాయం కూడా. రెండుగంటలు పాటు ఛార్జింగ్ చేస్తే 200కిలోమీటర్లు వరకు ప్రయాణించవచ్చు. ఆరు హెవీడ్యూటీ బ్యాటరీలు ఉంటాయి. వీటి ఛార్జింగ్‌కు 2గంటలు సమయం పడుతుంది. ఈబస్సులకోసం తిరుపతి,తిరుమలలో40వరకు ఛార్జింగ్‌పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆలోచన.తిరుమల-తిరుపతితోబాటు రేణిగుంట విమానాశ్రయం వరకు విద్యుత్ బస్సులు నడపాలనేది ప్రతిపాదనలు. తిరుపతి అలిపిరిడిపోలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వుండేలా చూడనున్నారు. విద్యుత్‌బస్సులు ఘాట్‌లో ప్రయాణిస్తే ప్రయాణికులకు సౌలభ్యంగా వుంటుందని చెబుతున్నారు. మరీ రానున్న నెలన్నరరోజుల్లో విద్యుత్ బస్సులు తీసుకువచ్చే దిశగా ఆర్టీసి అధికారులు చర్యలు చేపడతారా అనేది అనుమానమే. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇప్పటికే విద్యుత్‌తో నడిచే కార్లను వినియోగిస్తున్నారు. వీటికి ఛార్జింగ్ పాయింట్లు కూడా గ్యారేజీలలో ఏర్పాటు చేశారు.



## నవీముంబైలో 21న శ్రీవారి ఆలయ భూమిపూజ

### మహారాష్ట్ర సిఎంను ఆహ్వానించిన టిటిడి

**తిరుమల,ఆగస్టు 6ప్రభాతవార్తప్రతినిధి:** దేశవాణిజ్యరాజధాని ముంబైనగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు ఈనెల 21న భూమిపూజ చేపట్టనుంది. నవీముంబైలో సుమారు 500కోట్ల రూపాయలు విలువైన 10 ఎకరాల భూమిని విరాళంగా మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి అప్పగించింది. రేమండ్స్‌కంపెనీ అధినేత గౌతం సింఘానియా ఈ భూమిలో స్వామివారి ఆలయనిర్మాణానికి ముందుకు వచ్చారు. ఆగస్టు 21న నవీముంబైలో జరిగే ఆలయ భూమిపూజ కార్యక్రమానికి విచ్చేయాలని కోరుతూ శనివారం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి అర్చకులతో కలసి మహారాష్ట్రకు చేరుకున్నారు. అక్కడ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌లను కలసి ఆహ్వానించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి ఆహ్వానంతో సంతోషంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇద్దరూ హాజరవుతామని తెలిపారు. ప్రస్తుతం ముంబై నగరంలో శ్రీవారి ఆలయం కేవలం వెయ్యిచదరపు అడుగుల విస్తీర్ణంలో ఇరుకైన ప్రాంతంలో రెండు దశాబ్దాలుగా ఉంది. ఆటువంటి ఆలయాన్ని భక్తుల సౌకర్యార్థం విశాలమైన ప్రాంగణంలో నిర్మించేందుకు ఆ ప్రభుత్వం సహకరించడం చారిత్రాత్మకంగా టిటిడి భావించింది.

## వారాంతంలో మళ్లీ కొండ కిటకిట

**తిరుమల,ఆగస్టు 6 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతపుకావడం,శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు శనివారం ఉదయానికి పెద్ద సంఖ్యలో చేరారు. శనివారం సాయంత్రానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. స్వామివారి సర్వదర్శనానికి శనివారం మధ్యాహ్నానికి 12గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి నాలుగు గంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 58వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. క్యూలైన్లలో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు పంపిణీ చేస్తున్నారు.

## విజయవాడ విజిలెన్స్ సిఐ సహెరా బేగంకు అరుదైన గౌరవం

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ విజిలెన్స్ సీఐ సహెరా బేగంకు అరుదైన గౌరవం దక్కింది.అమెరికాలో జరిగే అంతర్జాతీయ ప్రతినిధుల సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌లోని యుఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాల యం నుంచి ఆహ్వానం అందింది.మహిళలపై దాడులు,హింసం అంశంపై ఆగస్టు 15 నుంచి సెప్టెంబరు వరకు అమెరికాలో ఈ సదస్సులు జరుగుతాయి. మహిళల పట్ల పురుషుల బాధ్యత.మహిళలపై అకృత్యాలు తదితరంశాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తారు.వివిధ దేశాలనుంచి,మన దేశంలోని కొన్ని రాష్ట్రాలనుంచి పలువురు ప్రతినిధులు ఈ సదస్సుల్లో పాల్గొంటారు. తమతమ దేశాల్లో మహిళల పరిస్థితిపై తమ అభిప్రాయాలను పరస్పరం పంచుకుంటారు. మహిళలపై విశ్వవ్యాప్తంగా జరు గుతున్న దాడుల నియంత్రణ,ఇందుకు సంబంధించి నేరాలను అరికట్టడంలో అనుస రించాల్సిన విధానాలప ఈ సదస్సుల్లో కీలకంగా ప్రస్తావించి పలు నిర్ణయాలను తీసుకుంటారు.విజయవాడ విజిలెన్స్ సీఐ సహెరాకు ఈ సదస్సులో పాల్గొనేందుకు అవకాశం లభించడంపట్ల ఏపీ ప్రభుత్వం అభినందనలు తెలిపింది.ఆమె అవసరమైన సహకారాన్ని ప్రభుత్వంఅందించనున్నది సహెరా వృత్తిపరంగాబాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ,ప్రజలగుర్తింపును పొందారు.





డివిజన్ సమస్యలను కమిషనర్‌కు తెలుపుతున్న వైఎస్సార్సీ ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ

## రాణీగారితోటలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపర్చాలి

### కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 6,ప్రభాతవార్త:** రాణీగారితోటలో పారిశుధ్య, డ్రెయిన్ల నిర్వహణను మెరుగుపర్చాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన డివిజన్ కార్పొరేటర్, వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యన్నారాయణతో కలిసి రాణీగారితోట,సిమెంట్ గోడౌన్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ, డ్రెయిన్ నందలి మురుగునీటి పారుదల విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో స్థానిక కార్పొరేటర్ వెంకట సత్యన్నారాయణ పలు సమస్యలతో పాటు 20వ డివిజన్‌కు సంబంధించి 100,101 వార్డ్ సచివాలయాలను మార్చడం, ఉర్దూ స్కూలు నిర్మాణ కోసం స్థలం ఏర్పాటు, సచివాలయం,స్వయం సహాయక సంఘాల వారు సమావేశాలు నిర్వహించుటకు వీలుగా రూం ఏర్పాటు,108 వారికి ఆఫీస్ రూం కేటాయించడం,తాడికొండ సుబ్బారావు ఎలిమెంటరీ స్కూల్‌కు దారి ఏర్పాటు చేయడం తదితర అంశాలను కమీషనర్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికాఉలకు సూచించారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైప్‌లైన్ పనులను వేగవంతం చేయడంతో ఆపటు డివిజన్ పరిధిలో సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులను కూడ సత్వరమే చేపట్టేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలో ఉన్న పార్క్ నిర్వహణ,పార్క్ నందు చిన్నారులకు అందుబాటులో ఉన్న ఆట పరికరాలు తదితర అంశాలను పరిశీలించి అధికారులను వివరాలడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్,ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలపాల తియోథర్ అలియాస్ డోర్ నగర బహిష్కరణ: కమినర్ కాంతిరాణా టాటా



**విజయవాడ క్రైం,ఆగస్టు 6,ప్రభాతవార్త:** మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని, మారుతీనగర్‌కు చెందిన,శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తున్న కలపాల తియోథర్ అలియాస్ డోర్‌ను నగరం నుండి బహిష్కరించినట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ క్రాంతిరాణా టాటా తెలిపారు. కలపాల తియోధర్ వివిధ నేరా లకు సంబంధించి అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బయటకు వచ్చిన అనంతరం కూడ తమ నేర ప్రవృత్తిని మార్చుకోక పోవడం వలన,శాంతి భద్రతలకు విఘాతం కలిగి స్తున్నందున అతనిని నగరం నుండి బహిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు 12 మందిని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నందుకు నగర బహి ష్కరణ విధించినట్లు ఆయన తెలిపారు.

## పేదల అభివృద్ధికి కృషి చేస్తున్న జగన్ ప్రభుత్వం: మంత్రి అంజాద్ బాషా

**కడప, ఆగస్టు 6 ప్రభాతవార్త :** పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత జగన్ ప్రభుత్వం చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని 15వ డివిజన్ 1వ వార్డులోని బహుజన్ నగర్, సాగర్ కాలని, ఎలక్ట్రిసిటి కాలనీ వరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు పట్ల లబ్ధి దారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. లబ్ధిదారులకు చేకూరిన పథకాలను ముఖ్యమంత్రి సంతకం చేసిన బుక్‌లెట్ అందజేస్తూ వారి చేకూరిన ప్రయోజనాలను తెలిపారు. ఈ కార్యక్ర మంలో మహమ్మద్ బాషా, అఫ్జల్ ఖాన్, మాసీమ బాబు, సోహైల్ బాషా, డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, 15వ డివిజన్ కార్పొరేటర్ పూర లక్ష్మిదేవి పాల్గొన్నారు.

## రొట్టెల పండుగ ఏర్పాట్లపై మంత్రి సమీక్ష



**నెల్లూరుటౌన్,ఆగస్టు 6 ప్రభాతవార్త:** భక్తి విశ్వాసాలకు నెలవుగా నెల్లూరు బారా సాహెబ్ దర్గా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని,రెండు సంవత్సరాల విరామం తరువాత రొట్టెల పండుగ జరుపుకోవడం ఆనందనీయమని రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని బారా సాహెబ్ దర్గా రొట్టెల పండుగకు ఏర్పాట్లను శనివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి మంత్రి పరిశీలించి అధికారులతో సమీక్ష జరిపారు. బారా సాహెబ్ దర్గాను సందర్శించి పెద్దల ఆశీర్వాదం అందుకున్నారు. ఈసందర్భంగా నిర్వాహక కమిటీ ఛైర్మన్ షాజహాన్ మంత్రికి సంప్రాయ పగడి(తలపాగా)చుట్టారు.ఆగస్టు 9 నుండి 13 వరకు జరిగే రొట్టెల పండుగకు వివిధ జిల్లాల నుండి లక్షలాది మంది ప్రజలు భక్తి విశ్వాలతో హాజరవుతారని,అందుకు తగ్గట్టుగా సాంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిం చవలసిందిగా అధికారులకు మంత్రి కాకాణి సూచించారు.రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించి, సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.మంత్రి కాకాణి శాఖల వారీగా సమీక్షిస్తూ,శానిటేషన్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.దర్గా ప్రాంతంలో నిరంతరం తాగునీటి సౌకర్యం ఏర్పాట్లు చేయాలన్నారు.తాగునీరు లభించే ప్రదేశంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.లక్షలాది మంది ప్రజలు హాజరవుతున్నందున రాత్రి వేళల్లో పగలు అనిపించేవిధంగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. స్వర్ణాల చెరువు ఘాట్‌ల వద్ద బారికేడుల సరిపడ ఏర్పాటు చేసి పోలీసుబం దోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీసు అధికా రులకు సూచించారు. రెస్క్యూ టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. దర్గా ప్రాంతంలో నెల్లూరు నగరంలో పండుగ రోజుల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.104,108 వాహనాలతో పాటు డాక్టర్లను అందుబాటులో ఉం చుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.స్వర్ణాల చెరువులో నీరు సమృద్ధిగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులకకు ఆదేశించారు. 5 రోజులు జరిగే పండుగలో లోపాలు తలెత్తితే వెంటనే సరిచేసుకునే యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఏర్పా ట్లలో ఎటువంటి అలసత్వాన్ని సహించేదిలేదని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈసమావేశంలో నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కోవిడ్‌తో గత రెండు సంవత్సరాలుగా రొట్టెల పండుగను నిర్వహించుకోలే కపోయామని, లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు బ్రహ్మాండమైన సౌకర్యాలు కల్పించి,వారు సంతృప్తిగా వెనుదిరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్వాహక కమిటీ ఛైర్మన్ షాజహాన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటికే 80శాతం పనులు పూర్తయ్యాయని,మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తూ సహకారం అందిస్తున్నారని, అదేవి ధంగా అధికారులు కూడా తమ వంతు సహకారం అందిస్తూ పనులు పూర్తి చేస్తున్నారని తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత,మేయర్ స్రవంతి జయవర్ధన్,ఏఎస్‌పి చౌడేశ్వరీ,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కనకదుర్గా భవాని, స్థానిక కార్పొరేటర్ వాసంతి, వక్‌బోర్డు జిల్లా ఇన్స్పెక్టర షేక్.అహమ్మద్‌భాషా, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ మానుకోవాలి




**నెల్లూరు ఆగస్టు 6, ప్రభాతవార్త-వైద్యం:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలంలోని దామోదర సంజీవయ్య ధర్మల్ పవర్ ప్లాంటును ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి. చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ చేశాడు. శనివారం నెల్లూరు నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన వామపక్ష నేతలతో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ సంజీవయ్య ధర్మల్ కేంద్రాన్ని అంబానికి అంటగడితే దాని వల్ల అందులో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు కూడా నష్టపోతారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ధర్మల్ కేంద్ర పరిరక్షణ సమితి, కార్మికుల జేఏసి ఆధ్వర్యంలో ఆందోళన చేట్టి 200 రోజులు పూర్తి కావస్తున్నాయన్నారు. అయినా కూడా జగన్ మనసు కరగకపోవడం బాధాకరమన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము.వీర్రాజు కూడా వచ్చి దానిని ప్రైవేటీకరణను తాము వ్యతిరేకిస్తున్నామని ఖరాఖండిగా చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. ఉద్యోగులకు పూర్తిగా భద్రత లేకుండాపోతుందన్నారు.నిర్వాసితులు, ఆ పరిసర ప్రాంతాల ప్రజల పరిస్థితులను పట్టించుకునే పరిస్థితుల్లో ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పవర్‌ప్లాంటు కోసం భూములను ఇచ్చిన వారిని పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ఇది అదాని చేతిలోకి పోతే ఎవరైతే దీని కోసం అన్ని వదులుకున్నారో వారేకాక, ప్రజలు కూడా నష్టపోతారన్నారు. జగన్ నియంతృత్వ పరిపాలన చేస్తున్నాడని త్వరలోనే ఆ పాలనకు చెక్ పెట్టే రోజు దగ్గరలోనే రానుందని ఆయన హెచ్చరించారు. గతంలో ఉద్యోగుల విషయంలో విజయవాడకు రాకుండా అడ్డుకునేందుకు దిగ్బంధనం చేశారు. అప్పుడు లక్షల మంది ఉద్యోగులు వచ్చారని అలాంటి పరిస్థితి కూడా రాకుండా చూసుకోవాలంటే ప్రైవేటీకరణను ఆపాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గత ప్రభుత్వాలు శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న వారిని చర్యలకు పిలిచి వారి డిమాండ్లు గురించి మాట్లాడే వారన్నారు. వైకాపా మాత్రం నియంత పాలన సాగిస్తూ, పోలీసుల అండతో ఉద్యమాలను అణచివేసేందుకు ప్రయత్నాలు చేస్తూ కార్మికులు ధర్మల్ కేంద్రం ఎదుట రిలే నిరాహారదీక్షలు చేయడానికి కూడా అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ ధర్మల్ పవర్ ప్లాంటుతో యూనిట్ కరెంటు ధర రూ.4.30పైసలు పడుతుందని, దానిని ప్రైవేటీకరణ చేస్తే 15రూపాయలు పడుతుందని వివరించారు. దేశంలోనే అత్యంత ఆధునికి సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించి, అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేసే దీనిని అంబానీకి అంటగట్టాలని చూస్తే ప్రజలుపై కరెంటు కొనుగోలులో పెనుభారం పడుతుందన్నారు. ఇది దృష్టిలో ఉంచుకుని రైతులు, కార్మికులు అనే తేడా లేకుండా అందరు 8తేదీకి ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం చేపట్టి ఈనెల 8నాటికి 200 రోజులు పూర్తి కావస్తున్న సందర్భంగా ఆరోజు భారీ ఎత్తున సభను ఆ కేంద్రం వద్ద నిర్వహిస్తున్నామని ఇందులో ఇతర పార్టీలు, ప్రజలు పాల్గొని ఆ ప్లాంటును ప్రైవేటుపరం కాకుండా చేసి కాపాడుకోవాలని చంద్రమోహన్‌రెడ్డి వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. అలాగే మరణించిన ఉదయగిరి.నారాయణ విషయంలో జిల్లాకి ఎస్సీ, ఎస్టీ కమిషన్ కమిషనర్ వచ్చాడని జిల్లా ఎస్పీకి మొగుడు వచ్చాడని, నారాయణ హత్య విషయమై ఎస్పీ సమధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నారాయణ. హత్యలు, పవర్‌ప్లాంటుల ఈ మూడు విషయాలపై న్యాయం జరిగే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, నెల్లూరు పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, తాళ్ళపాక.అనూరాధ, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం.రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా.అంకయ్య, ఏఐటియుసీ జిల్లా అధ్యక్షుడు వి.రామరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు కె.రాంబాబు, పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావు, జేఏసీ నాయకులు కె.రవి,ఏ.అనిల్, ఎం.రవీంద్ర, పి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిగారూ... ఇదీ అలికాం-బత్తిలి ప్రధాన రహదారి దుస్థితి

### మంత్రి కాన్వాయ్‌కి తప్పని రోడ్డు తిప్పలు

**కొత్తూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మండలంలో అలికాం-బత్తిలి ప్రధాన రహదారి మార్గం పరిస్థితి పాఠకులకు తెలిసిన విషయమే. శనివారం సాక్షాత్తు రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు కాన్వాయ్‌కే రహదారి తిప్పలు తప్పలేదంటే మండలంలో రహదారి మార్గాల దుస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుంది. పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకం పరిశీలనకు విచ్చేసిన మంత్రికి రిజర్వాయర్‌కు కూతవేటు దూరంలో పారాపురం గ్రామ శివారులోని సందెమ్మతల్లి గుడి వద్ద ఈ పరిస్థితి ఎదురైంది. సాధారణ ప్రజల రహదారి కష్టాలు ఆర్‌అండ్‌బి అధికారులకు ఎలాగూ పట్టడం లేదు. కనీసం మంత్రి వస్తున్నారన్న విషయాన్నీ కూడా మర్చిపోవడం విడ్డూరంగా ఉందన్న విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి. రహదారుల పరిస్థితి స్వయంగా తిలకించిన రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి ఇప్పటికైనా సంబంధిత రవాణాశాఖామంత్రి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి ప్రధాన రహదారుల తీరు మారుస్తారన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## ఎంపి మాధవ్ వీడియో వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** హిందుపురం ఎంపీ గోర్లంట్ల మాధవ్ వీడియో వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఏపీ మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఘటన సత్వర విచారణ చేపట్టాలని ఆమె డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేకంగా శనివారం లేఖ రాసారు.మహిళా లోకానికి తలవంపులు తెచ్చిన ఈ ఘటనలో నిజానిజాలను త్వరగా నిగ్గుతెల్చాలని కోరారు.మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారు ఎవ్వరనా,ఎంతటి స్థాయిలో ఉన్నా ఉపేక్షించేది లేదని వాసిరెడ్డి పద్మ స్పష్టం చేసారు.ఈ ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ మాధవ్ ఈ విషయంలో ఇచ్చిన వివరణ,వీడియోలను పరిశీలించాలన్నారు.అయితే ఆయన అనుచిత రీతిలో ఉన్న వీడియోలకు సంబంధించి వచ్చిన అభియోగాలను సీరియస్‌గాన తీసుకోవాలన్నారు.మాధవ్ చెప్పినట్లు అది మార్ఫింగ్ చేసిన వీడియోనో కాదో తగిన సాంకేతిక పరీక్ష చేయాల్సి వుందన్నారు.మాధవ్ విషయంలో ఆయన నేరం చేసినట్లు ఉంటే పోలీసు తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా కమీషన్ స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే ప్రతి ఘటనల్లోను తీవ్రంగానే స్పందించిందని తెలిపారు. కొన్ని కేసులను సమోటోగా స్వీకరించి.పోలీసు చర్యలకు ఆదేశించిందన్నారు.గోరంట్ల నేరం చేసినట్లయితే చట్టరీత్యా శిక్షార్హుడవుతారన్నారు.

## పార్లమెంట్ చరిత్రకే మాయని మచ్చ: రాజ్యలక్ష్మి

**నరసాపురం - ప్రభాతవార్త :** పార్లమెంట్ సభ్యుడైన గోరంట్ల మాధవ్ చేసిన గలీజ్ పనికి ఉభయ తెలుగురాష్ట్రాల ఎంపిలుతో పాటు దేశంలో మిగతా ఎంపిలు కూడా తీవ్రనష్టం జరిగిందని పార్లమెంట్ చరిత్రకే మాధవ్ మాయని మచ్చ తెచ్చారని మహిళా కమిషన్ పూర్వ సభ్యురాలు తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఎద్దేవా చేసారు. ఆయన చేసిన సిగ్గుమాలిన చర్యవల్ల అందరూ తలదించుకోవల్సి వచ్చిందన్నారు.

## పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రి అంబటి

**కొత్తూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలో గల పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను శనివారం రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు, స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతితో కలిసి సందర్శించారు. ఈ మేరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పరిస్థితులను మంత్రికి వివరించారు. ప్రధానంగా రిజర్వాయర్ కింద 14 గ్రామాలకు చెందిన 3800 ఎకరాల భూమికి సాగునీరు అందక బీడు భూమిగా మారిందని మంత్రికి వివరించారు. 14 గ్రామాలకు చెందిన రైతులందరూ వంశధార ప్రాజెక్టుకు తమ భూములను ఇచ్చినవారేనన్న సంగతిని మంత్రికి గుర్తు చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇవ్వగా మిగిలిన భూములకు సాగునీరందక నిరంతరం పండక ఆయా గ్రామాల చిన్న సన్నకారు రైతులందరూ అనేక ఇబ్బందులకు గురౌతున్నారని ఆమె తెలియజేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2007 సంవత్సరంలో పారాపురం ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించుటకు సర్వే చేయుటకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆయన మరణానంతరం పారాపురం ఎత్తిపోతల పథకం అమలుకు నోచుకోలేదన్నారు. ఈ ప్రాంత రైతుల అభివృద్ధి నిమిత్తం అలాగే రైతుల చిరకాల కోరిక అయిన పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల పథకం మంజూరు చేసి 14 గ్రామాలకుచెందిన 3800 ఎకారల భూమిని సాగులోకి తీసుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని రైతుల తరపున ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంత్రిని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆమె మంత్రికి అందజేశారు. ఇదే విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకం అమలుకు తనవంతు కృషి చేస్తానంటూ మంత్రి అంబటి ఎమ్మెల్యే రెడ్డి శాంతికి హామీ ఇచ్చారు. అంతక ంటే ముందు జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ తోట నందకుమార్ మంత్రి అంబటి రాంబాబుకు పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో



పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, కొత్తూరు ఎంపిపి ఎస్.సావిత్రి, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, వైకాపా నేత జిల్లాగ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, కొత్తూరు జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధ రావు, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మినారాయణ, కొత్తూరు 2 ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనంద రావు, పిఎసిఎస్ డైరెక్టర్ కె.నూక రాజు, గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్‌కాలనీ సర్పం చ్ పి.సాధుబాబు, మెట్టూరు సర్పంచ్ ప్రతినిధి మొజ్జాడ చక్రపాణి, మెట్టూరు బిట్2 సర్పంచ్ వై.ధర్మారావు, ఓం డ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, వైకాపా నాయకులు తోట కిరణ్‌కుమార్ వరాహలింగం చీఫ్ ఇంజనీర్ డోల తిరుమలరావు, కార్యనిర్వాహణ ఇంజనీర్ పి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

07-8Pg4 :Layout 1 8/7/22 12:24 AM Page 1



# వరద నష్టం ఎవరిదీ బాధ్యత?

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల ఎడతెరిపి లేకుండా కుండపోతగా కురిసిన వర్షాలు, వరదలు యావత్ ప్రజానీకాన్ని కలవరానికి గురిచేశాయి. రెండు రాష్ట్రాల్లోనూ భారీ ఎత్తున నష్టం వాటిల్లింది. అందులో ఎక్కువగా వ్యవసాయానికి సంబంధించి పంట నష్టం భారీగా సంభవించింది. పలు చేలల్లో ఇసుక మేటలు వేయగా, మరికొన్ని పంటలు నీటిలో మునిగి కుళ్లిపోయాయి. వర్షాలు, వరదలతో రైతులకు జరిగిన పంటల నష్టాలకు పరిహారం, సబ్సిడీలు ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. ముఖ్యంగా పంటల బీమా పరిహారానికి సంబంధించి కేంద్రం అమలు చేస్తున్నవాటినితెలంగాణ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతుల పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో వారికి పరిహారం రావడం లేదు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి ఎవరిదీ బాధ్యత అనేదానికి సమాధానం లేకుండా పోయింది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం పరిహారాన్ని అందించడంతో ఒకింత అన్నదాతలకు ఊరట కలిగింది. ఇటీవల తెలంగాణలో కురిసిన అతి భారీ వర్షాలు, వరదలతో పచ్చని పంటపొలాలు ఎడారిలా మారిపోయాయి. దీంతో రైతులు ఏళ్ల తరబడి సాగుచేస్తున్న భూముల హద్దులు ఎక్కడ ఉన్నాయో గుర్తు తెలియని పరిస్థితి ఏర్పడింది. అలాగే భారీవర్షాలతో తెలంగాణ వ్యాప్తంగా పంటలు భారీ స్థాయిలో దెబ్బతిన్నాయి. దీంతో ప్రస్తుత వానాకాలం సీజనులో వరి, పత్తి, మిర్చి తదితర పంటలు మరోసారి వేయాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో మళ్లీ సాగుచేసేందుకునాట్లు, విత్తనాలు, కూలీలు తదితర వాటికి దాదాపు 1,100 కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుందని అంచనా. అతి భారీ వర్షాలు, వరదల నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రైతులకు మరోసారి విత్తేందుకు అవసరమైన విత్తనాలు, అందుకు కావాల్సిన పెట్టుబడి అందడం లేదు.

**సిహెచ్ వి వి రఘుబాబు**

ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు ఆసరా కొరవడింది. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా పాలనా విధానాలు అమలవుతుండడంతో కొన్ని రాష్ట్రాలు కేంద్ర బీమా పథకాలను అమలు చేయకుండా మిన్నకుండిపోతున్నాయి. గత ఐదేళ్లలో దేశంలో వివిధ సీజన్లలో 4.72 కోట్ల ఎకరాల్లో పంటలు వరదలకు దెబ్బతిన్నాయి. విపత్తులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులను ఆదుకునేందుకు కేంద్రం ప్రధాన మంత్రి పంటల బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకాన్ని తీసుకొచ్చినా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌తో సహా 6రాష్ట్రాల్లో దీన్ని అమలు చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావడం లేదు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక పంటల బీమా పథకాన్ని అమలు చేస్తోంది. తెలంగాణలో ఎలాంటి పంటల బీమాపథకంకూడా అమల్లో లేకపోవడంతో విపత్తులు సంభవిస్తే రైతులకు ఒక్క రూపాయి కూడా పరిహారంగా అందడం లేదు. కొన్ని రాష్ట్రాల్లో పంటల బీమా పథకాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే అమలు చేయడంతో ప్రకృతి వైపరీత్యాల సమయంలో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారాన్ని ఇస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచూపని చోట్ల రైతులకు మొండి చెయ్యి మిగులుతోంది. వర్షాకాలం ప్రారంభం అయినప్పటి నుండి గత నెలాఖరు వరకూ దేశంలోని 272 జిల్లాల్లో సాధారణం కన్నా చాలా ఎక్కువగా వర్షాలు కురిశాయి. మరో 233జిల్లాల్లో అసలు వర్షాలే లేక ఖరీఫ్ పంటల సాగు అంతంత మాత్రంగానే ఉంది. దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో సాధారణం కన్నా 110శాతం అధిక వర్షపాతం నమోదైంది. అదే సమయంలో బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. పంటల నష్టాలు అంచనా వేయడం, సహాయం అందించడం వంటివి కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న పార్టీల మద్దతు ఉన్న రాష్ట్రాల్లో ఒక రకంగాను, మిగిలిన రాష్ట్రాల్లో మరో రకంగాను ఉంటున్నాయి. గత నెలలో కురిసిన వర్షాలకు మహారాష్ట్రలో 12 లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు అక్కడి వ్యవసాయ శాఖ అంచనావేసింది. గుజరాత్‌లోనూ 2 లక్షల ఎకరాల్లో పంట నీటిపాలు కాగా, ఈ నష్టాలను అంచనా వేసి పరిహారం చెల్లించేందుకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 10 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతినగా, ఇటీవల పలువురు రైతులకు పరిహారం అందించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేస్తోంది. ప్రీమియంను కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది.సాగు చేసిన ప్రతీ ఎకరాన్ని ఈ-క్రాప్‌లో నమోదు చేయించి బీమా రక్షణ కల్పిస్తోంది. పంట నష్టాన్ని కూడా సైంటిఫిక్‌గా అంచనా



వేస్తున్నారు. గత ఏడాది ఖరీఫ్‌లో ప్రకృతి విపత్తులు, చీడ పీడల వల్ల పంటనష్టపోయిన 15.61 లక్షల మంది రైతులకు ఇటీవల 2,977.82 కోట్ల రూపాయల మేర బీమా పరిహారం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అయితే తెలంగాణలో పంట నష్టాల వివరాల సేకరణ చేయడంలో వ్యవసాయ శాఖ పట్టించుకునే పరిస్థితి లేదు.రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు దాదాపు 16 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వరదలకు పంటభూముల్లో బురద, ఇసుక మేటలు వేశాయి. ఇసుక మేటలు వేస్తే రైతులకు ఎకరానికి 5వేల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని జాతీయ విపత్తు నిర్వహణ నిబంధనలు చెబుతున్నాయి. కాగా ప్రధానమంత్రి బీమా యోజన పథకం వల్ల ఎక్కువ మందికి పరిహారం అందడం లేదని తెలంగాణ తదితర కొన్నిరాష్ట్రాలు నిలిపివేశాయి. అయితే దానికి ప్రత్యామ్నాయంగా మరో పథకం ద్వారానైనా రైతులకు భరోసాకల్పించాల్సి ఉంది. వరికి బదులుగా పప్పు ధాన్యాలు, తృణ ధాన్యాలు, నూనెగింజలు, పత్తి తదితర పంటలు వేయాలంటూ రాష్ట్రాలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా వరదల వంటి విపత్తుల వేళ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.దీనికోసం విపత్తు సహాయనిధి పేరుతో వార్షిక బడ్జెట్‌లో ప్రత్యేకంగా కేటాయింపులు జరపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. తెలంగాణలో రెండేళ్లుగా పంటల బీమా అమలు చేయడం లేదు. బెంగాల్ తరహాలో రాష్ట్రంలో ప్రత్యేకంగా పంటల బీమా పథకాన్ని తీసుకొస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆదిశగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. దీంతోకేంద్రం అమలు చేస్తున్న పంటల బీమా యోజన పథకం అమలుచేయక, ఇటు రాష్ట్రంలో ప్రత్యేక బీమాపథకం లేక అకాల వర్షాలు, విపత్తుల్లో ఏటా రైతులు నష్టపోతున్నారు. రైతులకు భరోసా ఇవ్వడం కోసం పంటల బీమా తప్పనిసరిగా అమలు చేయాలన్న నిబంధనలు ఉన్నా అమలు కావడం లేదు. గతంలో దేశ వ్యాప్తంగా జాతీయ పంటల బీమా పథకం అమల్లో ఉండగా, 2016నుండి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా, యూనిఫైడ్ ఇన్సూరెన్స్ పథకాలు అమలు చేస్తోంది. తెలంగాణలో 2016 నుండి 2019 వరకూ నాలుగేళ్ల పాటు ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేశారు. అయితే ఆ తర్వాత 2020 వానాకాలం నుండి పంటల బీమ పథకాన్ని నిలుపుదల చేశారు. 2020 వానాకాలం, యాసంగి సీజన్లలో భారీ వర్షాలు, వడగండ్లు, ఈదురు గాలులతో రైతులు భారీగా నష్టపోయారు. అలాగే 2021లో పలు జిల్లాల్లో అకాల వర్షాలతో వరి, పత్తి, మిరప రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లి చిల్లి గవ్వ రైతులకు అందలేదు. ఇక ఇన్‌పుట్ సబ్సిడీని కూడా నిలిపివేశారు. అంతేకాకుండా గడచిన రెండేళ్లలో పంటల బీమాకు వార్షిక బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదు. గత నెలలో కురిసిన వర్షాలు, వరదలకు వివిధ శాఖల్లో దాదాపు రూ.1,400 కోట్లమేర నష్టం జరిగినట్లు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక సమర్పించింది. రోడ్లు భవనాల శాఖకు రూ.498 కోట్లు, పంచాయితీరాజ్‌కు రూ.449 కోట్లు, నీటి పారుదలకు రూ.33 కోట్లు, మున్సిపాల్టీలకు రూ.379 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.7 కోట్లమేర నష్టం వాటిల్లినట్లు ఆయా శాఖలు అంచనాలు వేశాయి. ఈ నేపథ్యంలో తక్షణ సాయంగా 1,000కోట్ల రూపాయలను విడుదలచేయాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. అయితే వ్యవసాయ శాఖ అంచనాలు వేయలేదు. భారీ వర్షాలతో తెలంగాణ వ్యాప్తంగా పంటలు భారీ స్థాయిలో దెబ్బతిన్నాయి. దీంతో ఈ సీజనులో వరి, పత్తి, మిర్చి తదితర పంటలు మరోసారి వేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు. ఇందుకు నాట్లు, విత్తనాలు, కూలీలు తదితర వాటికి దాదాపు 1,100 కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుందని అంచనా. విత్తనాలు, అందుకు కావాల్సిన పెట్టుబడి రైతుల వద్ద లేదు. విత్తనాలు అందుబాటులో ఉన్నా అన్నీ ప్రైవేటులో కొనుగోలు చేయాల్సి వస్తోంది. భారీ వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క పత్తిపంట 8లక్షల ఎకరాల్లో దెబ్బతినగా ఈ విత్తనాలకే దాదాపు 120కోట్ల రూపాయల వరకూ ఖర్చవుతుంది. సోయాబీన్ విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో వీటిని అధిక ధరలకు ప్రైవేటులో కొనుగోలు చేయాల్సి ఉంది.సోయాబీన్ విత్తనాల 30కేజీల బస్తా 6,500 రూపాయలకు పైగా ధర పలుకుతోంది. అలాగే వరి, మిర్చి, కంది, పెసర,మినుము, కూరగాయలు తదితర వాటికి సైతం పెద్దఎత్తున పెట్టుబడి అవసరం ఉంది. ఈ పరిస్థితుల్లో రైతు బంధు సొమ్ము కాస్తో కూస్తో వస్తే దాన్ని బ్యాంకులు పాత బకాయిలకు సంబంధించి వడ్డీల కింద జమ చేసుకున్నాయి. అంతేకాకుండా కొత్త రుణాలు మంజూరు చేయడం లేదు. వరదలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వాలు ఆదుకోకపోవడంతో అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. ●

# 'మాయా' వ్యూహాం!

ఉత్తరప్రదేశ్

ఒకప్పుడు ఒక వెలుగు వెలిగి, ఇప్పుడు ఆ వెలుగులను తలచుకొంటూ కూర్చోవడంగాక, మళ్లీ ఏ కొంచెమైనా వెలుగును సృష్టించడానికి తాపత్రయపడే వ్యక్తులెవరనుకొంటే-రాజకీయంగా కనిపించే నేత మాయావతి. ఉత్తరప్రదేశ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం సాధించి, ముఖ్యమంత్రిగా, రాజ్యసభ ఎంపిగా హోదాలను వరించి, తమ బిఎస్‌పినిజాతీయ పార్టీగా మలచడంలో ఒరెండు దశాబ్దాలుపైగా విశేషమైన కృషినే చేశారు ఆమె. అటు కాంగ్రెస్‌ను, ఇటు సమాజ్‌వాది పార్టీని ఎదుర్కొంటూ తమ బిఎస్‌పి (బహుజన్ సమాజ్‌పార్టీ)ని అధికారంలోకి తేగలిగారు. అయితే 2007 తర్వాత మళ్లీ అధికారంలోకి రాలేకపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే జాతీయ రాజకీయాలపై కూడా కన్నువేసి అవసరమైతే ప్రధాని సీటు కూడా కైవసం చేసుకోగలనంటూ సంచలనం సృష్టించగలిగారుగాని ఢిల్లీ రాజకీయాల్లో చక్రం తిప్పలేకపోయారు. ఇప్పుడు ఆలోటును కొంతవరకైనా భర్తీ చేయాలనుకున్నారేమో! అధికార పార్టీకి 'అండదండలు'అందిస్తూ మళ్లీ ఢిల్లీలో ఎంతో కొంత ప్రభావం చూపాలనుకొంటున్నట్లు కనిపిస్తున్నారు. ఇటీవల రాష్ట్రపతి ఎన్నిక విషయంలో గాని, తాజాగా ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో గాని ఆమె వ్యవహరించిన తీరు చూస్తే, భవిష్యత్తులో బిజెపికి దగ్గరై మళ్లీ రాష్ట్రరాజకీయాల్లో చక్రం తిప్పాలనుకొంటున్నట్లుగా కనిపిస్తుంది.ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జగ్‌దీప్ ధన్‌ఖడ్‌ను ప్రకటించడంతో తొలుత కొంత అసమ్మతి వినిపించినా, తర్వాత క్రమంగా చల్లబడి కొన్ని విపక్షాలు కూడా ఆయనకే మద్దతు ప్రకటించాయి. రాష్ట్రపతి ఎన్నికల్లో జరిగినట్లే ఉపరాష్ట్రపతి ఎన్నికలో కూడా జరిగే సూచనలు దీనిని బట్టి స్పష్టమవుతున్నాయి. రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే పక్షాల నుంచి లభించే సంఖ్యాబలంతో బిజెపి అభ్యర్థి గెలిచే అవకాశాలున్నప్పటికి, ఇతర విపక్షాల మద్దతు కోసం బిజెపి గట్టిగా ప్రయత్నించిందని జరిగిన క్రాస్ ఓటింగ్‌ను చూస్తే స్పష్టమవుతుంది. ఇప్పుడు ఉప రాష్ట్రపతి ఎన్నికలో కూడా అదే

**ఎ.వి.వి ప్రసాద్**

పరిస్థితి పునరావృత మయ్యే అవకాశం ఉండడంతో బిజెపికి వ్యతిరేకంగా వెళ్లి సాధించేదేమీ లేదుగనుక, ప్రత్యక్షంగా మద్దతు ప్రకటించడమే మంచిదని మాయావతి భావించినట్లుగా కనిపిస్తుంది. అందుకే ధన్‌ఖర్‌కు ఆమె మద్దతు ప్రకటించారనిపిస్తుంది. గత రెండు నెలల్లో బిజెపికి అనుకూలంగా మాట్లాడడం, ప్రకటనలు చేయడం మాయావతి నిత్యకృత్యంలో భాగమైపోయింది. జూన్‌లో ఆజమ్‌ఘర్, రామ్‌పూర్ లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలు జరిగిన సమయంలో కూడా మాయావతి ఇదే విధమైనమద్దతు ప్రకటించినట్లుగా కనిపిస్తుంది. దళిత ఓట్లలో చీలిక రాకూడదనే ఉద్దేశ్యంతో రామ్‌పూర్‌లో అభ్యర్థికి బిఎస్‌పి పరోక్ష మద్దతును ప్రకటించింది.



మాయావతి

ఆ రెండు సీట్లలోనుబిజెపి విజయం సాధించడంలో బిఎస్‌పి కృషికూడా ఎంతో ఉన్నదని విశ్లేషకులంతా భావించారు. అది జరిగిన కొద్ది రోజులకే, రాష్ట్రపతి అభ్యర్థిగా ముర్ముకు తమ మద్దతు తెలుపుతున్నట్లు మాయావతి ప్రకటించారు. బిజెపిపై ప్రేమకంటె ఎస్‌పితో గల శత్రుత్వమే ఆమె చేత ఇటువంటి ప్రకటన చేయించి ఉంటుందని చాలా మంది బాహాటంగానే విమర్శించారు కూడా. మొదటి నుంచి బిజెపిని వ్యతిరేకించే బిఎస్‌పి వైఖరిలో ఇలా హఠాత్తుగా మార్పురావడం పట్ల నిజానికి అంతా ఆశ్చర్యపోయారు. 'ఒక గిరిజన మహిళకు రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవి ఇస్తున్నారు. మా వైఖరి కూడా అదే. గిరిజనులకు చేయూత ఇవ్వాలనే బిఎస్‌పి కూడా ప్రయత్నిస్తోంది.' అంటూ జూన్ 25వ తేదీన మాయావతి ఒక ప్రకటన చేశారు. అప్పుడే అంతా అనుకొన్నారు. మాయావతి యుటర్న్ ఏం ఆశించి జరుగుతున్నదో అని. తర్వాత మొన్న బుధవారం (3,ఆగస్టు) మాయావతి మరో ప్రకటన చేస్తూ ఉపరాష్ట్రపతి అభ్యర్థి ధన్‌ఖడ్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. 'ప్రజా ప్రయోజనాల' దృష్ట్యా తాము మద్దతు ఇస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ధన్‌ఖడ్ ఎన్నిక అనివార్యం గనుక, వ్యతిరేకించడం కంటె సానుకూలంగా ఉంటే భవిష్యత్ ప్రయోజనాలు బాగుంటాయని ఆమె భావించి ఉండవచ్చు. ఏమైనా గానీ, మాయావతిలో వచ్చిన ఈ మార్పు రాష్ట్ర రాజకీయాలపై విశేషమైన ప్రభావాన్నే చూపగలదని విశ్లేషకులు భావిస్తున్నారు. గతమార్చిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కేవలం ఒక్క సీటుకే పరిమితమైన బిఎస్పీ ఇక కోలుకోలేదనే అంతా భావించారు. ఆ ఫలితాల్లో 111 సీట్లు సాధించిన సమాజ్‌వాది పార్టీని ఎదుర్కొని తిరిగి రాష్ట్రంలో బలపడడం బిఎస్‌పికి ఇప్పట్లోసాధ్యంకాదనే అంతా అనుకున్నారు. నిజానికి ఇప్పటికి అదే పరిస్థితి. తర్వాత జరిగిన స్థానిక ఎన్నికల్లో గాని, ఉప ఎన్నికల్లో గాని మాయావతి పార్టీ నిజానికి ఎలాంటి ప్రభావం చూపలేకపోతుంది.బహుజనుల నేతగా 95,97,2002,2007లో నాలుగు సార్లు యుపిసిఎం పీఠం అధిష్టించిన మాయావతికి మార్చి ఎన్నికల్లో ఒక్క సీటు మాత్రమే లభించడంతో ఇక బిఎస్‌పి లేవలేకపోవచ్చనే అంతా భావించారు. ఓట్ల శాతం కూడా 2017 ఎన్నికల్లో 22.23 శాతంనుంచి తాజా ఎన్నికల్లో 12.6శాతానికి పడిపోయింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గట్టి దెబ్బతినడంతో, మాయావతి కూడా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. అయితే వైఖరి మార్చుకొనడంతో, బిజెపికి అనుకూలం కావడంతో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిఎస్‌పి తిరిగి ప్రభావం చూపగలదని అనుకుంటు న్నారు. బిజెపితో బిఎస్‌పి పూర్తిగా జతకట్టకపోయినా, కొన్ని సీట్లలో అవగాహనకు రావడం వల్ల తిరిగి బల పడవచ్చని మాయావతి భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. బిఎస్‌పి బలపడడాన్ని ఎస్‌పి సహించగలదా? చూడాలి.●

# అల్‌జవహారి మృతిపై డిఎన్‌ఎ అనుమానాలు?

అమెరికా

ప్రపంచదేశాలను సైతం గడగడలాడించిన అంతర్జాతీయ నిషేధిత ఉగ్రవాదిని అమెరికా మాటువేసి చాకచక్యమైన వ్యూహంతో ఎలాంటి శబ్దాలులేని ఆయుధాలను ఉపయోగించి ఈ వారంలో మట్టుపెట్టింది. 2011 నాటి ట్విన్‌టవర్స్ దాడులనుంచి అల్‌ఖైదా వ్యవస్థాపకులను మట్టుపెట్టడంలో అమెరికా నిఘా విభాగం అత్యంత చురుకుగాను, చాకచక్యంగాను వ్యవహరిస్తోంది. పాకిస్తాన్‌లోని అబొట్టాబాద్‌లోని సురక్షిత భవనంలో ఉంటున్న బిన్‌లాడెన్‌ను మట్టుపెట్టిన సిఐఎ ఈవారంలో అఫ్ఘానిస్థాన్‌లోని షేర్పూర్‌వంటి అత్యంత భద్రత కలిగిన కట్టుదిట్టమైన భవనంలో నివసిస్తున్న అల్‌ఖైదా ప్రస్తుత చీఫ్ ఆయ్‌మెన్ అల్‌జవహరిని మట్టుబెట్టింది. డ్రోన్లసాయంతో అత్యంత పదునైన ఆయుధాలను ఉపయోగించి జవహరి అని నిర్ధారించుకున్న తర్వాతనే అతడిని మట్టుపెట్టింది. 71 ఏళ్ల అల్‌జవహరికి ఉన్న అలవాటే అతడి మరణానికి చేరువచేసిందని చెప్పాలి. ప్రతి నిత్యం ఇంటి బాల్కనీలో కూర్చుని లేదా అటూ ఇటూ నడుస్తూ దినపత్రికలు ఇతర పుస్తకాలు చదువుకునే అలవాటు అల్‌జవహరికి ఉంది. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ల ప్రభుత్వం ప్రారంభం అయినప్పటినుంచి తన స్థావరాన్ని మొత్తం కాబూల్ సమీపంలోని షేర్పూర్‌కే మార్చివేసిన అల్‌జవహరి హక్కాని నెట్‌వర్క్ ఇన్‌ఛార్జి సిరాజుద్దీన్ హక్కానికి చెందిన భవనంలో నివసిస్తున్న సంగతి తెలిసిందే. ఆరునెలల క్రితమే సమాచారం పసిగట్టిన సిఐఎ గతంలో బిన్‌లాడెన్, ఐసిస్ చీఫ్ అబూబాకర్ బాగ్దాది ఇతర ఉగ్రనేతలను మట్టుపెట్టిన వ్యూహంతో కాకుండా సరికొత్త వ్యూహాన్ని అనుసరించింది. తాలిబన్ల రాజ్యం కావడం, అమెరికాపై యుద్ధం ప్రకటించిన తాలిబన్లకు ఎలాంటి అనుమానాలు కలుగకుండా సుదూర లక్ష్యం ఛేదించే డ్రోన్లసాయంతో మట్టుబెట్టేందుకు నిర్ణయించింది. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆమోదముద్ర వేసిన తర్వాత సిఐఎలోని శతృస్థావరాలను ఛేదించ గలిగిన అధికారిని ఒకరిని అదేపనికి నియమించిన సిఐఎ జవహరి దినచర్యను మొత్తం గమనిస్తూ

**గన్ని మోహన్**

వచ్చింది. ప్రతినిత్యం అతడు ఇంటి బాల్కనీలోకి వచ్చి స్వచ్ఛమైన గాలిని పీల్చే అలవాటును కలిగి ఉన్నాడని గుర్తించింది. అతడు అల్‌జవహరియే అని నూరుశాతం నిర్ధారించుకున్న తర్వాతనే మట్టుబెట్టేందుకు పథకం అమలుకు తెచ్చింది. శత్రుదేశంలో ఎలాంటి అనుమానాలు రాకుండా శత్రువును ముక్కలు చేసే విధంగా అత్యంత పదునైన ఆయుధాలను ప్రయోగించాలని నిర్ణయించింది. అనుకున్నదే తడవుగా వ్యూహాన్ని అమలుచేసింది. ముక్కలుముక్కలుగా చేసే డ్రోన్‌ను ఉపయోగించి హత మార్చింది. అక్కడికి విజయం సాధించినట్లే భావించిన అమెరికా అసలు మరణించింది అల్‌జవహరియేనా అన్న అనుమానాలకు జవాబివ్వలేకపోతోంది. అల్‌జవహరి డిఎన్‌ఎ మూలాలు తమవద్దలేవని, అయితే తాము టార్గెట్ చేసింది మాత్రం అల్‌జవహరియేనని స్పష్టంచేసింది. శ్వేత సౌధం ప్రతినిధి జాన్‌కిర్బీచేస్తున్న వాదనలుచూస్తుంటే అసలు డిఎన్‌ఎ మూలాలు తెలియకుండా చనిపోయింది అల్‌జవహరియేనని ఎలా చెప్పగలుగుతున్నదన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మధ్య కాబూల్‌లోని షేర్పూర్ భవనంలో అల్‌జవహరి టార్గెట్ కిల్లింగ్‌కు సంబంధించి తమవద్ద ఎలాంటి డిఎన్‌ఎ ధృవీకరణలేదని శ్వేతసౌధం ప్రకటించింది. అయితే చనిపోయింది మాత్రం అల్‌జవహరియేనని చెపుతోంది. డిఎన్‌ఎ నిర్ధారణ చేసుకోకుండానే అమెరికా అల్‌జవహరి చనిపోయాడని ప్రకటించిందా అన్న అనుమానాలున్నాయి. బిన్‌లాడెన్‌ను అయితే అతని మృతదేహాన్ని సీల్స్ దళం వచ్చిన హెలికాప్టర్‌లోనే తరలించి సముద్రంలో విసిరివేసినట్లుగా అప్పట్లో కథనాలు వెలువడ్డాయి. అప్పటికీ అతడిని అయితే బిన్‌లాడెన్ అని నిర్ధారించారు. అయితే ప్రత్యక్షంగా దాడుల్లో పాల్గొనకుండా సుదూరలక్ష్యంను ఛేదించే డ్రోన్లకు అమర్చిన పదునైన ఆయుధాలతో అల్‌జవహరిని మట్టుబెట్టామని చెపుతున్న అమెరికా చనిపోయింది అల్‌జవహరియేననడానికి ఎలాంటి డిఎన్‌ఎ తమవద్ద లేదని అసలు కబురు చల్లగా చెప్పింది. అయితే తాము ఇతర మార్గాలద్వారా నిర్ధారించుకున్న తర్వాతనే అల్‌జవహరి అని ప్రకటించామని సిఐఎ చెపుతోంది. దీనికితోడు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కూడా అల్‌జవహరిని డ్రోన్ దాడిలో మట్టుబెట్టినట్లు ప్రకటించారు. మాకు డిఎన్‌ఎ నిర్ధారణలేదు. ఉన్నా పరిగణనలోనికి తీసుకోబోమని, బహుళ మూలాలు, పద్ధతుల ఆధారంగా గడచిన ఆరేళ్లుగా తమ నిఘా సంస్థల పరిశోధన ఆధారంగా స్పష్టమైన సమాచారంతోనే నిర్ధారించుకున్నట్లు చెపుతోంది. మాకు దృశ్యనిర్ధారణ ఉందని ఇతర అన్ని మూలాలనుంచి కూడా నిర్ధారణ జరిగిన తర్వాతనే టార్గెట్ ఛేదించినట్లు వైట్‌హౌస్ భద్రతా ప్రతినిధి జాన్ కిర్బీ కొత్తభాష్యం చెప్పడంతో ఇపుడు చనిపోయింది అల్‌జవహరియేనా అన్న సందేహాలు ప్రపంచదేశాల్లో వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి అల్‌జవహరి మరణం నిర్ధారించిన తర్వాత తాలిబన్లు ఆ భవనం మొత్తం ఖాళీచేయించారు. జవహరి కుటుంబసభ్యులను సురక్షితప్రాంతానికి తరలించారు. భవనం చుట్టూ పూర్తి భద్రతా వలయాన్ని ఏర్పాటుచేసిన తాలిబన్లు తమ ఆమోదం లేకుండా ఒప్పందానికి విరుద్ధంగా తమ దేశంలో నివసిస్తున్న అల్‌ఖైదా అధినేతను మట్టుబెట్టడంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నా పైకి ఒక్కప్రకటన కూడా విడుదల చేయకపోవడం గమనార్హం. అంతేకాకుండా ఎలాంటి ప్రతీకార చర్యలపైనా ప్రకటనలు కూడా తాలిబన్లు విడుదల చేయలేదు. ప్రత్యేకించి తాలిబన్ల రాజ్యంలో ఈ హత్యాపథకం అమలైనందున అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ల ప్రకటన ఒక్కటే అల్‌జవహరి మరణంపై పూర్తి స్పష్టత ఇస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.●



అల్‌జవహరి

# చేనేతలకు గతవైభవం ఎప్పటికి!



అంకం నరేష్

సృజనాత్మక కళా నైపుణ్యానికి, దేశ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీక మన చేనేత రంగం. అగ్గి పెట్టెలో ఇమిడే చీరలు నేసి ప్రపంచానికి చేనేత కళావైభావన్ని చాటి చెప్పిన ఘనత మన నేతన్నలది. అలాంటి చేనేత రంగం నేడు మనుగడ కోసం జీవన పోరాటం చేస్తున్నది. లక్షల సంఖ్యలో కార్మికులు పొట్టచేత పట్టుకుని ఇతర వృత్తుల బాట పడుతుండటం ఇలాగే కొనసాగితే ఇంకోన్నేళ్లలో అద్భుత కళ అంతర్థానమవుతుందని జాతీయ చేనేత జనగణన అధ్యయనం చెబుతోంది. దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తుంది చేనేత రంగమే. బెనరస్, గద్వాల్, పోచంపల్లి, ధర్మవరం చీరలు ఒకప్పుడు అంతర్జాతీయ ఖ్యాతిని పొందాయి. కానీ కరోనా విలయతాండవం ఎగుమతుల రంగం ఆశాజనకంగా లేకపోవడం వలనచేనేత కార్మికుల జీవితాలు దుర్భరంగా తయారయ్యాయి. ప్రస్తుతం భారతదేశంలో 38లక్షలమంది చేనేత కార్మికులు ఉన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో40533 మంది చేనేత కార్మికులు, 35,588 పవర్‌లూమ్స్ 615 వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. ఒకప్పుడు దేశంలో 290పైగా జిల్లాల్లో విలసిల్లిన చేనేత రంగం నేడు 80 జిల్లాలకు కుదించుకుపోయింది. దేశంలో గడిచిన మూడేళ్లలో చేనేత పథకాల కింద లబ్ధిపొందిన కార్మికుల సంఖ్య ఆశాజనకంగా ఉన్న ఈ రంగం వైపు యువత పెద్దగా మొగ్గుచూపడంలేదు. జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద 897854, సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం కింద 23909,నూలు సరఫరా పథకం కింద 657999 చేనేత వివర్స్ కాంప్రహెన్సివ్ వెల్ఫేర్ స్కీం కింద 310200 కార్మికులు లబ్ధిపొందారు. ఆకలిచావులు బలవన్మరణాలు వలసలకు చిరునామాగా మారిన ఈ చేనేత రంగం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పాటుపడుతున్నది. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం, సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం, నూలు సరఫరా పథకం, చేనేత నేత సమగ్ర సంక్షేమ పథకం వంటి కార్యక్రమాల ద్వారా కార్మికులకు ముడిసరుకు, సాధారణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, దేశీయ/విదేశీ మార్కెట్లలో చేనేత హస్త కళల ఉత్పత్తుల మార్కెటింగ్, మౌలిక వసతులు పరికల్పన సాంకేతిక శిక్షణ, చేనేత కార్మికులకు తగినఉపాధి ముద్ర రుణాలు హస్తకళల రంగంలో నైపుణ్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. గడిచిన మూడేళ్లలో హ్యాండ్ మేడ్ కార్పెట్లతో సహా హస్తకళ ఎగుమతుల్లో సానుకూల వృద్ధి సాధించడం శుభపరిణామం. అలాగే గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ ప్రాంతాలలో ఏడు ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్, ఆపరేరల్ (పిఎమ్ మిత్ర) పార్కులు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటి కొరకు ఏడేళ్ల కాలానికి రూ.4445 కోట్లు కేటాయించింది. అలాగే రాష్ట్ర,కేంద్ర సుంకాల రాయితీ పథకం 31 మార్చి 2024 వరకు కొనసాగించనుంది. ముఖ్యమైన చేనేత అభివృద్ధి కార్యక్రమాలతో కేంద్రప్రభుత్వం నేతన్నల ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతున్న, కొన్ని విషయాల్లో నమ్మెదితనం కార్మికుల పాలిట శాపంగా మారింది. వేగంగా మారుతున్న మార్కెట్ పరిస్థితులు, గిరాకీకి అనుగుణంగా మార్కెట్ సౌకర్యం కల్పించకపోవడం, పత్తి, నూలు ధరలు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతంగా పెరిగిపోవడం, నిరంతర ఉపాధి ఉండకపోవడం, ప్రభుత్వ రంగ సంస్థ నుంచి ఆర్డర్లు తక్కువగా ఉండటం వల్ల కార్మికులకు ఉపాధి అందని ద్రాక్షగా మారింది. భారతదేశంలో సాంకేతిక వస్త్ర రంగాన్ని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి నేషనల్ టెక్స్‌టైల్ మిషన్ ఏర్పాటు ఆహ్వానించదగ్గ పరిణామం. దీనికొరకు 2020-21 నుండి 2023623 వరకు గల నాలుగేళ్ల కాలానికి రూ.1480 కోట్లు కేటాయించడం చేనేత రంగానికి సాంకేతిక నవశకం ప్రారంభమయిందని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో చేయూత పథకం చేనేత మిత్ర లాంటి పథకాలు అమలు చేసిన నిధుల కొరతతో చేనేత రంగం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. కార్మికుల కష్టాన్ని పెట్టుబడి వ్యయాన్ని తగ్గించే విధానాలు ఏవి చేనేత రంగంలో రాకపోవడం, వారు నేసే వస్త్రాల విక్రయాలకు అనుగుణమైన మార్కెట్ లేకపోవడం వలన చేనేత రంగం నష్టాల బాటలో పయనిస్తోంది. ఇప్పటికీ పాతకాలపు మగ్గాలు రట్నాలు



నేడు జాతీయ చేనేత దినోత్సవం

కనిపిస్తాయి. రంగులు రసాయనాలు కలిపే పద్ధతిలో మార్పు రాలేదు. మాస్టర్ వివర్స్ వాళ్ల సూచించిన ప్రకారమే వారు వస్త్రాలు నేయాలి. ఈ మేరకు వచ్చే ప్రతిఫలాన్ని తీసుకోవాలి. సొంతంగా వస్త్రాలను నేసిన వాటిని వ్యాపారులు నిర్ణయించిన ధరలకే దుకాణాలలో విక్రయించాలి. తెలంగాణ నేలపై పోచంపల్లి, వరంగల్, గద్వాల్, నారాయణపేట వంటి పట్టణాల్లో నేతన్నలు నేసే చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందినవి. ఆర్మూర్‌లోని పట్టుచీరలు మెదక్‌జిల్లా సిద్ధిపేట పరిసర గ్రామాల్లో చేతిమగ్గం మీద పైనే గొల్లభామ చీరలకు ఉన్న ఆదరణ వెలకట్టలేనిది. కాని ఈ ప్రాంతాలలో చేనేత కార్మికులకు సరైన సహకారం లేక పెట్టుబడి వ్యయం అందక ఇతర రంగాలకు వలసపోతున్నారు.2010 సంవత్సరం నుంచి నేతన్నల ఆత్మహత్యలు పెరుగుతూ వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం సింథటిక్, రెడిమేడ్ వస్త్రాలవైపు ప్రజలు ఆకర్షితులు కావడమే.అంతేకాకుండా ప్రభుత్వాలు విధించే జిఎస్టీ పన్నులు, నేతన్నలు తయారు చేసిన వస్త్రాలకు సరైన

> *కేంద్ర,రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి కేటాయింపులు పెంచాలి. నూలు, పత్తి, ఇతర ముడివస్తువులకు రాయితీ కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల ఉద్యోగులతో చేనేత వస్త్రాలు కొనుగోలు చేయించడం ద్వారా కార్మికుల ఆదాయాన్ని గణనీయంగా పెంచవచ్చు. ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రపంచ స్థాయి పోటీకి చేనేత వస్త్రాలను ఎదగనివ్వాలి. కేంద్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమ విస్తారంగా ఉన్న తెలంగాణలో టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటు చేయాలి. చేనేత కార్మికుల సృజనాత్మకత భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. దీన్ని కాపాడుకోవడం ద్వారా జాతి ఔన్నత్యం పెంపొందుతుందని పాలకులు గుర్తించాలి.*

మార్కెటింగ్ లేకపోవడం, ప్రభుత్వాలు వారిని ఆదుకోకపోవడంతో నేతన్నలు ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. కొంత మంది నేతన్నల కుటుంబ సభ్యులు ఉపాధిలేక ఇతర రంగాలవైపు మళ్లుతున్నారు. వరంగల్‌లో మెగా జౌళి పార్క్ సిరిసిల్లలో మరమగ్గాల పార్క్ ప్రతిపాదనలకే పరిమితం అయ్యాయి. సిరిసిల్లలో టెక్స్ టైల్ పార్కులో ఆధునిక మరమగ్గాలపై వస్త్రోత్పత్తి నిలిచిపోవడం వల్ల 1500 మందికార్మికులు రోడ్డునపడ్డారు. అలాగే గత నాలుగేళ్లుగా చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదు. నాలుగేళ్లుగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి గడువును పొడిగిస్తూ పాలకవర్గాలను పర్సనల్ ఇన్చార్జిలుగా కొనసాగిస్తున్నారు. ఎన్నికలు లేకపోవడంవల్ల వాటిపరిధిలో చేనేత కార్మికులకు చేయూత కరవైంది. వేల సంఖ్యలో మగ్గాలు రట్నాలు పనిచేసిన స్థానంలో ప్రస్తుతం వాటిసంఖ్య తగ్గుతూ వస్తుంది. పలు సంఘాలు నష్టాల్లో కూరుకుపోయి కార్యకలాపాలు నిలిచిపోయాయి. ప్రభుత్వం నుండి తగిన ప్రోత్సాహం, సబ్సిడీ రుణాలు అందకపోవడం వల్ల చేనేత కార్మికుల జీవనం దుర్భరంగా మారింది. రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు బీమా తరహాలో చేనేత కార్మికులను ఆదుకోవడానికి త్వరలో చేనేత బీమా అమలు చేస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించడం శుభపరిణామం. బతుకమ్మ చీరలు చేనేత కార్మికులకు కొంత అన్నంపెట్టి ఆదుకున్నాయి. అదేవిధంగా బీమా పథకాన్ని పక్కాగా అమలు పరచి చేనేత కార్మికుల సంక్షేమానికి పాటుపడాలి. చేనేత వస్త్రాలు ఎగుమతులపై కేంద్రంతోపాటు రాష్ట్రప్రభుత్వం కూడా దృష్టి సారించాలి. నవ్యత, నైపుణ్యం, నాణ్యత ఎగుమతులకు ప్రాణ ప్రదమైనవి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక డిజైన్లను అందుబాటులోకి తేవడం ద్వారా చేనేత జౌళిరంగం పుంజుకొనడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. కేంద్ర,రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి కేటాయింపులు పెంచాలి. నూలు, పత్తి, ఇతర ముడివస్తువులకు రాయితీ కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల ఉద్యోగులతో చేనేత వస్త్రాలు కొనుగోలు చేయించడం ద్వారా కార్మికుల ఆదాయాన్ని గణనీయంగా పెంచవచ్చు. ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రపంచ స్థాయి పోటీకి చేనేత వస్త్రాలను ఎదగనివ్వాలి. కేంద్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమ విస్తారంగా ఉన్న తెలంగాణలో టెక్స్‌టైల్ పార్కులను ఏర్పాటు చేయాలి. చేనేత కార్మికుల సృజనాత్మకత భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. దీన్ని కాపాడుకోవడం ద్వారా జాతి ఔన్నత్యం పెంపొందుతుందని పాలకులు గుర్తించాలి. ●

7-8Pg5:Layout 1 8/7/22 12:25 AM Page 1



# తైవాన్ కీలక అధికారి అనుమానాస్పద మృతి

**తైపే, ఆగస్టు 6:** అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ పర్యటనతో తైవాన్, చైనా మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. పెలోసీ పర్యటనకు ప్రతీకారంగా ఆ ద్వీప దేశం చుట్టూ చైనా చేపట్టిన భారీ సైనిక విన్యాసాలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో తైవాన్ రక్షణ రంగానికి చెందిన ఓ కీలక అధికారి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. తైవాన్ రక్షణశాఖకు చెందిన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ యూనిట్ డిప్యూటీ హెడ్ ఒయు యాంగ్ లి-హిసింగ్ అనుమానాస్పద రీతిలో కన్నుమూశారు. దక్షిణ తైవాన్‌లోని ఓ హోటల్‌లో శనివారం ఉదయం ఆయన విగతజీవిగా కనిపించారు. ఆయన మృతికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. యాంగ్ తైవాన్ క్షిపణి అభివృద్ధి బృందానికి నేతృత్వం వహిస్తున్నారు. మరోవైపు చైనా సైనిక విన్యాసాలపై తైవాన్ తీవ్రంగా స్పందించింది. తమ ప్రధాన భూభాగంపై దాడికి డ్రాగన్ సన్నాహాలు చేస్తోందని ఆరోపించింది. తైవాన్ జలసంధిలో చైనాకు చెందిన యుద్ధ విమానాలు, నౌకలు భారీ సంఖ్యలో మోహరించి సైనిక విన్యాసాలు చేస్తున్నాయని, కొన్ని చోట్ల నియంత్రణ రేఖను దాటి ఈ నౌకలు తమ జలాల్లో ప్రవేశించాయని తైవాన్ రక్షణ శాఖ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇవన్నీ చూస్తుంటే చైనా తమ భూభాగంపై దాడి చేయడం కోసమే ఈ సన్నాహాలు చేస్తున్నట్లు అర్థమవుతోంది. పేర్కొంది. విన్యాసాల్లో భాగంగా చైనా క్షిపణులు కొన్ని తైవాన్ మీదుగా ప్రయాణించినట్లు కొన్ని మీడియా కథనలు పేర్కొన్నాయి. అదే నిజమైతే తైవాన్ సార్వభౌమత్వాన్ని డ్రాగన్ ఉల్లంఘించినట్లే. ఆసియా పర్యటనలో ఉన్న నాన్సీ పెలోసీ గత మంగళవారం తైవాన్ రాజధాని తైపేలో పర్యటించిన విషయం విదితమే. అయితే తైవాన్ తమ భూభాగమే అని చెబుతోన్న చైనా, ఈ పర్యటనను తీవ్రంగా పరిగణించి ప్రతీకార చర్యలకు పూనుకుంది. తైవాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధించడమే కాకుండా, గత గురువారం నుంచి ద్వీప దేశం చుట్టూ భారీ విన్యాసాలు ప్రారంభించింది.



## తమిళ సినీ ప్రముఖుల ఇళ్లల్లో రూ.200 కోట్ల నల్లధనం గుర్తింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ఇటీవల తమిళనాడు సినీ పరిశ్రమకు చెందిన పలువురు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఫైనాన్షియర్ల ఇళ్లల్లో ఆదాయపు పన్నుశాఖ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో పెద్ద ఎత్తున నల్లధనం గుర్తించినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు శనివారం వెల్లడించింది. ఈ సోదాల్లో రూ.200 కోట్లకు పైనే లెక్కల్లో వెల్లడించని ఆదాయాన్ని గుర్తించినట్లు సిబిడిటి తెలిపింది. ప్రముఖ సినీ నిర్మాతలు కలైపులి ఎస్.థాను, అన్బుసెళియన్, ఎస్ఆర్‌ప్రభు, జ్ఞానవేల్ రాజా తదితరుల కార్యాలయాల్లో మూడు రోజుల పాటు ఆదాయపు పన్ను శాఖ సోదాలు నిర్వహించింది. చెన్నై, మధురై, కోయంబత్తూరులోని మొత్తం 40 చోట్ల ఈ తనిఖీలు చేపట్టింది. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని రూ.26 కోట్ల నగదు రూ.3 కోట్ల విలువైన బంగారు ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు రూ.200 కోట్లకు పైగా అప్రకటిత ఆదాయాన్ని గుర్తించినట్లు సిబిడిటి తెలిపింది. లెక్కల్లో వెల్లడించని ఈ ఆదాయానికి సంబంధించిన కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. నిర్మాతల ఇళ్లల్లో చేసిన తనిఖీల్లో సినిమాల విడుదల ద్వారా వచ్చిన ఆదాయాన్ని తక్కువగా చూపించినట్లు అధికారులు గుర్తించారు. అంతేగాక సినిమా డిస్ట్రిబ్యూటర్లు థియేటర్ల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి ఆ మొత్తాన్ని లెక్కల్లో చూపించలేదని వెల్లడించారు. ముఖ్యంగా నిర్మాత అన్బుసెళియన్‌కు చెందిన చాలా ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. అతని బంధువులు, సన్నిహితుల నివాసాలు, మధురై, చెన్నైలోని అతని కార్యాలయాలు, సినిమా థియేటరు తదితర ప్రాంతాల్లో ఐటి సోదాలు జరిపారు. అన్బుసెళియన్ నిర్మాత, పంపిణీదారుడు, ఫైనాన్షియర్, సినిమా హాల్స్ తదితర పలు వ్యాపారాలు చేస్తున్నారు. ఇటీవల విడుదలైన లెజెంట్ సినిమాను అన్బుసెళియన్ పంపిణీ చేసినట్లు సమాచారం. గతంలో రెండేళ్ల క్రితం ఆయన ఇళ్లు తదితర చోట్ల ఐటి సోదాలు నిర్వహించారు. అప్పుడు రూ.70 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇక కలైపులి ఎస్.థాను నిర్మించిన కబాలి, అసురన్, కర్ణన్ సినిమాలు మంచి వసూళ్లు సాధించాయి. ప్రముఖ నటుడు సూర్య బంధువు అయిన ఎస్ ఆర్ ప్రభు గతంలో కార్తి నటించిన ఖైదీ, సూర్య నటించిన ఎన్‌జికె సినిమాలను నిర్మించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 19,406, మృతులు 49 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,41,26,994

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 19,406 కేసులు నమోద య్యాయి. 49 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,41,26,994కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,34,65,552 మంది కోలుకోగా 1,34,793మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,649కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.50 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 80,55,989కి చేరగా, 78,95,954మంది వరకు కోలుకున్నారు. 1,48,129మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 67,27,584కి చేరింది. అందులో 66,45,250మంది కోలుకున్నారు. 70,548మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,16,556కి చేరింది. అందులో 39,64,998మంది కోలుకున్నారు. 40,155 మంది మరణించారు.



## భార్యలు గెలిస్తే.. భర్తలు ప్రమాణ స్వీకారం

**భోపాల్, ఆగస్టు 6:** సాధారణంగా గ్రామాల్లో పంచాయతీ సభ్యులుగా మహిళలు గెలిస్తే వారి స్థానంలో భర్తలు విధులు నిర్వహించడం, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం వంటివి తరచూ చూస్తూనే ఉంటాం. కానీ ఈ పంచాయతీ ఎన్నికల్లో మహిళలు గెలిచినా, వారి భర్తలు లేదా తండ్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ విడ్డూరం మధ్యప్రదేశ్‌లోని కొన్ని గ్రామాల్లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మధ్యప్రదేశ్‌లో ఇటీవల పంచాయతీ ఎన్నికలు జరిగాయి. గెలిచిన వారు ప్రమాణ స్వీకారం చేశారు. అయితే సాగర్, దమోహ్ జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో గెలిచిన మహిళల స్థానంలో వారి కుటుంబంలోని మగ బంధువులు ప్రమాణం చేయడం స్థానికంగా వివాదాస్పదంగా మారింది. జైసినగర్ గ్రామంలో 10 మంది మహిళలు పంచాయతీ సభ్యులుగా ఎన్నికవ్వగా, ఓ మహిళ స్థానంలో ఆమె తండ్రి ప్రమాణం చేశారు. మరో ఇద్దరు మహిళల భర్తలు, మరో మహిళ బావ ప్రమాణ స్వీకారం చేశారు. దామోహ్ జిల్లాలోని గైసాబాద్, పిపారియా కిరౌ గ్రామాల్లోనూ ఇలాంటి ఘటనలే జరిగాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ వ్యవహారం బయటికొచ్చింది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవడంతో సాగర్ జిల్లా పంచాయతీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విచారణకు ఆదేశించారు.

## ఛత్తీస్‌గఢ్ రేగడగట్టలో అంతుచిక్కని వ్యాధి

**న్యూరాయ్‌పూర్, ఆగస్టు 6:** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం లోని ఒక అంతుబట్టని వ్యాధి ఒక చిన్న కుగ్రామంలోని ప్రజలను కబళించేస్తోంది. ఒక్కొక్కరూ మృత్యువాతపడుతున్నారు. ఎందుకిలా అవుతోందని గ్రామస్తులతోపాటు అధికారులకు సైతం అంతుబట్టడంలేదు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మాజిల్లా రేగడగట్ట గ్రామంలో ప్రస్తుతం ఈ మరణాలు సంభవిస్తున్నాయి. గడచిన ఆరు నెలల్లోనే ఈగ్రామంలో 61 మంది చనిపోయారు. అయితే ఈగ్రామజనాభా కేవలం 800 మంది మాత్రమే. అయితే జిల్లా యంత్రాంగం మాత్రం 50 నుంచి 52 మంది అదికూడా గడచిన రెండేళ్లలోచనిపోయారని సమర్థించుకుంటున్నది. ఈ మరణాలకు కారణం ఉంటుందన్నది తెలియరాలేదు. గ్రామస్తులకు కాళ్లు, ఇతర అవయవాల్లో వాపు కనిపిస్తోంది. దీనితో అధికారులు బాధితుల రక్తనమూనాలను పరీక్షల కోసం పంపించారు. అలాగే నీరు, భూసార పరీక్షలు కూడా చేస్తున్నారు. ఈ మరణాలకు కిడ్నీ సమస్యలు కారణమయి ఉంటాయన్న అనుమానిస్తున్నారు.

## ప్రతి పదిలక్షల జనాభాలో 75వేలమందికి కరోనా

### ప్రపంచంలో 58.80 కోట్లకు పెరిగిన కేసులు

### 64.34 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, ఆగస్టు 6:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. గత 24 గంటల్లో 4.82 లక్షలమందికి కరోనాసోకినట్లు తేలింది. ప్రతి పదిలక్షల జనాభాలో 75,433 మందికి కరోనాసోకి వారిలో 826 మంది చనిపోతున్నారు. శనివారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 58.80 కోట్లమందికి కరోనాసోకి 64.34 లక్షలమంది చనిపోయారు. మరో 43,848 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 55.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.25 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 2.17 కోట్లకుపైగా కేసులునమోదయి 18.83 లక్షలమంది చనిపోయారు. మరో 9128 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.79 కోట్లకుపైగా నమోదుకాగా మరో 72.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.14 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.08 లక్షలమంది చనిపోయారు. మరో 10,096 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో 17.27 కోట్లకుపైగా కేసులుపెరిగి 14.50 లక్షలమరణాలు సంభవించాయి. మరో 12,887 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 16.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 74.24 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.26 కోట్లవరకూ కేసులునమోదుకాగా 13.18 లక్షలమంది చనిపోయారు. మరో 10,573 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 11.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 2,56,998 మంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,71,915 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగా మొత్తం 1.16 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 17,401 మంది చనిపోయారు. రికవరీలు 1.11కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,51,484 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.



## సతీసమేతంగా గుజరాత్‌లో ఉపరాష్ట్రపతి పర్యటన

**అహ్మదాబాద్, ఆగస్టు 6:** ఢిల్లీలో తదుపరి ఉపరాష్ట్రపతిని ఎన్నుకునేందుకు శనివారం పోలింగ్ నిర్వహణ కొనసాగుతుంటే ప్రస్తుత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సతీసమేతంగా గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. తన భార్య ఉషతో కలిసి శనివారం గుజరాత్‌లోని జామ్‌నగర్‌చేరిన వెంకయ్యనాయుడు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాలను సందర్శిస్తున్నారు. గుజరాత్ పర్యటనలోభాగంగా వెంకయ్య దంపతులు ఇప్పటికే ద్వారకాలోని నాగేశ్వర్ జ్యోతిర్లింగ ఆలయం, ద్వారకాదీశ ఆలయం, పోర్‌బందర్‌లోని కృతి ఆలయాలను సందర్శించారు. ఈరోజు గుజరాత్ పర్యటనను ముగించుకోనున్న వెంకయ్య రాత్రికి ఢిల్లీకి చేరుకుంటారు. ఈనెల 10న ఉపరాష్ట్రపతిగా వెంకయ్య పదవీ విరమణచేయనున్నారు. శనివారం కొత్తగా ఎన్నిక కానున్న ఉపరాష్ట్రపతి ఈనెల 11న పదవీబాధ్యతలు చేపట్టనున్నారు. శనివారం జరిగిన పోలింగ్ 93శాతం నమోదయినట్లు తేలింది. బరిలో విపక్ష అభ్యర్థిగా మార్గరెట్ ఆళ్వా, ఎన్‌డిఎ అభ్యర్థిగా బెంగాల్ గవర్నర్ జగదీప్‌ధంకర్‌లు పోటీపడుతున్నారు. వీరిలో ధంకర్‌కే ఎక్కువ అవకాశాలున్నాయన్న సంగతి తెలిసిందే.

### కర్ణాటక సిఎంకు కరోనా పాజిటివ్

**బెంగళూరు, ఆగస్టు 6:** కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకి కరోనా పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. స్వల్ప లక్షణాలు



కనిపించిన వెంటనే పరీక్ష చేయించుకుంటే పాజిటివ్ వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం ఐసోలేషన్‌లో ఉన్నారు. గత కొద్ది రోజులుగా తనను కలిసినవారంతా తక్షణమే ఐసోలేషన్‌లోకి వెళ్లాలని, పరీక్షలు చేయించుకోవాలని సిఎం విజ్ఞప్తి చేశారు. తనకు కరోనా సోకడంతో ఢిల్లీ పర్యటనలను రద్దు చేసుకుంటున్నట్లు తెలిపారు.

## వర్షారౌత్‌ను ప్రశ్నించిన ఇడి అధికారులు

**ముంబయి, ఆగస్టు 6:** మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన శివసేననేత ఎంపి సంజయ్‌రౌత్ భార్య వర్షారౌత్‌ను కూడా ఇడి అధికారులు విచారించారు. శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంఅధికారులముందు ఆమె హాజరయ్యారు. పాత్రాచాల్‌ప్రాజెక్టుకు సంబంధించి ఇతర లావాదేవీల్లో మనీలాండరింగ్ జరిగిందన్న అభియోగాలపై సంజయ్ భార్య వర్షారౌత్‌నుసైతం అధికారులు విచారణచేసారు. ఈవారంలోనే వర్షారౌత్‌కు ఇడి అధికారులు సమన్లు జారీచేసారు. బల్లార్డ్ ఎస్టేట్‌లోని ఇడి కార్యాలయానికి ఆమె 10.40 గంటలప్రాంతంలో వచ్చారు. ఆమె, ఆమెభర్తతో కలిసి ఈ విచారణలో పాల్గొంటారు. ప్రస్తుతం సంజయ్‌రౌత్ ఇడి కస్టడీలోనే ఉన్నారు. మరికొందరు నిందితులను కూడా వర్షారౌత్ సమక్షంలోనే ప్రశ్నించనున్నట్లు సమాచారం. ఇడి కార్యాలయం ముందు భారీ ఎత్తున పోలీసులు మొహరించారు. 1034 కోట్ల మేర కుంభకోణం జరిగిందన్న అభియోగాలపై ముంబయిలోని గోరేగాంవ్‌ప్రాంతంలోని పాత్రాచాల్ ప్రాజెక్టు ఆధునీకరణ కుంభకోణంలో భారీ ఎత్తున అవినీతిజరిగిందని, నిధులు బదలాయించారని సంజయ్‌రౌత్ మరికొందరిపై కేసులునమోదయ్యాయి. ఈనెల ఒకటవ తేదీనే సంజయ్‌రౌత్‌ను ఇడి అధికారులు అరెస్టులుచేసి స్థానిక కోర్టులో హాజరు పరిచారు. ఆగస్టు 8వ తేదీవరకూ ఆయన్ను ఇడి కస్టడీకి అనుమతించారు. సంజయ్‌రౌత్ ఆయన కుటుంబానికి ఈప్రాజెక్టు పరంగా కోటిరూపాయలు ముడుపులు అందాయని ఇడి అభియోగాలు నమోదు చేసింది. వర్షారౌత్‌కు చెందిన 11.15 కోట్ల ఆస్తులను ఇడి జప్తుచేసింది. వర్షారౌత్‌తోపాటు మరో ఇద్దరు సంజయ్‌రౌత్ అనుయాయులకు సంబంధించి కూడా జప్తుచేసింది. ప్రవీణ్ ఎం రౌత్ పేరిట ఈ ఆస్తులున్నాయి. ప్రవీణ్ గురు ఆశీష్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్‌లిమిటెడ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. పాల్ఘర్‌జిల్లాలోని సాఫేల్ పట్టణం, పగ్డాల్లో ఈప్రాజెక్టులు నడుస్తున్నాయి. దాదర్‌సబర్బ్‌లోని ఒక ఫ్లాట్, కిహిమ్‌బీచ్‌వద్ద మరో ఎనిమిది ప్లాట్లు వర్షారౌత్, స్వప్న పట్కార్‌లు సంయుక్తంగా కలిగి ఉన్నట్లు తేలింది. సంజయ్‌రౌత్ సన్నిహితుడు సుజిత్ పట్కార్ సతీమణి స్వప్న పట్కార్ అని ఇడి అధికారులు తేల్చారు. పాత్రాచాల్‌ప్రాజెక్టు ఆధునీకరణకు గురు ఆశీష్ కన్‌స్ట్రక్షన్‌ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థకు హక్కులు లభించాయి. 47ఎకరాలు మహారాష్ట్ర హౌసింగ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి సంబంధించిన ప్రాంతంలో 672 మంది లీజుదారులున్నట్లు కూడా ఇడి వెల్లడించింది. ఈ ప్రాజెక్టులోనే అనేక అవకతవకలు, అవినీతిచోటుచేసుకున్నదని, రౌత్ కుటుంబానికి ప్రమేయం ఉన్నదని ఇడి అభియోగాలునమోదుచేసింది.



## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం.. అయిదుగురు మృతి

**వాషింగ్టన్, ఆగస్టు 6:** కొంత మంది నిర్లక్ష్యపూరితంగా, బాధ్యత రహితంగా రద్దీగా ఉండే రోడ్డుపై అతి వేగంగా కారు నడిపి ఘోర రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుంటారు. వారి ప్రాణాలే కాకుండా పక్కవారి ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టేస్తారు. అలాంటి ఘోర రోడ్డు ప్రమాదం యుఎస్‌లోని లాస్ ఏంజిల్స్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హిల్‌స ఏరియాలో ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న మెర్సిడేస్ కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో గర్భిణి మహిళ, ఆమె యేడాది వయసున్న చిన్నారితో పాటు ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదం సంభవించిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు లేవడంతో రెండు కార్లు అక్కడికక్కడే అగ్నికి ఆహుతైపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఈ ప్రమాదానికి గల కారణాల గురించి దర్యాప్తు చేయడం ప్రారంభించారు. నికోల్ లింటన్ అనే 37యేళ్ల నర్సు మెర్సిడేస్ కారుని అతి వేగంగా డ్రైవ్ చేస్తూ రోడ్డుపై ఉన్న వాహనాలను ఢీ కొట్టిందని తెలిపారు. దీంతో ఒక్కసారిగా పెద్దఎత్తున మంటలు ఎగిశాయని, దీంతో సంఘటన స్థలంలోని రెండు వాహనాలు ఆహుతైపోయాయని చెప్పారు.

## చైనా నిఘా నౌక ప్రయాణాన్ని వాయిదా వేయమని కోరిన శ్రీలంక



**కొలంబో, ఆగస్టు6:** తన నిఘా నౌక యువాన్ వాంగ్ 5 హంబనటోట నౌకాశ్రయ సందర్శనను వాయిదా వేయాలని శ్రీలంక ప్రభుత్వం చైనాను కోరింది. ఇరు దేశాల మధ్య తదుపరి సంప్రదింపులు జరిగే వరకు ఈ ప్రక్రియను నిలిపివేయాలని విజ్ఞప్తి చేసింది. వాస్తవానికి ఈ నౌక ఆగస్టు 11న శ్రీలంకలో చైనా లీజుకు తీసుకున్న హంబన్‌టొట ఓడరేవు రావాల్సి ఉంది. అయితే తాజాగా శ్రీలంక విదేశాంగ శాఖ ఈ నౌక ప్రవేశానికి అనుమతిని వాయిదా వేసింది. దౌత్య మార్గాల ద్వారా చైనా విదేశాంగ శాఖకు ఈ విషయాన్ని తెలియచేసింది. ఇదిలా ఉండగా ఈ నౌక రాకపై భారత ప్రభుత్వం గత వారం శ్రీలంక ప్రభుత్వానికి తన ఆందోళనను వ్యక్తపరిచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే శ్రీలంక ప్రభుత్వ ప్రతినిధి గుణవర్ధన ఇటీవల స్పందిస్తూ కేవలం ఇంధనం నింపుకొనేందుకే ఆ నౌక హంబన్‌టొటకు వస్తోంది తప్ప ఇతర ప్రయోజనాల కోసం కాదన్నారు. దేశాధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు దీని గురించి వివరించినట్లు చెప్పారు. ఈ పరిణామాల నడుమ తాజాగా నౌకా ప్రయాణాన్ని వాయిదా వేయాలని చైనాను కోరడం గమనార్హం. యువాన్ వాంగ్ 5 క్షిపణి, ఉపగ్రహాలను ట్రాకింగ్ చేయగలదు. 750 కిలోమీటర్లకు పైగా దూరంలోని ప్రాంతాలపై గగనతల నిఘా పెట్టగలదు. దీంతో పాటు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఆరు భారతీయ పోర్టులపై ఈ నౌక నిఘా నేత్రం ఉంచగలదు. ఈ నేపథ్యంలో భారత్ ఈ నౌక విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తోంది.

## థాయిలాండ్ నైట్‌క్లబ్‌లో ప్రమాదం 13 మంది సజీవదహనం

**చోన్బురి(థాయిలాండ్), ఆగస్టు 6:** థాయిలాండ్‌లో గతరాత్రి ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో 13 మంది సజీవదహనం కాగా 40 మందికిపైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. తూర్పు థాయ్‌చోన్బురి ప్రావిన్స్‌లోని సత్తాహిప్ జిల్లాలో ఈఘటన జరిగింది. రాజధాని బ్యాంకాక్ సమీపంలోని మౌంటెన్‌బి అనే నైట్‌క్లబ్‌లో రాత్రివేళ ఈప్రమాదం జరిగిందని స్థానిక పోలీస్ అధికారి ఉట్టిపోంగ్ సోమ్జై తెలిపారు. ఇప్పటివరకూ గుర్తించిన మృతుల్లో విదేశీయులు ఎవరూ లేరన్నారు. మృతులంతా థాయిలాండ్ పౌరులేనని గాయపడినవారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. థాయిలాండ్ ప్రధాని ప్రయూత్‌చాన్ ఓఛా తీవ్ర విచారం వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు అన్నివిధాలా సాయం చేస్తామని అన్నారు. వైద్యానికి పూర్తిబాధ్యత తీసుకుంటామన్నారు. దేశ వ్యాప్తంగా వినోద విహార కేంద్రాల్లో ప్రమాదాలను నివారించే భద్రతా చర్యలుచేపట్టాలని అగ్నిప్రమాద నివారణకు ఏర్పాట్లు విధిగా చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు.



## కాలుష్యనివారణ వైఫల్యానికి రూ.100 కోట్లు జరిమానా

### ఢిల్లీ జల్‌బోర్డుకు ఎన్‌జిటి 50 కోట్ల జరిమానా

### మురుగుశుద్ధి వైఫల్యాలపై ఎన్జీటీ సీరియస్

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** జాతీయ హరిత ట్రిబ్యునల్ న్యూ ఓఖ్లా పారిశ్రామిక అభివృద్ధి ప్రాధికారసంస్థపై వందకోట్ల జరిమానా విధించింది. మురుగుజలాలను శుద్ధిచేసి పంపించడంలో ఘోరంగా విఫలం అయిందని, ఫలితంగా యమునానదిలో కాలుష్యవాతావరణం మితిమీరిందని ఎన్‌జిటి అభిప్రాయపడింది. ఎన్‌జిటి బెంచ్ ఛైర్‌పర్సన్ జస్టిస్ ఆదర్శకుమార్‌గోయల్ ఢిల్లీ జల్‌బోర్డుకు కూడా 50 కోట్ల జరిమానా విధించారు. నోయిడాలోని 95 గ్రూప్ హౌసింగ్ సొసైటీల్లో 56 సొసైటీలకు సీవరేజి ట్రీట్‌మెంట్‌సౌకర్యం సక్రమంగా లేదు. పాక్షికంగా శుద్ధి సౌకర్యాలతో ఉంది. దీనివల్లశుద్ధిచేయని మురుగుజలాలు నేరుగా డ్రెయిన్‌లలోకి పోయి తద్వారాయమునా జలాల్లో కలుస్తున్నట్లు ఎన్‌జిటికి ఫిర్యాదులు అందాయి. ఇందుకు సంబంధించిన అధికార విభాగాలు పూర్తిగా కట్టడిచేయడంలో విఫలం అయ్యాయని, ట్రిబ్యునల్ అనేక పర్యాయాలు సూచనలు, హెచ్చరికలు చేసినప్పటికీ ప్రభుత్వశాఖలు పట్టించుకోలేదని తేల్చింది. గడచిన నాలుగేళ్లగా హెచ్చరికలు పట్టించుకోలేదు. ట్రిబ్యునల్ నియమించిన కమిటీ నివేదికలను కూడా ప్రభుత్వశాఖలు అనుసరించలేదని అందువల్లనే క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగా జరిమానా విధిస్తున్నట్లు ప్రకటించింది. తాము శుద్ధిప్రక్రియకు సంబంధించి సిబ్బంది నియామకాలను ఇంకా పూర్తిచేయలేదని న్యూఓఖ్లా ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఎన్‌జిటికి తెలిపింది. రెండునెలల్లోపు కేంద్ర కాలుష్యనివారణమండలి రాష్ట్రాల బోర్డులకు ఆదేశాలు జారీచేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో కార్యాచరణజరగాలనిసూచించింది. అలాగే ఇందుకు సంబంధించి చర్యలు తీసుకున్న నివేదికలు మూడునెలల్లోపు ఎన్‌జిటికి అందచేయాలని ఆదేశించింది.

## ఐఏఎస్‌తోపాటు 11 మంది అధికారుల సస్పెన్షన్ ఢిల్లీ ఎక్సైజ్ లోపాలపై లెఫ్టినెంట్ గవర్నర్ వేటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ఢిల్లీ అబ్కారీ విధానానికి సంబంధించి జరిగిన విచారణలో లెఫ్టినెంట్ గవర్నర్ ఒక ఐఎఎస్ అధికారితోపాటు 11 మంది ప్రభుత్వ అధికారులు సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలుతీసుకున్నారు. వీరందరినీ సస్పెండ్‌చేసినట్లు లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా ప్రకటించారు. రద్దయిన మద్యం పాలసీని పునరుద్ధరణలో వీరంతా అవకతకకలకు పాల్పడ్డారని లెఫ్టినెంట్ గవర్నర్ తెలిపారు. ఆగ్ముట్ బ్యాచ్ ఐఎఎస్ అధికారి అరవ గోపీకృష్ణ, అప్పటి డిప్యూటి ఎక్స్‌జ్ కమిషనర్ 2003 బ్యాచ్ డానిక్స్ అధికారి ఆనందక్షకుమార్ తివారిలు కూడా సస్పెండ్ అయ్యారు. మరో ముగ్గురు తాత్కాలికపద్ధతిలో ఉన్న డానిక్స్ అధికారులు నలుగురు ఇతర ఎక్సైజ్‌శాఖకు చెందిన అధికారులు కూడా లెఫ్టినెంట్ గవర్నర్ సస్పెండ్‌చేసినవారిలో ఉన్నారు. కొత్త మద్యం విధానం అమలులో తీవ్రస్థాయి లోపాలున్నాయని, వీటిలో ఈ అధికారులు ప్రమేయం ఉందని లెఫ్టినెంట్ గవర్నర్‌కు నివేదికలు అందాయి. టెండర్లను ఖరారుచేయడం, ఎంపికచేసుకున్న విక్రేతలకు మాత్రమే టెండర్ ప్రయోజనాలు అందేటట్లు చేయడం వంటివాటిని విజిలెన్స్ డైరెక్టరేట్ వెలుగులోకి తెచ్చింది. ఢిల్లీప్రభుత్వం గతవారంలోనే ఎక్సైజ్‌పాలసీ 2021:22ను రివర్ట్‌చేయాలని నిర్ణయించింది.



రాబడులు సాధించడంలో ఆశించినంత ప్రయోజనాలు లేవని ఈ పాలసీని నిలిపివేసింది. ప్రస్తుత లైసెన్సీలకు పొడిగింపు ఇచ్చి ఆగస్టు 31వ తేదీవరకూ వారికి పొడిగించింది.

7-8Pg6exHMNWJQE:Layout 1 8/7/22 12:27 AM Page 1



# సంచార జాతులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి!

## - ప్రభుత్వానికి సంచార జాతుల సంఘం డిమాండ్

తిరుపతి ప్రెస్‌క్లబ్, ఆగస్టు 6 ప్రభాతవార్త: అత్యంత వెనుకబడిన కులాలైన సంచార జాతులు(32)కు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.రవి(అడ్వకేట్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బాలాజికాలనీలోని అంబేద్కర్ భవన్ నందు సంచార జాతుల రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక రిజర్వేషన్ కోరుతూ అంబేద్కర్ భవన్ నుండి పూలే విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావే శంలో రాష్ట్ర అధ్యక్షుడు రవి మాట్లాడుతూ తమ 32 సంచార జాతుల ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని వాపోయారు. రాజకీయ నాయకులు తమను ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్ప తమకంటూ ఏ విధమైన న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగం, ఆర్థిక, రాజకీయ రంగాలలో 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఎన్‌టి, డిఎన్‌టి, ఎస్ఎన్‌టి కుల సర్టిఫికెట్లను మంజూరు చేసి, 3వ షెడ్యూలులో తమను చేర్చాలని డిమాండ్ చేశారు. తమకు రిజర్వేషన్ కల్పించాలని స్వాతం త్ర్యం వచ్చిన నాటి నుండి జాతీయ స్థాయిలో గల్లీ నుండి ఢిల్లీ వరకు అనేక ఉద్యమాలు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు అన్ని రకాలుగా న్యాయం చేయాలని రవి కోరారు. ఈ సమావేశంలో సంచార జాతుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఒంటెద్దుల నాగేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడు చెంచయ్య, దొమ్మర సంఘం నుండి పెంచలయ్య, బొమ్మలాట సంఘం నుండి మల్లికార్జున, యువరాజు, లక్కిన రామయ్య, కులాయప్ప, జంగమ సంఘం రమణ, తదితరులు పాల్గొన్నారు.




# పునరుత్పాదక వస్తువులకు తక్కువ జిఎస్టీ స్లాబులు

## ఎపి సంస్కరణలకు మద్దతు ఇవ్వాలి

## పార్లమెంట్‌లో రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి



**రాజంపేట అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** పునరుత్పాదక వస్తువులకు తక్కువ జిఎస్‌టి స్లాబులు ఉండాలని వైకాపా పార్లమెంట్ పక్ష నాయకుడు, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం సంస్కరణలు చేపడుతుందని ఇది దేశానికి కూడ ఆదర్శమని తమ సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పార్లమెంట్‌లో ఇంజన్ పొదుపు సవరణ చట్టంపై చర్చలో భాగంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ ఎపిలో ఇంజన్ రంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొంటున్నారని పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్తు 19 శాతం వినియోగించాల్సి ఉండగా ఎపిలో 22 శాతం వినియోగిస్తుందని పేర్కొన్నారు. పంపు స్టోరేజికి 18 శాతం, సోలార్‌కు 12 శాతం జిఎస్‌టిని పెంచడం పరిశ్రమకు మంచిది కాదని వాఖ్యానించారు. పునరుత్పాదక వస్తువులకు తక్కువ జిఎస్‌టి స్లాబులు ఉండాలన్నది తమపార్టీ అభ్యర్థన అని పేర్కొన్నారు. జిఎస్‌టిని మునుపటి స్థాయికి తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఇందన రంగంలో ఆదర్శవంతంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఎపిలో 5300 మెగావాట్లతో ప్రపంచంలోనే అతి పెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జి స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ ఒక ్క ప్రాజెక్టు ద్వారా 17 మిలియన్ టన్నుల కార్బండయాక్సైడ్ లేదా 3 మిలియన్ కార్లు వల్ల వచ్చే ఉద్గారాలకు సమానమైన ఉద్గారాలను నియంత్రించబోతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గుజరాత్ నుండి యూరఫ్‌కు గ్రీమ్‌స్టీల్ ఎగుమతి చేయనున్న ఆర్సేలర్ మిట్టల్ కంపెనికి విద్యుత్తు అందించనున్నామన్నారు. దీనివల్ల గుజరాత్‌కు లాభం చేకూరుతుందని తద్వారా దేశానికి లాభం చేకూరినట్లేనన్నారు. 33 దిగావాట్ల పంపు స్టోరేజిని ఏర్పాటు చేసేందుకు ఎపికి మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం సోలార్ విద్యుత్తుకు అధిక డిమాండ్ ఉందన్నారు. ఒక దిగావాట్ థర్మర్ విద్యుత్తు ఉత్పత్తి కోసం సుమారు 5 మిలియన్ టన్నుల బొగ్గు వినియోగించాల్సి ఉందన్నారు. దిగుమతులకయ్యే ఖర్చులతో పోల్చితే మనదేశంలో సొంతంగా 33 దిగావాట్ల పంపు స్టోరేజి ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. ఇదే జరిగితే ఒక కొత్త అధ్యయానికి నాంది పలుకుతున్నట్లు అవుతుందన్నారు. దీనిద్వారా దేశం మొత్తానికి ఎపి ఒక హబ్‌గా తయారు కావడం ఖాయమన్నారు. భవిష్యత్తు అంతా పర్యావరణ హితమైన విద్యుత్తు ఉత్పత్తిదేనని వివరించారు. దీనివల్ల పెట్టుబడులు పెరుగుతాయన్నారు. ఆత్మనిర్బర్ భారత్‌లో భాగంగా ఏర్పాటు చేసేందుకు సహకరించాలని ఎంపి మిథున్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# చంద్రబాబుకు సిఎం కుర్చీ భ్రమ మాత్రమే!

## వైఎస్సార్‌సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలు 2024లో తమకు అధికారం అప్పగిస్తారనే భ్రమల్లో బతుకుతున్నాడని వైఎస్సా ర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. నారా చంద్రబాబునాయుడుకు, ఆయన పార్టీ తెలుగుదేశం నేతలకు ఎప్పుడు కన్నుమూసినా ముఖ్యమంత్రి కుర్చీ కనిపిస్తోందట అని చెప్పారు. టీడీపీ నేతలు ఈ మధ్య పలు జిల్లాల్లో పర్యటిస్తూ, తాము అధికారంలోకి వచ్చాకే మీ అంతు చూస్తాం' అంటూ ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తూ, నోరు పారేసుకుంటున్నారని మండిపడ్డారు. షెడ్యూలు ప్రకారం ఏడాది 9 నెలల తరువాత జరిగే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో తమదే గెలుపని పెదబాబు, చినబాబు సహా తెలుగుదేశం మాజీ మంత్రులందరూ తెగ కలలు కంటున్నారని, వారి కలలు కల్లలే అవుతాయని చెపే ్ప శ్రేయోభిలాషులు' ఇప్పుడు ఎవరూ చంద్రబాబుకు అందుబాటులో లేరని వివరించారు. ఐదేళ్ల ప్రతిపక్షంలో ఉన్న వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ 2019లో ఏపీలో అధికారపక్షంగా మారినట్టే తెలుగుదేశం కూడా ఐదేళ్ళ అజ్ఞాతవాసం' తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు గెలవదు? అని పచ్చ చొక్కాలవాళ్ళు అడుగుతున్నారని, వారి వాదనలో పస లేదన్నారు. ఎందుకంటే వైఎస్సా ర్‌సీపీ బలం ఎన్నడూ తెలుగుదేశం మాదిరిగా దిగజారలేదని ఎన్నికల ఫలితాల గణంకాలు చూస్తే ఎవరికైనా అర్థమవుతుందని నొక్కి చెప్పారు.

2019 ఎన్నికల్లో టీడీపీ ఘోర పరాజయం పాలైంది

2014 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, చంద్రబాబు ముఠా దుష్ప్రచారం ఫలితంగా వైఎస్సా ర్‌సీపీ కేవలం 1.68 శాతం ఓట్లు తేడాతో అధికారానికి దూరమైందని వైఎసా ్ ర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వివరించారు. 175 సభ్యులున్న అసెంబ్లీలో 66 సీట్లు గెలుచుకుని బలమైన ప్రతిపక్షంగా అవతరించిందన్న విషయం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఐదేళ్లకాలంలో ఈ పార్టీ నిత్యం జనం మధ్యనే ఉంటూ ప్రజల కోసం పోరాడిందన్నారు. వైఎస్సా ర్‌సీపీ పార్టీ అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరంతర పాదయాత్రతో జనం సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు రూపొందించుకున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చాక వాటిని విజయవంతంగా అమలుచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రులకు నవరత్నాలు అందించి జనులకు సంక్షేమ రత్నగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కనిపిస్తున్నారని చెప్పారు. ఇక తెలుగుదేశం విషయానికి వస్తే, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ పది శాతం ఓట్ల తేడాతో వైఎస్సా ర్‌సీపీ చేతిలో ఘోర పరాజయం పాలైందని గుర్తుచేశారు. కేవలం 23 అసెంబ్లీ సీట్లతో కుదేలైన విషయం గుర్తుంచుకోవాలన్నారు. దీంతో పాటు, చంద్రబాబు అధికారం కోల్పోయిన మరుక్షణం నుంచి ప్రజలకు దూరమవుతూ వస్తున్నారని వివరించారు. వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వానికి బాధ్యతగల నిర్మాణాత్మక ప్రతిపక్షంగా నిర్వహించాల్సి న పాత్రను అటు పెదబాబు, ఇటు చినబాబు పూర్తిగా విస్మరించారని తెలిపారు. జగన్ సర్కారుపైనా, ఆయన పార్టీపైనా బురద జల్లుడు కార్యక్రమంలో వారు సంపూర్ణంగా మునిగిపోయారని మండిపడ్డారు.

టీడీపీ తన పది శాతం ఓట్ల లోటును భర్తీ చేసుకోవాలంటే ప్రస్తుత ఏపీ ప్రభుత్వం తప్పులు చేయాలి లేదా తెలుగుదేశం పనితీరు అనూహ్యరీతిలో మెరుగుపడాలన్నారు.

కాని ఇప్పుడు ఈ రెండూ జరగడం లేదు కాబట్టి చంద్రబాబు అండ్ కంపెనీ వచ్చే సాధారణ ఎన్నికల్లో గెలిచి రాజ్యమేలుతామన్న భ్రమల నుంచి బయటపడితే అందరికీ మంచిదని హితవు పలికారు. ఇప్పటి వైఎస్సా ర్‌సీపీ పాలనను క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రతిపక్షానికి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని రాజకీయ పండితులు, ఎన్నికల విశ్లేషకులకు అర్థమవుతోందని విజయసాయిరెడ్డి వివరించారు.

# పుత్తూరులో క్వారీలు రద్దు చేసి.. విజయపురంలో ఎలా ఇస్తారు:సిపిఐ

**విజయపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** నగరి నియోజకవర్గంలోని పుత్తూరులో కొత్తగా వచ్చిన క్వారీలను రద్దు చేయాలని అడుగుతున్న మంత్రి ఆర్.కె.రోజా విజయపురం మండలంలోని పాతార్కాడు గ్రామంలో అక్రమ క్వారీలను కూడా రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య, టిడిపి మండల అధ్యక్షుడు రమేష్‌రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో వీరు మాట్లాడుతూ గ్రామ సభలు జరపకుండా స్థానికుల ఇబ్బందులు పట్టించుకోకుండా పాతార్కాడు గ్రామంలో 62 ఎకరాల్లో వ్యవసాయయోగ్యమైన భూముల్లో క్వారీలకు అధికారులు అనుమతిలిచ్చారని తెలిపారు. దీనిపై ధర్నా, రిలే నిరాహార దీక్షలు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు పంపిణీ చేయాల్సి న చదునైన భూములను క్వారీలకు ఇచ్చారని తెలిపారు. ఈ నేపథ్యంలో కొత్తగా 106-1 సర్వే నెంబరులో కొత్తగా మరొక క్వారీకి అనుమతిచ్చారని తెలిపారు. మంత్రి ఈ విషయమై దృష్టి పెట్టి అధికారులతో సమీక్షించి క్వారీలను రద్దు చేయాలని కోరారు. ధర్నాలో సర్పంచ్ బొబ్బిలి, టిడిపి మండల నాయకులు శివలింగం, గోవిందరాజులు, రవిరెడ్డి, మురళీనాయుడు, పురుషోత్తం, శరత్, గ్రామస్తులు బాలసుబ్రమణ్యం రాజు, రాజా, కవిత తదితరులు పాల్గొన్నారు.



వార్డులో యువతతో మాట్లాడుతున్న భానుప్రకాష్

## ఎపి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 15వ తేది వరకు హార్ ఘర్ తీరంగా

**విజయవాడ, ఆగస్టు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో "హర్ ఘర్ తీరంగా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా కోటి జాతీయ జెండాలు ఎగరేసేలా ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తోంది. ఈ నెల 11 నుంచి 15వ తేది వరకు రాష్ట్ర ంలో "హర్ ఘర్ తీరంగా" కార్యక్రమాన్ని నిర్వహించే దిశలో ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ నెల 12న జరిగే హర్ ఘర్ తీరంగా" కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఇప్పటిక కోటి జెండాలను వివిధ శాఖల ద్వారా కొనుగోలుకు ఆదేశాలు జారీ చేసింది. వీటిని గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయాలని ఆదేశించింది. భారతదేశం స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తి కావొస్తోన్న సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తోంది, అందులో భాగంగా దేశ వ్యాప్తంగా "హర్ ఘర్ తీరంగా" అంటూ ప్రతి ఇంటిపై జెండా ఎగిరేసేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.


## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటిమట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 117.93 | 30,000 | 0 |
| నారాయణపూర్ | 37.64 | 35.12 | 4,000 | 4,000 |
| ఉజ్జయిని | 117.24 | 107.95 | 7,057 | 547 |
| జూరాల | 9.66 | 8.38 | 66,000 | 46,653 |
| తుంగభద్ర | 105.86 | 102.13 | 74,456 | 58,373 |
| శ్రీశైలం | 215.81 | 213.88 | 1,96,358 | 1,98,937 |
| నాగార్జునసాగర్ | 312.05 | 253.81 | 1,45,898 | 6.565 |
| మూసి | 4.46 | 2.90 | 14,292 | 10,307 |
| పులిచింతల | 45.77 | 39.93 | 19,744 | 10,400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.16 | 2,189 | 2.189 |
| సింగూరు | 29.91 | 28.62 | 12,747 | 13,770 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 29,600 | 29,600 |
| శ్రీరామసాగర్ | 90.31 | 77.06 | 78,350 | 88.782 |
| మధ్యమానేరు | 27.50 | 20.30 | 9,000 | 17,774 |
| దిగువ మానేరు | 24.07 | 21.19 | 24,625 | 24,625 |
| కడెం | 7.60 | 3.12 | 6,357 | 8,608 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 15.73 | 1,85,129 | 1,71,101 |

# ఢిల్లీలో చంద్రబాబు, ఘనస్వాగతం చెప్పిన టిడిపి ఎంపిలు

## - కేశినేని నాని నిరసన

**విజయవాడ, ఆగస్టు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం అధినేత శనివారం ఢిల్లీ చేరుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సమావేశంలో హాజరయ్యేందుకు ఆహ్వానం లభించడంతో అందులో పాల్గొనేందుకు చంద్రబాబు ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబుకు తెలుగుదేశం ఎంపీలు ఘనం స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారిని నవ్వుతూ పలకరిస్తూ ఉత్సహంగా వ్యవహరించారు. చంద్రబాబు ఢిల్లీలో ఏంపీ జయదేవ్ గల్లా ఇంటికి చేరుకున్నారు. అక్కడ టీడీపీ ఏంపీలతో బేటీ అయ్యారు. వారితో పలు రాజకీయంశాలతో పాటుగా వ్యక్తిగత విషయాలను చంద్రబాబు చర్చించారు. ఇంత హుషారుగా వున్న చంద్రబాబుకు ఢిల్లీలో అడుగుపెట్టిన సందర్భంలో ఏంపీలు స్వాగతం కార్యక్రమంలో అనుహ్య పరిణామం చోటు చేసుకుంది. విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించేందుకు నిరాకరించారు. చంద్రబాబు గౌరవ సూచకంగా పుష్పగుచ్ఛాన్ని ఇవ్వాలని నానిని జయదేవ్ గల్లా కోరారు. అందుకు నాని అంగీకరించలేదు. ఈ ఘటనతో చంద్రబాబు నిర్ఘాంత పోయారు. నాని చంద్రబాబుతో కలిసి నడిచేందుకు సైతం ఇష్టపడలేదు. అయితే నాని ఎంపీల సమావేశంలో పాల్గొన్నట్లు సమాచారం. ఇటీవల హైదారాబాద్‌లో నాని కుమార్తె వివాహ నిశ్ఛితార్ధ కార్యక్రమానికి చంద్రబాబు హాజరయ్యారు. అప్పుడు ఆయనతో ఎంతో కలుపుగొలగా వ్యవహరించిన నాని, నేడు నిరసన వ్యక్తం చేయడం అందరికి ఆశ్చర్యం కలిగిస్తోంది. విజయవాడ రాజకీయాల్లో దేవినేని ఉమా మాటలు విని చంద్రబాబు తనకు ప్రత్యామ్నయంగా స్వయనా తన తమ్ముడు చిన్ని ప్రోత్స హిస్తున్నారనే ఆగ్రహంతో నాని ఉన్నారంటున్నారు.



# కుప్పం టౌన్‌బ్యాంక్‌లో రూ 2.43కోట్లకు తేలని లెక్కలు

≫ విధుల్లో చేర్చుకున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం రీ ఆడిటింగ్‌లో 2.43కోట్లకు సంబంధించి లెక్కలు లేకపోగా ఇదివరకే ఆ ఇద్దరు ఉద్యోగులు గతంలో జరిగిన అవకవతకల్లో తప్పు జరిగినట్లు రాతపూర్వకంగా అంగీకరించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం పాలకవర్గం కొత్తగా తిరిగి తీసుకున్న ఉదో ్యగుల్లో ఒకర్ని మేనేజర్‌గా నియమించుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం. దీంతో బ్యాంకు ఉద్యోగులు కూడా వ్యతిరేకిస్తున్నట్లు తెలిసింది.

టౌన్‌బ్యాంక్‌లో ఏం జరుగుతోంది..? కుప్పం టౌన్‌బ్యాంకులో జరుగుతున్న వ్యవహారాలపై ఖాతాదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు లాభాల బాటలో ఉన్నపుడు అందించే డివిడెంట్లను ఖాతాదారులకు అందించకపోగా అన్ని వ్యవహారాలు గుట్టుగా సాగడం చర్చకు దారి తీస్తోంది. అసలు బ్యాంకు నిబంధనల మేరకు పాలకవర్గ సభ్యులకు ఎలాంటి రుణాలు ఇవ్వరాదు. అయితే గతంలో ఇద్దరు పాలకవర్గ సభ్యులు బంగారు రుణాలు తీసుకోవడం ఆవిషయం ఆడిట్‌లో తేలడంతో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బిఐ) టౌన్‌బ్యాంకుకు జరిమానా విధించినట్లు తెలిసింది. ఇప్పటికే బ్యాంకులో ఉన్న ఉద్యోగుల మధ్య కోల్డ్‌వార్ కొనసాగుతోంది. విధులనుంచి తొలగించిన వారిని మరలా పాలకవర్గం ఎందుకు విధుల్లో చేర్చుకున్నారని బ్యాంకు ఉద్యోగులతోపాటు ఖాతాదారులు పేర్కొంటున్నారు. మరో పక్క బ్యాంకు వ్యవహారాలపై కుప్పంలోని అఃలపక్ష నేతలు పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నారు. బ్యాంకులో జరిగిన విషయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఏది ఏమైనా కుప్పంలో ఘనచరిత్ర గల టౌన్‌బ్యాంకు వ్యవహారం మరోమారు చర్చనీయా ంశంగా మారిపోయింది. మరి అధికార పార్టీ నేతలు బ్యాంకు విషయంగా ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది.

# దోస్త్ మొదటి విడతలో 1.12 లక్షల సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్స రంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 మొదటి విడతలో 1,12,683 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేపట్టారు. సీట్లు పొందిన విద్యార్థులు నేటి(ఆదివారం) నుంచి 17 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. మొదటి విడతలో రాష్ట్రంలోని 51 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల కేటాయింపు చేయలేదు. దోస్త్ మొదటి విడతలో 90 శాతం మంది ఇంగ్లీష్ మీడియంలో చేరగా.. తెలుగు మీడియంలో కేవలం 8 శాతం మంది మాత్రమే చేరారు. దోస్త్-2022లో రెండో విడతలో రూ. 400తో నేటి(ఆదివారం) నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియన తిరిగి ప్రారంభించనున్నారు. దోస్త్ మొదటి విడత సీట్ల కేటాయింపును శనివారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిట్టల్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, దోస్త్ అధికారులు గజేంద్రబాబు, టీడీ దినేష్, విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లింబాద్రి, నవీన్ మిట్టల్ మాట్లాడారు. దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 1,44,300 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 1,18,898 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 1,12,683 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 6,215 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. రాష్ట్రంలోని 51 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క సీట్లు కూడా కేటాయించలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 86,791 మంది(77శాతం)కి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 25,531 మందికి మొదటి విడతలోనే సీట్ల కేటాయింపు చేసినట్టు వారు తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు 39 శాతం మందికి కేటాయించారు. తరువాత స్థానంలో ఫిజిక్స్ 23 శాతం ఉంది. రాష్ట్రంలో 978 కాలేజీలోలన 4,20,318 సీట్లు ఉన్నాయి. ఈ ఏడాదిలో కోర్సు ల కాంబినేషన్స్ 510 ఉన్నాయి. ఈ ఏడాది మొదటిసారిగా ఇడబ్ల్యూఎస్ కోటాను అమలు చేశారు. ఈ కోటాలో 338 మందికి సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన వారు రూ. 500 ..రూ. 1000 ఫీజు చెల్లించి ఈ నెల 17 లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది.



# నవీముంబైలో 21న శ్రీవారి ఆలయ భూమిపూజ

## మహారాష్ట్ర సిఎంను ఆహ్వానించిన టిటిడి

**తిరుమల, ఆగస్టు 6ప్రభాతవార్తప్రతినిధి:** దేశవాణిజ్యరాజధాని ముంబైనగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు ఈనెల 21న భూమిపూజ చేపట్టనుంది. నవీముంబైలో సుమారు 500కోట్ల రూపా యలు విలువైన 10 ఎకరాల భూమిని విరాళంగా మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి అప్పగించింది. రేమండ్స్ కంపెనీ అధినేత గౌతం సింఘానియా ఈ భూమిలో స్వామివారి ఆలయనిర్మాణానికి ముందుకు వచ్చారు.

ఆగస్టు 21న నవీముంబైలో జరిగే ఆలయ భూమిపూజ కార్యక్రమానికి విచ్చేయాలని కోరుతూ శనివారం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి అర్చకులతో కలసి మహారాష్ట్రకు చేరుకు న్నారు. అక్కడ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవీస్ లను కలసి ఆహ్వానించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి ఆహ్వానంతో సంతోషంగా మహారాష్ట్ర ముఖ్య మంత్రి, ఉపముఖ్యమంత్రి ఇద్దరూ హాజరవుతామని తెలిపారు. ప్రస్తుతం ముంబై నగరంలో శ్రీవారి ఆలయం కేవలం వెయ్యిచదరపు అడుగుల విస్తీర్ణంలో ఇరుకైన ప్రాంతంలో రెండు దశాబ్దాలుగా ఉంది. ఆటువంటి ఆలయాన్ని భక్తుల సౌకర్యార్థం విశాలమైన ప్రాంగణంలో నిర్మించేందుకు ఆ ప్రభుత్వం సహకరించడం చారిత్రా త్మకంగా టిటిడి భావించింది.


సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన మంత్రి అమర్‌నాథ్
వార్త 11లో



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు
వార్త 11లో


విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

# విశాఖలో తొలి మంకీ ఫాక్స్ ?

- ఆందోళనలో విశాఖవాసులు
- మశూచిగా వైద్యుల అనుమానాలు
... - పూణే ఎన్ఐవైడికి నమూనా
- భయం అక్కర లేదంటున్న జిల్లా వైద్యశాఖాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి





జ్ఞానాపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త

విశాఖలో తొలి మంకీఫాక్స్ వైరస్ కేసు నమోదైనట్టు తెలుస్తోంది. ఈ కేసు పుర్వాపరాలను చెప్పడానికి జిల్లా వైద్యశాఖ ఇష్టపడటం లేదు. విశాఖలో మంకీఫాక్స్ తొలికేసు నమోదు కావడంతో నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఇప్పటివరకు సుమారు నాలుగు మంకీఫాక్స్ కేసులు నమోదు కావడం, తాజాగా విశాఖలో ఈ కేసు వచ్చినట్టు వైద్యులు బహిర్గతం చేయడంతో మంకీఫాక్స్ అనుమానిత కేసు విశాఖ చేరిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 23 ఏళ్ళ వైద్య విద్యార్థికి ఈ వ్యాది సోకినట్టు వైద్యవర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ విద్యార్థి ఇటీవల హైదరాబాద్ నుంచి విశాఖ వచ్చినట్టు తెలుస్తుంది. దీనిపై జిల్లా వైద్యశాఖాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. వైద్య విద్యార్థిని కెజిహెచ్‌లో చికిత్స అందించేందుకు తొలుత జిల్లా వైద్యశాఖ కెజిహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మైథిలి అంగీకరించలేదని తెలుస్తోంది. ఇప్పటికే కోవిడ్ కేసులు, అత్యవసరంగా వైద్యం అందించే కేసులకు అవసరమైన వసతులు మాత్రమే ఆసుపత్రిలో ఉండటంతో ఆమె అనుమానిత మంకీఫాక్స్ కేసు చికిత్సకు అంగీకరించలేదని తెలుస్తోంది. ప్రభుత్వ టిబి, ఐడి ఆసుపత్రిలో కూడా అనుమానిత రోగిని చేర్చలేదని ఆసుపత్రి సూపరంటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఈ వైద్య విద్యార్థిని ప్రైవేటు వైద్య కళాశాలలో చేర్చించి చికిత్స అందిస్తున్నారు. ఐసోలేషన్ వార్డును ఈ విద్యార్ధికి కేటాయించి మిగతా11లో

# విశాఖ ఎయిర్‌పోర్టులో సీఎం జగన్‌కు ఘన స్వాగతం



విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శనివారం ప్రత్యేక విమానంలో విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. శ్రీకాకుళం జిల్లాలో స్పీకర్ తమ్మినేని సీతారామ్ తనయుడు వివాహవేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఎయిర్‌పోర్టులో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, వీఎంఆర్‌డిఎ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి మిగతా11లో

# 4 కోట్ల 20 లక్షలతో ఇంటింటి కొళాయి పనులు

## మండల సమావేశంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి



కశింకోట, ఆగస్టు 6, ప్రభాతవార్త

ఇంటింటి కొళాయిలు 4కోట్ల 20 లక్షలతో నిర్మాణ పనులు చేపడతామని రాష్ట్ర వాణిజ్య, ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. శనివారం కశింకోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతీ శాసనసభ్యునికి 2 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని అన్నారు. ప్రతీ మిగతా11లో

# ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన జగదీప్ ధన్‌కర్‌కు అభినందనలు తెలియజేసిన విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

భారతదేశ 14వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన జగదీప్ ధన్‌కర్‌కు శనివారం వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. రాజ్యసభ ఛైర్మన్‌గా, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో, ప్రజల సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో ధన్‌కర్ చారిత్రక పాత్ర పోషిస్తారని తాను ఖచ్చితంగా అనుకుంటున్నట్టు విజయసాయిరెడ్డి ట్వీట్టర్ వేదికగా వివరించారు.

# చంద్రబాబుకు కనిపించే సీఎం కుర్చీ..

## భ్రమలకే పరిమితం-వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలు 2024లో తమకు అధికారం అప్పగిస్తారనే భ్రమల్లో బతుకుతున్నాడని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. నారా చంద్రబాబునాయుడుకు, ఆయన పార్టీ తెలుగుదేశం నేతలకు ఎప్పుడు కన్నుమూసినా ముఖ్యమంత్రి కుర్చీ కనిపిస్తోందట అని చెప్పారు. టీడీపీ నేతలు ఈ మధ్య పలు జిల్లాల్లో పర్యటిస్తూ, తాము అధికారంలోకి వచ్చాక 'మీ అంతు చూస్తాం' అంటూ ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తూ, నోరు పారేసుకుంటున్నారని మండిపడ్డారు. షెడ్యూలు ప్రకారం ఏడాది 9 నెలల తరువాత జరిగే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో తమదే గెలుపని పెదబాబు, చినబాబు సహా తెలుగుదేశం మాజీ మంత్రులందరూ తెగ కలలు కంటున్నారని, వారి కలలు కల్లలే అవుతాయని చెప్పే 'శ్రేయోభిలాషులు' ఇప్పుడు ఎవరూ చంద్రబబుకు అందుబాటులో లేరని వివరించారు. ఐదేళ్ల ప్రతిపక్షంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 2019లో ఏపీలో అధికారపక్షంగా మారినట్టే తెలుగుదేశం కూడా ఐదేళ్ళ 'అజ్ఞాతవాసం' తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు గెలవదు? అని పచ్చ చొక్కాలవాళ్ళు అడుగుతున్నారని, వారి వాదనలో పస లేదన్నారు. ఎందుకంటే వైఎస్సార్‌సీపీ బలం ఎన్నడూ తెలుగుదేశం మాదిరిగా దిగజారలేదని ఎన్నికల ఫలితాల గణంకాలు చూస్తే ఎవరికైనా అర్థమవుతుందని నొక్కి చెప్పారు.

### 2019 ఎన్నికల్లో టీడీపీ ఘోర పరాజయం పాలైంది

2014 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, చంద్రబాబు ముఠా దుష్ప్రచారం ఫలితంగా వైఎస్సార్‌సీపీ కేవలం 1.68 శాతం ఓట్లు తేడాతో అధికారానికి దూరమైందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వివరించారు. 175 సభ్యులున్న అసెంబ్లీలో 66 సీట్లు గెలుచుకుని బలమైన ప్రతిపక్షంగా అవతరించిందన్న విషయం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ఐదేళ్లకాలంలో ఈ పార్టీ నిత్యం జనం మధ్యనే ఉంటూ ప్రజల కోసం పోరాడిందన్నారు. వైఎస్సార్‌సీపీ పార్టీ అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరంతర పాదయాత్రతో జనం సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు రూపొందించుకున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చాక వాటిని విజయవంతంగా అమలుచేస్తున్నారని అయన పేర్కొన్నారు. ఆంధ్రులకు నవరత్నాలు అందించి జనులకు సంక్షేమ రత్నగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కనిపిస్తున్నారని చెప్పారు. ఇక తెలుగుదేశం విషయానికి వస్తే, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ పది శాతం ఓట్ల తేడాతో వైఎస్సార్‌సీపీ చేతిలో ఘోర పరాజయం మిగతా11లో

# 21న ముంబైలో శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయ భూమి పూజ

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని ఆహ్వానించిన టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి





విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

ముంబై నగరంలో ఈనెల 21న జరిగే కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయ భూమి పూజకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేని, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దంపతులను టీటీడీ ఛైర్మన్ మిగతా11లో

# జోరు వాన!

## సేదతీరిన ప్రజానీకం



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

సాయం సంధ్య వేళ.. మెరుపులు.. ఉరుములతో వాతావరణం చల్లగా మారిపోయింది. శనివారం సాయంత్రం చిటపట చినుకులతో ప్రారంభమైన వర్షం జోరువానగా మారిపోయింది. శనివారం ఉదయం నుంచి ఎండవేడమితో కాస్త అధికంగా ఉన్నప్పటికీ... సాయంత్రం కురిసిన వర్షం ప్రజానీకానికి ఉపసమనం కలిగించినట్లైంది. కాగా, గత నాలుగైదు రోజులుగా ఉక్కిబోత మరింత పెరిగినప్పటికీ.. సాయంత్రం మాత్రం వాతావరణం కాస్త చల్లగా మారుతోంది. ఆ చల్లదనంలో ప్రజానీకం కాస్త మిగతా11లో

# రేషన్ డిపోపై విజిలెన్స్ దాడులు



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

రేషన్ డిపోల్లో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వచ్చిన ఫిర్యాదులపై దృష్టి సారించారు. ఈమేరకు అల్లిపురంలో కెప్టెన్ రామారావు జంక్షన్, రేషన్ డిపో నెంబర్- 136పై విజిలెన్స్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. అడిషనల్ ఏస్పీ స్వరూపరాణీ మిగతా11లో

# 'మహా' విశాఖ సుందరీకరణే ప్రథమ కర్తవ్యం

## పలు ప్రాంతాల్లో పర్యటించిన రాష్ట్ర మునిసిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్




విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

ప్రశాంతమైన విశాఖ నగరాన్ని మరింత సుందరీకరణంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర మునిసిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. శనివారం ఉదయం జోన్ 3, 4 పరిధిలోని కెజిహెచ్, కలెక్టర్ కార్యాలయం, ఆఫీషియల్ కాలనీ, జాలారిపేట, చిన్న వాల్తేరు, ఉషోదయ జంక్షన్, ఎంవీపీ కాలనీ తదితర ప్రాంతాల్లో మంత్రి ఆదిమూలపు సురేష్‌తో పాటు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ నగరంలో పారిశుధ్యం పనులను స్వయంగా పరిశీలించారు. పారిశుధ్య కార్మికులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులకు కావాల్సిన భద్రతాపరమైన యా ఫ్రాన్లు, గ్లౌజులు, మాస్కులుతో పాటు పనిముట్లు సకాలంలో అందించాలని కమిషనర్‌ను ఆదేశించారు. కెజిహెచ్ వద్ద పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. ప్రతి కార్మికుడు ఐడీ కార్డు కలిగి వుండాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని కార్మికులను ఆదేశించారు. అఫీషియల్ కాలనీలో క్లాప్ వాహనాన్ని పరిశీలించి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా 'క్లీన్ ఆంధ్రప్రదేశ్'లో భాగంగా క్లాప్ వాహనాల్ని సమకూర్చారని, వాటిని శుభ్రం ఉంచుకోవాల్సిన బాధ్యత డ్రైవర్లదేనని, పని ఆయిన వెంటనే వాహనాన్ని కడిగి శుభ్రం చేసుకోవాలని సూచించారు. క్లాప్ వాహనాల డ్రైవర్లు గత రెండు నెలల మిగతా11లో

# సీఎం వైఎస్ జగన్ పాడేరు పర్యటనకు భారీ ఏర్పాట్లు

## వర్షం పడుతున్నా చురుగ్గా ఏర్పాట్లుచేస్తున్న జిల్లా యంత్రాంగం-పాడేరు జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఆదివాసీ దినోత్సవానికి భారీ ఏర్పాట్లు:-గ్రౌండ్‌లో భారీ టెంట్ ఏర్పాటు:-వర్షంలో హెలీప్యాడ్ ఏర్పాట్లుల్లో ఆర్అండ్‌బి అధికారులు





పాడేరు,ఆగస్టు 6,ప్రభాతవార్త:

ఈనెల 9వ తేదీన పాడేరులో జరగనున్న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవానికి రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకున్నారు.అంతేకాకుండా రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాడేరు అంతర్జాతీయ ఆదివాసీదినోత్సవ వేడుకలకు రానున్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించడంతో సిఎం పర్యటనా ఏర్పాట్లు శనివారం నుంచి యుద్ధప్రాతిపధికన జరుగుతున్నాయి. అయితే పాడేరులో వర్షం కురుస్తున్నా సిఎం పర్యటనకు సంబందించిన ఏర్పాట్లు మాత్రం చురుగ్గా జరుగుతున్నాయి.పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు అనుకూలంగా ఉండటంతో మిగతా11లో



# ట్రైనీ ఐపీఎస్‌లతో సీపీ శ్రీకాంత్ భేటీ

- భారత్ దర్శిని శిక్షణ కార్యక్రమం నిమిత్తం నగరానికి రాక
- సిటీలో జరిగిన ముఖ్య కార్యక్రమాలను వివరించిన సీపీ

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

భారత్ దర్శిని శిక్షణ కార్యక్రమం నిమిత్తం శనివారం విశాఖ నగరానికి 21 మంది ట్రైనీ ఐపీఎస్ అధికారులు వచ్చారు. పోలీస్ సమావేశ మందిరంలో ట్రైనీ ఐపీఎస్‌లతో మిగతా11లో

## గ్రంథాలయంలో పరిశుభ్రత కార్యక్రమం

నక్కపల్లి, ఆగష్టు 6 ప్రభాతవార్త



రాష్ట్రగ్రంధాలయ సంచాలకుల ఆదేశాల మేరకు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఉత్త ర్వులు అనుసరించి ప్రతినెలా మొదటి శనివారం మనం మన గ్రంధాల యం పరి శుభ్రత కార్యక్రమం గ్రంధాలయ అధికారి కెజ నార్ధన్ చేపట్టారు. దీనిలో భాగంగా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయం ఆవరణలో శుభ్రపరచడం పుస్తకముల ర్యాకులు ఫ్యాన్లు, టేబుల్సు, కుర్చీలు శుభ్రపరచడం అలాగే పుస్తకాలను పాఠకులకు కావలసిన రీతిలో సరైన ప్రదేశంలో అందుబాటులో ఉంచి నట్లు జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధికమిటీ చైర్మన్ ఎ.అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ, దేవి, పాఠకులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సమరసత సేవా ఫౌండేషన్ మండల సమావేశం

పాయకరావుపేట, ఆగష్టు 6 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీపాండురంగ దేవస్థానం వద్ద సమరసతసేవా ఫౌండే షన్ మండల సమావేశం శనివారం జరిగింది. స్థానిక మండలసమావేశం నుండి ఎస్ఎస్ఎఫ్ జిల్లాపెద్దల సమక్షం లో మండల కన్వీనర్గా సూర్యమూర్తిని నియమించారు. ఈరోజు నుండి ఎస్ ఎస్ఎఫ్ మండల భాద్యత సనాతన ధర్మం కోసం నావంతు సమయాన్ని కేటాయిస్తునని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లాసహకన్వీనర్ చదరంబాబూరావు, జిల్లాధర్మప్రచారక్ నక్కాసత్యనారాయణ, సబ్డివిజన్ కన్వీనర్ నీలాపువెంకటరెడ్డి, పంపనబోయిన రమణ, డివిజన్ ధర్మప్రచారక్కట్టావీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశంకోసం జీవిద్దాం.. దేశం కోసమే మరణిద్దాం

పాయకరావుపేట రూరల్, ఆగష్టు 6 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థలనందు అజాద్కా అమృత్ మహోత్స వ్లోభాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమానికి ము ఖ్య అ తి ధి గా ఆ ర్ ఎ న్ ఎ న్ సహప్రాంతప్రచారక్ ప్రముఖ్ జనార్దన్ విచ్చేసారు. ఈ సంధర్బం గా ఆయన విద్యార్ధులతో మాట్లాడు తూ ఆంగ్లేయులు మనదేశసంపదను పకృతిని దోచుకున్నారనిభారతదేశం నుండి 45 ట్రిలియన్ డాలర్ల సొమ్ము దోచుకుని మనవిద్యావిధానాన్ని పూర్తిగామార్చేసారన్నారు. ఇప్పటికీ మనం చదువుతున్న చదువులన్నీ ఇంగ్లీషు వారు వ్రాసిన చరిత్రమాత్రమే మనదేశం కళలకు విజయం భారతదేశం రత్నగర్భ అన్నపూర్ణ అన్నారు. ప్రపంచం మొత్తం నుండి భారతదేశానికి విద్యార్ధులు చదువుకోవడానికి వచ్చేవారు. నలంద, తక్షశిలవంటి గొప్ప గొప్ప విశ్వవిద్యాలయాలు చిహ్నాలు మనం ఇప్పటికీ చూడవచ్చునని తెలిపారు. వేలసంవత్స రాలు క్రితం కట్టిన దేవాలయాల కట్టడాలు అప్పటి మనచరిత్రకు సాక్షాలుగాఇప్పటికీ నిలిచి ఉన్నట్లు చెప్పారు. అటువంటి గొప్ప చరిత్రకలిగిన భారతదేశంనందు యువత అంతా తమహృదయాల్లో దేశభక్తి పెంపొందించుకోవాలన్నారు. ఆంగ్లభాషగానేర్చుకోవాలి తప్ప ఆంగ్లే యుల సంస్కృతికి అలవాటు పడకూడదన్నారు. మనదేశాన్నిబాగుపరచి దేశసంపదను కాపాడేలా స్థానిక ఉత్పత్తులు చేనేతరంగాన్ని ప్రోత్స హించవలసిన భాద్యత మనపై ఉన్నదన్నారు. ఎందరోవీరుల త్యాగ ఫలం మననేటిస్వేచ్ఛాజీవనంఆని ఆయన విద్యార్ధులకు దేశభక్తిపెంపొందించేలా ఉపన్యశించారు. ఈ కార్యక్రమంలో విభాగ్సంఘ్చాలక్ ఎవిరెడ్డినాయుడు, ఆర్సత్యనారాయణ, స్వెసెన్డిగ్రీకళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కెవీర్రాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిఫాల్ భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు 60శాతం సబ్సిడీపై సంపూర్ణ మిశ్రమ పశుదానా

కశింకోట ఆగష్టు 6, ప్రభాతవార్త



పాడి రైతులకు 60శాతం సంపూర్ణ మిశ్రమ పశుదానా రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తు న్నట్టు కశింకోట పశు వైద్యాశా ఖాధికారి అల్ఫ్నా తెలిపారు.అసలు ధర 15 రూపాయలు 60 పైసలు, రాష్ట్ర ప్రసభుత్వం ఇచ్చే 60 శాతం సబ్సిడి వల్ల ఇక కేజి దానా రైతుకు 6 రూపాయల 50 పైసలు చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు,శుక్రవారం అచ్చెర్ల రైతు భరోసా కేంద్రం ద్వారా 18 మంది రైతులకు 5,2 టన్నులు, తీడ కేంద్రం ద్వారా 5 మంది రైతులకు 6,6, తాళ్ళపాలెం కేంద్రానికి 8 మంది రైతులకు 2.4, వెదురుపర్తి కేంద్రానికి 4 మంది రైతులకు 6,జమాదులపాలెం కుంద్రానికి 20.6 మెట్రిక్ టన్నుల పశుదానా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## మురుగుతో నిండిన ఏటిగైరంపేట..

### పరిష్కారం కోసం పరిశీలించిన అధికారులు

గొలుగొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త



ఏటిగైరంపేట గ్రామంలో మురుగునీరు తాండవం చేస్తోంది. నెలలు తరబడి ప్రవాహం లేక గ్రామం మధ్యలో మురుగు నీరు మొత్తం ఒకదగ్గరకు చేరి దుర్వాసన వెదజల్లుంది. శనివారం రెవెన్యూ, పంచాయితీరాజ్ అధికారులు సమస్య పరిశీలించారు. త్వరగా పరిష్కారం చేయకపోతే రోగులు బారిన పడకత తప్ప దని స్థానిక వైసిపి నాయు కులు భవా ణిరాజు అధికారులకు సమస్య వివరించారు. గ్రామం నుంచి ప్రవహించే మురుగునీరు మొత్తం బయటకు ప్రవహించే మదుమును పూర్తగా ఒకరు కప్పేయడంలో కాల్వలు నిండి గ్రామంలో నిలిచిపోతుంది. దీనికి తోడుగా నిత్యం కురుస్తున్న వర్షాలు తోడుగా గ్రామం చెరుగా మారుతుందని అన్నారు. తక్షణం పరిస్కారం చేయకపోతే ప్రతీ ఇంటిలో రోగాలు వ్యాప్తితప్పదన్నారు. నిల్వ ఉంటున్న మురుగునీరు బోరుబావుల్లోకి ఇంకిపోతుందని తాగునీరు కలుషితం అవుతుందని తెలిపారు. దీనిపై డిప్యూటీ తహశీల్ధార్ అనందరావు కాల్వ దిగువ రైతులతో మాట్లాడి ప్రవాహనికి తడ్డంకులు తొలగిస్తామని అన్నారు. తక్షణం కాల్వ నిర్మాణం చేపట్టేలా చర్యలకు ప్రతిపాదన చేస్తామని ఇఓపిఆర్డి రఘురాం తెలిపారు. దిగువ భూమి కల్గిన రైతులతో మాట్లాడాలని విఆర్ఓ కుమారి, కార్యదర్శి అప్పారావులను సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయుకులు కిలపర్తి పెద్దిరాజు, కోల్లు సత్యనారాయణ, కొమిర సర్పంచ్ అల్లు రాజు, స్థానిక వైసిపి నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

## రావణాపల్లి జగనన్న కాలనీలో రోడ్డు సమస్య పరిష్కారం

గొలుగొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త



రావణాపల్లి జంచాయితీలో జగనన్న కాలనీకి వెళ్ళే రోడ్డు సమస్యను డిప్యూటీ తహశీల్ధార్ ఆనందరావు పరిష్కారం చూపారు. కాలనీ స్థలాలను పరిశీలించిన ఆయన రోడ్డును తూర్పు వైపుగా ఇవ్వడాని స్థలం పరిశీలించారు. తక్షణం రోడ్డు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కాలనీలో నిర్మాణాలు వేగవంతం చేయాలని ఇందుకు తగిన అన్ని ఏర్పాట్లు సిద్దంగా ఉన్నాయని అన్నారు. ఇరు వర్గాలను పిలిచి మాట్లాడారు. ఇఓఅర్డితో మాట్లాడి రహదారి ఏర్పాటుపై చర్చించా నిర్ణయం తీసుకోన్నారు. మిగిలిన స్థలాలకు వెళ్ళే మార్గం కూడా ఏటువంటి ఆటంకం లేదని లబ్దిదారలు ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చాన్నారు. కొమిర పంచాయితీ శివారు కోదులపాలెంలో ఇంటి స్థలాలకు వెళ్ళు మార్గంను పరిశీలించి ఆగిన ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి రఘురాం, సర్పంచ్ భర్త మాజీ డైరెక్టర్ కోల్లు సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు కాలపర్తి పెద్దిరాజు, మాజీ సర్పంచ్ కోల్లు సత్యనారాయణ, కార్యదర్శి అప్పారావు, విఆర్ఓ కుమారి, అప్పారావు, కోమిర సర్పంచ్ రాజు, స్థానిక నాయుకులు, లబ్ధిదారులు పాల్గోన్నారు.

## మేజర్ పంచాయితీలో పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

గొలుగొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త



వేతనాలు కోసం పారిశుధ్య కార్మికులు చేపట్టిన అందోళన ఐదవరోజు ఎఎల్ పురంలో ర్యాలీ బిక్షాటన నిర్వహించారు. 18 నెలలుగా వేతనాలు లేక అందోళన చేపట్టిన కార్మికుల సమస్యకు ఎటువంటి పరిష్కారం లభించలేదు. రోజుకో తీరుగా తమ సమస్యలను వివరిస్తు నిరపగా విన్యూతన కార్యక్రమాలు చేస్తున్నారు. మేజర్ పంచాయితీలో ఆందోళన చేస్తునే భిక్షాటన చేస్తు తమ డిమాడ్లను వివరించారు. ప్రభుత్వ తీరుపై సిఐటాయూ నాయుకులు రాజు మాట్లాడుతూ వేతనాలు ఇవ్వలేక ప్రభుత్వం మొహం చాటేసిదని ఏద్దేవా చేశారు. కనీస వేతనాలు కూడా సకాలంలో ఇవ్వలేని దుస్థితిలో మఖ్యమంత్రి వైఎస్ జగన్మెహనరెడ్డి పాలన సాగిస్తున్నారని విమర్శి ంచారు. ఈ కార్యక్రమంలో సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ స్థానికి అధికారులు ఎంపిడిఓ, ఇఓపిఆర్డి కనీసం పలకరించిన పాపాన పోలేదన్నారు. ఇదేనా కార్మికుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో యూనియన్ నాయుకులు వై రాజు, దేవత, అర్జున్, లోవరాజు తదితరులు పాల్గోన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు లైన్సు క్లబ్ అడుగులు

గొలుగొండ అగస్టు 6, ప్రభాతవార్త



పరా వ్యవర్ణ పరిరక్షణకు ప్రతీఒక్కరు పాటుపడాలని నర్సీపట్న ం లైన్సుక్లబ్ అధ్యక్షులు రఘురాం అన్నారు. మండలంలో రావణాపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గోని మెక్కలు నాటారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. వాతావర్ణంలో వచ్చిన మార్పులను చెట్టుమాత్రమే రక్షించగలవని అన్నారు. స్థానిక సంపదకేంద్రం వద్ద మెక్కలు నాటారు. గ్రామాల్లో ఖాళీ ప్రదేశాలు, రోడులకు ఇరువైపులా, సంపద కేంద్రాల వద్ద,చెరువు గుట్లు వెంట మెక్కలు నాటాలన్నారు. ఇందుకు అందరూ చేయి చేయి కలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రావణాల్లి సర్పంచ్ కొల్లు సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి అప్పారావు, సిబ్బంది పాల్గోన్నారు.

## నేలకొరిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

చోడవరం, ఆగస్టు 6, ప్రభాతవార్త



చోడవరం మండలం గాంధీ గ్రామ పంచాయతీలో విదు యత్ ట్రాన్స్ ఫార్మర్ నెలకొరిగింది. సిటిజన్ కాలనీలో సోలాపూర్ అమ్మచెట్టు వద్ద కొత్తగా నిర్మించిన సచివాలయం పక్కన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ నిన్న కురిసిన భారీ వర్షాలకు నేలకు ఒరిగింది. ఆ సమయంలో జనసంచారం లేకపోవడంతో ఎటువంట ప్రమాదం జరగలేదు. కొత్_గా నిర్మించిన సచివాలయానికి సెప్టిక్ ట్యాంకు గొయ్యి తవ్వి నిర్మాణం చేపట్టకపోవడంతో అందులో నీరు చేరడం వల్ల ఆ పక్కనే విద్యుత్ ట్రాన్స్ ఫార మ్రర్ వుండటంతో ఈ ప్రమాదం సంభవించింది. అటువంటి ప్రమాదాలు జగరకుండా అధికారులు చొరవ తీసుకోవాలని అలాగే ఆప్రాంతమంతా డంపింగ్ యార్డులా వుందని వెంటనే సెప్టిక్ ట్యాంకు నిర్మాణం చేపట్టాలని ప్రజల కోరుతున్నారు.

## చోడవరం శాఖా గ్రంథాలయంలో క్లీన్ అండ్ గ్రీన్

చోడవరం, ఆగస్టు 6, ప్రభాతవార్త



చోడవరం శాఖ గ్రంథాలయంలో లీనని గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ ప్రాంగణంలో వున్న మొక్కలను తొలగించి ప్రాంగణం అంతా శుభ్రం చేయించారు. వర్షాలు ఎక్కువగా పడటంతో పాఠశాలకు ఇబ్బంది లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేశారు. అలాగే రాక్లను శుభ్రపరిచి పుస్తకాలను క్రమబద్దంగా సర్దించారు. వీటితోపాటు ప్రాంగణంలో వున్న బాత్రూములను శుభ్రపరిచి ప్రాంగణమంతా బ్లీచింగ్ జల్లి శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఇన్చార్జి గ్రంథాలయ అధికారిని జోగేశ్వరి గ్రేడ్ వన్ గ్రంథాలయ అధికారిణి తిరుమల కుమారి స్వీపర్ లతా పాఠకులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల్లో భాద్యత పెంచుతున్న కలెక్టర్

పరవాడ,ఆగష్టు6, ప్రభాతవార్త



అకస్మిక పర్యటనతో సచివాలయ ఉద్యోగుల్లో ఉద్యోగ భాద్యతలు పెంచుతున్నారు అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ . జిల్లాలో గ్రామ సచివాలయాల్లో తనిఖీలతో సచివాలయ ఉద్యోగులు మరింత భాద్యతగా పనిచేయించె విధంగా కలెక్టర్ రవి సుభాష్ పనిచేస్తున్నారు. కలెక్టర్ ఇటీవల కాలంలో పరవాడ మండలంలో 2 సార్లు గ్రామ సచివాలయాలను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయాల్లో అమలు జరుగతున్న ప్రతి కార్యక్రమాలపై సచివాలయ సిబ్బంది నుండి వివరాలు అడిగి తెల్సు కుంటున్నారు.ప్రజలకు ఈ సర్వీసులు అందిస్తున్న తీరును కూడా తనిఖీ చేసి అక్కడకు దగ్గరలో ఉన్న ప్రజల నుండి సచివాలయాల పనితీరుపై వివరాలు అడుగుతున్నారు.శుక్రవార ం కలెక్టర్ రవి సుభాష్ పరవాడ2, రావాడ, భరిణికం గ్రామ సచివాలయాలను తనిఖీ చేయగా సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేసారు.గ్రామాల్లో సమస్యలపై ప్రజలతో మాట్లాడారు. మండల స్థాయి అధికారులకు అక్కడిక్కడే ప్రజా సమస్యలపై స్పందించాలంటు సూచించారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో ఎండిఓ హేమసుందరరావు, ఎంఇఓ సునీత, మండల ఎఇ రామారావు,పంచాయితీ కార్యదర్శులు అచ్యుతరావు, అనురాధ, జానకేశ్వరబాబు తదితరులు పాల్గొన్నారు.

## చీటీల పేరుతో మోసం- పోలీసులకు ఫిర్యాదు

పరవాడ,ఆగష్టు6, ప్రభాతవార్త

అనధికారికంగా చీటీలు కట్టవద్దని పోలీసులు హెచ్చరిస్తున్న వినకుండా చీటీలు కట్టెవారిని ప్రోత్స హించి వారికి నెలనెల చీటీల రూపంలో సొమ్ములు చెల్లించడం ఆనక వారు కట్టిన నగదు ఇవ్వకుండా తప్పించుకుంటే పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడం పరిపాటిగా మారిపోయింది.ఇదే రీతిన స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గల దేశపాత్రునివానిపాలెం లో ఉంటున్న అప్పలబత్తుల కుమారి మరికొందరు అదే గ్రామంలో ఉంటున్న కసిరెడ్డి ఉమా అనే ఆమెకు గత4 సంవత్సరాలుగా వరలక్ష్మి చీటీలు కట్టగా సమయం వచ్చె సరికి అక్కడ ఇళ్లు కాలీ చేసి వెళ్లిపోయిందని అంటు తమకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించారు.దీనిపై సిఐ ఈశ్వరరావు ఆద్వర్యంలో కేసు నమెదు చేసి పరారైన ఉమా కోసం గాలిస్తున్నారు. కాగా గుర్తింపు లేనివారి దగ్గర అనధికార చీటీలు కట్టరాదని తామెంతగా ప్రచారం చేసిన కొందరు తీరు మార్చుకోవడం లేదని పోలీసులు అంటున్నారు.

## యునైటెడ్ ప్యానల్ విజయానికి అందరూ కృషి చేయాలి

పెదగంట్యాడ,ఆగస్టు6,ప్రభాతవార్త




ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ ఎన్నికల్లో యునైటెడ్ ప్యానల్ విజయానికి అందరూ కృషి చేయాలని ఎస్సీ,ఎస్టీ నాయకులు కోరారు.శనివారం స్టీల్క్లబ్ హాల్ నందు మాల, మాదిగ స్టీల్ప్లాంట్ ఉద్యోగుల ముఖ్యనా యకుల సమావేశంలో నాయకులు మాట్లాడు తూ ఈనెల 20వతేదీన జరగనున్న ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ ఎన్నికల్లో బలమైన మాదిగ, మాల ఎస్టి గ్రూపులు కలిసి ఎస్టీలో ఉన్న అన్ని వర్గాలతో కలిసి ఎన్నికలకు సిద్ధం కావాల న్నారు.యునైటెడ్ ప్యానల్ విజయానికి అన్ని గ్రూపుల ఉద్యోగులు కష్టపడి పనిచేయాలన్నారు.సోమవారం ఎస్టీలో ఉన్న అన్ని గ్రూపులతో మాట్లాడి యునైటెడ్ ప్యానల్కు స్టీల్ప్లాంట్ పనిచేసే కార్మికులు ఎన్నికల విజయానికి కృషి చేయాలని కోరారు.స్టీల్ప్లాంట్ ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్పై కోర్టులో కేసు వేసిన నాయకులకు సరైనా గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో ములకలపల్లి అన్వేష్,పెద్దిరాజు చిలకకుమార్,రమణారావు,మార్దుపూడి పరదేశి,పైడిరాజు,గంట్యాడ గురుమూర్తి,ఫణికుమార్,చిట్టిబాబు, దానయ్య,సుదర్శన్,రాజు,సంపూర్ణం తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అక్షరధామంను సందర్శించిన కెఎన్ఆర్

గాజువాక, ఆగష్టు6, ప్రభాతవార్త.



న్యూఢిల్లీలో అక్షరదామం శ్రీ స్వామి నారాయణ ఆలయంను గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు శనివారం సందర్శించారు. ఈ సంద ర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ అక్షర ధా మం భారతీయ సంస్కృతిని శిల్పిశైలిని ఆధ్యాత్మికతను ప్రతిబింబి స్తుందని ఈ ఆలయ సముదాయాన్ని 5సంవత్స రాల పాటు నిర్మించారని పూర్తిగా పాలరాతి కట్టడమైన అక్షరధామం ఢిల్లీ వెళ్లిన ప్రతీ ఒక్కరూ సందర్శించాల్సి న వాటిలో ముఖ్యమైన ధార్మిక స్థలమని అన్నారు. కెఎన్ఆర్తో పాటూ నాయకులు దాడి నూకరాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకమా చరిత్రను చూసి నేర్చుకోండి





గాజువాక, ఆగష్టు6, ప్రభాతవార్త.

ఎంపీ గోరంట్ల మాదవ్ను వెంటనే సస్పెండ్ చేయాలని శనివారం నగరంలో తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి గోరంట్ల దిష్టిబొమ్మను దగ్దం చేశారు. పోలీసులు అడ్డుకొని నిరసన చేసిన వారిని త్రీటౌన్ పోలీస్ స్టేషన్కు అసభ్యంగా ప్రవర్తించిన అంబటి రాంబాబు, అవంతి శ్రీనివాస్లపై ఆనాడు చర్యలు తీసుకొని ఉంటే నేడు గోరంట్ల మాదవ్ అనే మరో నాయకుడి వలన యావత్ సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్దితి వచ్చేదా అని విశాఖ పార్లమెంటు టీడీపీ మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ది అనంతలక్ష్మి ప్రశ్నించారు. పెద్దల సభకు ఎవరిని పంపాలో కూడా జగన్రెడ్డికి తెలిదీ అంటూ విమర్శించారు. జగన్కు చిత్తశుద్ది ఉంటే గోరంట్ల మాదవ్ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండు చేశారు.

## మిందిలో గుడివాడ లతీష్ చేతుల మీదుగా కమ్యూనిటీ ఫ్రిడ్జ్ ప్రారంభం

గాజువాక, ఆగష్టు6, ప్రభాతవార్త.



జీవీఎంసీ 68వ వార్డు మింది గ్రామంలో వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ చేతుల మీదుగా కమ్యూనిటీ ఫ్రిడ్జ్ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫ్రిజ్లో మన ఇంట్లో శుభకార్యాలు ఇతర కార్యక్రమాలలో మిగిలే ఆహారాన్ని ప్యాక్ చేసి తీసుకువచ్చి పెట్టిన ఎడల ఆకలితో ఉన్న వాళ్లు తీన్ని తీసుకొని వాళ్ల ఆకలి తీర్చుకుంటారనే సంకల్పంతో ప్రారంభం చేయబడిందని చెప్పారు. దీని మెయింటినెన్స్ బాధ్యతలు, నిర్వహణ మొత్తం గుడివాడ అప్పన్న మెమోరియల్ ట్రస్ట్ ద్వారా జరుగుతుందని లతీష్ తెలిపారు. కావున ప్రజలందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వ్యాయామంతోనే ఆరోగ్యం

గాజువాక, ఆగష్టు6, ప్రభాతవార్త.



శరీరానికి వ్యాయామం చాలా అవసరమని ప్రతీ రోజు వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటామని జీవీఎంసీ 87వ వార్డు కార్పొరేటర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ అన్నారు. వడ్లపూడి నిర్వాశిత కాలనీ మీ సేవ గ్రౌండ్లో జీవీఎంసీ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ రోజూ వ్యాయామం చేయాలని, ప్రజల అవసరం ఆరోగ్యం దృష్ట్యా ఏర్పాటు చేయడం జరిగిందని వార్డు ప్రజలు, యువకులు ఈజిమ్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షులు బి.రాజన్రాజు, బి.సత్తిబాబు, కర్రి కన్నారావు, విజయరామరాజు, పి.రమణమూర్తి, సంద్రాన సూరిబాబు, అప్పలరాజు, అశోక్, దేముడు, భాగ్యలక్ష్మి, గండేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

గాజువాక, ఆగష్టు6, ప్రభాతవార్త.



అమరావతిపార్కులో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమరావతి కార్యవర్గ ప్రతినిధులు మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణను కూడా బాధ్యతగా తీసుకుంటామని చెప్పారు. అనంతరం మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఆలపాటి సుబ్బారావు, లీలా శ్రీధర్, గూడెల జయరాం, ఎంఎల్కెఎన్ అచ్యుతరావు, వీరయ్య, బలివాడ సత్యారావు, బి.బాబూరావు, పైలా కృష్ణారావు, ఎం.రమేష్నాయుడు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్కు సత్కారం

గాజువాక, ఆగష్టు6, ప్రభాతవార్త.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్గా సీతారా మరాజు సుధాకర్ను నియమించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయనను రాష్ట్ర మహిళ వైసీపీ కార్యదర్శి గంగులూరి రోజారాణి, విశాఖ నగర వైసీపీ ప్రధాన కార్యదర్శి శరగడం పత్నీరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి చెందిన ముఖ్య నాయకులకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చి అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా వారి వారి జీవన విధానాన్ని మరింత మెరుగుపరుచుకునే విధంగా కార్పొరేషన్లు పెట్టి రాష్ట్ర అభివృద్దిని మరింత ముందుకు సాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాజేశ్వరి, పాలేటి ఊర్వశి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎపి సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం



పాడేరు,ఆగస్టు 6,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కంట్రి బ్యూటరీఎం ప్లాయిస్ అసోషియేషన్ అల్లూరి జిల్లా కార్యవర్గం శుక్రవారం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ను పాడేరు జిల్లా కలెక్టర్రేట్లో మర్యాధ పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.ఈశ్వరరావు, కె.వెంకటరమణ సిపిఎస్ ఉద్యోగుల ప్రధాన సమస్యలు వివరించగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్కు ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీఎంప్లాయిస్ అసోషియేషన్ జిల్లా కార్యవర్గం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.ఈశ్వరరావు,జిల్లా ప్రధానకార్యదర్శి కుడుముల వెంకటరమణ,జిల్లా కోశాధికారి సింగోయి లోహితాషు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జర్రా కూర్మారావు,గౌరవ అధ్యక్షులు కొండపల్లి రాంబాబు,జవ్వాది తెల్లబాబు,హరీష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని తనయుడి వివాహ వేడుకలో పాల్గొన్న దేవన్‌రెడ్డి





**అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, శాసనసభాపతి తమ్మినేని సీతారాం తనయుడి వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి.



## జోరువానలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం

### 47వ వార్డు కొండవాలు ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం - పాల్గొన్న ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు



**అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు సంజీవయ్యకాలనీ సచివాలయం బేతస్ట్ చర్చ్ సంజీవయ్యకాలనీ-1, ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పాలనను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మురికివాడలు, కొండవాలు ప్రాంతాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటివరకు సచివాలయాలు ద్వారా కొండవాలు ప్రాంతాలు, మురికివాడల్లో ప్రజలకు మౌలిక వసతులు, విశిష్టమైన సేవలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కో-ఆప్షన్ సభ్యులు సేనపతి అప్పారావు, 47వ వార్డు నాయకులు వసంతల అప్పారావు, సుకుమార్, గార కృపారావు, కె విజయ్, స్వర్ణమణి, రాఘవులు, నాగరాజు, అనిల్, సురేష్, నరసింగ్, రమేష్, కనకరాజు, అనిత, శ్రీను, గురువోజి సీనియర్ నాయకులు షేక్‌బాబ్జీ, బి.గోవింద్, హరిపట్నాయక్, కె చిన్నా సునీల్, వై.సిందార్థ, పావని, నేపాల్ శ్రీను, సచివాలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ కోస్ట్ గార్డ్ ఆధ్వర్యంలో హర్‌ఘర్‌కి తిరంగా

**అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త**



76వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ 11వ నెంబర్ జట్టిలో ఇండియన్ కోస్టిగార్డు ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్స వ్‌లో భాగంగా హర్ ఘర్‌కి తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాసుపల్లి జానకీరామ్ ఆధ్వర యంలో పెద్దఎత్తున ఫిషింగ్ బోటు యజమానులు మహిళలు, మత్స్య కారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎస్ఎస్ రాణి గైడినిల్యు, కోస్ట్ గార్డ్ నౌకపై త్రివర్ణ పతాకాన్ని కమాండర్ నాయర్ ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం జాతి సమైక్యత కోసం 10వ నెంబర్ జెట్టి వరకు ర్యాలీగా తిరంగా యాత్రను జరిపి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## శృంగవరపుకోటలో వైఎస్ఆర్‌సీపీ ఆత్మీయ సమావేశం



**అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త**

విజయనగరం జిల్లా శృంగవరపు కోట నియోజకవర్గం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీ ఆత్మీయ సమావేశ కార్యక్రమం అతిధులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ చిన్న శ్రీను, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో జెడ్‌పిటిసి, ఎంపిటిసి, పలువురు సీనియర్ నాయ కులకు శాలువాతో సత్కరించి వైఎస్ఆర్ సీపీలోకి చేర్చుకోవడం జరిగింది. ఈ ఆత్మీ సమావేశంలో జిల్లా కార్యదర్శి కెవి సూర్యనారాయణ, రాష్ట్ర సెక్రటరీ రొంగలి జగన్నాధం, ఎమ్మెల్సీ ఇందుకూరి జగన్నదామ్, కోప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, పలువురు కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**పిఎంపాలెం, ఆగస్టు 6, ప్రభాతవార్త**

మధురవాడలోని శిల్పారామంలో నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు సిద్ధేంద్రయోగి నాట్యాలయం విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శింపబడునని శిల్పారామం పరిపాలనా అధికారి తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం

### తల్లిపాల వారోత్సవాల్లో కార్పొరేటర్ స్వాతిదాస్

**ఆరిలోవ, ఆగస్టు 6, ప్రభాతవార్త**



తల్లి పాలు బిడ్డకు అమృతమని, బిడ్డకు తల్లి పాలు పట్టించడంతో వ్యాధి నిరోధకశక్తి పెరగడంతో పాటు బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని 9వ వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్నం స్వాతిదాస్ అన్నారు. ఈమేరకు శనివారం సంజయ్‌గాంధీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక కార్పొరేటర్ స్వాతిదాసు హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిపాలు వాటి విశిష్టతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకవిలువలుండే ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు మొదలగు వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వై.కృష్ణవేణి, కె.రాధ, జె.విజయలక్ష్మి, పి.కనకమహాలక్ష్మి, ఎస్.విజయలక్ష్మి, సచివాలయం మహిళ పోలీసులు ఎ.ఊర్మిళ, ఎల్.హార్షిత, జె.స్వాతి తదితరులు హాజరయ్యారు.

## కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన

**అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త**



విశాఖ భీమునిపట్నం కృష్ణా కాలనీ సమీపంలో కస్తూరిభా స్కూల్ ఎదురుగా జీవీఎంసీ, సిఎస్ఆర్ వారు సుమారు ఏడు కోట్ల రూపాయల నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మాజీ మంత్రి, భీమునిపట్నం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని హంగులతో, ఆధునాతన వసతులతో భీమిలి ప్రజలకు అందు బాటులో ఉండేవిధంగా ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి అందరికి అందుబాటులోకి తీసుకురావల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నదని అందులో భాగంగానే శనివారం భీమిలి ప్రజలకు అన్ని ఆధునిక వసతులతో కూడిన ఈ కమ్యూనిటీ హల్ ఏడుకోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సగటు మనిషి జీవితం నుంచే సినిమా కథలు

### గీతంలో సినీ దర్శకుడు మున్నా

**రుషికొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త**




సగటు మనిషి నిజజీవితంలో ఎదురయ్యే సంఘటనలు నుంచి సినిమా కథలు ప్రాణం పోసుకుంటాయని అలాంటి సినిమాలకు ప్రేక్షకులు నేరుగా కనెక్ట్ అవుతున్నారని వర్ధమాన సినీ దర్శకుడు మున్నా (ప్రదీప్ ఫణి దూలిపూడి) పేర్కొన్నారు. గీతంలో ఎమ్‌సిఎ పూర్తి చేశాక పలు సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఉద్యోగాలు చేస్తూ సినీరంగంలోకి అడుగు పెట్టడానికి చేసిన ప్రయత్నాలను శనివారం స్టూడియో గీతం ఎక్స్ టర్నల్ ఎఫైర్స్ విభాగాలు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు నందినీ రెడ్డి సుకుమార్, సురేంద్రరెడ్డి వివి వినాయక్ వంటి అగ్రదర్శకులతో కలిసి పనిచేయడంతో పాటు 30రోజులలో ప్రేమించడం ఎలా అనే సినిమాకు దర్శకత్వం వహించిన మున్నా సినిమా రంగంలో వివిధ శాఖల్లో సాంకేతికంగా అవకాశాలను వివరించారు. సినిమా రచనకు భాష పైన పట్టుతో పాటు మనుషుల వేషధారణ, ప్రవర్తనలు, సంఘటనలను పరిశీలించడం అవసరమన్నారు. నిజ జీవిత సంఘటనల ప్రేరణతో తీసే సినిమాలు ప్రజలలోకి వేగంగా వెళతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

## కృష్ణ ప్రభుత్వ కళాశాలలో ఆజాది కా అమృత్ మహోత్సవం



**అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త**

స్థానిక డా.విఎస్ కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగాంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ.విజయ బాబు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మీ గ్రామాలలో తప్పకుండా జాతీయ జెండాను ఎగరవేయాలని ఈ కార్యక్రమం గురించి మీ వీధులలో ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. చా డా శాస్త్రి, జాతీయ సేవా పథకం అధికారులు, డాక్టర్ వి రత్నభారతి, డా.పి ఉమామహేశ్వరరావు, డా.వి సుధీర్, డా.టి సామ్యూల్‌డేవిడ్‌రాజ్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 15వరకునిర్వహించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను కోరారు.

## చాతి ఆసుపత్రి అభివృద్ధికై సహాయ సహకారం అందజేయండి

**అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త**



ప్రముఖ సామాజిక సేవకుడు రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత ప్రభుత్వ చాతి ఆసుపత్రి మాజీ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ వర్కింగ్ చైర్మన్ రూపాకుల రవికుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా నగర ప్రభుత్వ చాతి ఆసుపత్రి ప్రధాన వైద్య సంచాలకులు డాక్టర్ ఆర్ సునీల్‌కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చారు. పేద ప్రజలకు ఆరోగ్య అభివృద్ధి కోసం చాతి ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు ఇరువురు చర్చలు జరిపారు. ఆసుపత్రిపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిగా ఉన్న రవికుమార్ ని డా.సునీల్‌కుమార్ కోరారు. ఈ నేపథ్యంలో ఆర్ రవికుమార్ మాట్లాడుతూ విశాఖలోని రాజీకయవేత్తలు, రాజనీతజ్ఞులు దాతలను కలవడానికి పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు చాతి ఆసుపత్రి చేపట్టిన కార్యక్రమాలకు సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంఠ చాతి ఆసుపత్రి ప్రొఫెసర్ డా.ఎన్ భాస్కరరావు డా.కె రజనీకాంత్, చాతి ఆసుపత్రి ప్రతినిధి బివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతవాకలో రక్తదాన శిబిరం నేడు

**ఆరిలోవ, ఆగస్టు 6, ప్రభాతవార్త**

స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక 9వ వార్డు పరిధిలోగల హనుమంతవాకలో ఉన్న అపోలో డయాగ్నొస్టిక్ సెంటర్ వద్ద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నేస్తం అసోసియేషన్ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు ఆర్‌విఎస్ఎన్ మూర్తి, ఆరిలోవ సీ.ఐ. ఇమ్మాన్యుయేల్ రాజు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 9290337666, 9030569937కు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని అసోషియేషన్ సభ్యులు ఎల్. చిరంజీవి, కె.అప్పలరాజు, వై.గణేష్ కోరారు.

## రెయిన్‌బో హాస్పటల్స్ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో అవగాహన వాకథాన్

### తల్లిపాల ద్వారా ఎన్నో పోషకాలు శిశువుకు లభిస్తాయి

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

**ఆరిలోవ, ఆగస్టు 6, ప్రభాతవార్త**



తల్లి పాలు ప్రతి శిశువు హక్కు... ప్రతి తల్లి బాధ్యత... అనే నినాదంతో రెయిన్‌బో హాస్పటల్స్ మరియు బర్త్ రైట్ బై రెయిన్‌బో వారి ఆధ్వర్యంలో ఆర్‌కె బీచ్‌రోడ్డులో అవగాహన వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరై ఆమె చేతుల మీదుగా వాకథాన్ ప్రారంభించారు. ఆర్‌కె బీచ్ నుండి వైఎంసీఏ వరకు ప్లకార్డ్స్, పోస్టర్స్, స్లోగన్స్ ద్వారా భారీ ర్యాలీ నిర్వహించారు, అనంతరం మేయర్ మాట్లాడుతూ తల్లి పాల ద్వారా ఎన్నో పోషకాలు శిశువుకు లభిస్తాయని, తల్లి పాలు కేవలం శిశువుల మాత్రమే ఆరోగ్యంగా ఉండటం కాదు, తల్లులు సైతం ఆరోగ్యంగా ఉండగలరని, రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా కాపాడటంలో ఇది తోడ్పడుతుందన్నారు. ఒక సంవత్సరం పాటు తప్పనిసరిగా తమ తమ పిల్లలకు పాలివ్వలన్నారు. ఓ వర్కింగ్ ఉమెన్‌గా నేనైతే ప్రతి కార్యాలయంలోనూ తప్పనిసరిగా బేబీ కేర్ మరియు తల్లిపాలను అందించేందుకు ఓ గదిని ఆఫీస్‌ల్లో ఏర్పాటు చేయాల్సి ఉందని భావిస్తున్నానని తెలిపారు. అతి ముఖ్యమైన ఈ కార్యక్రమంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉందని, తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పటల్స్ యాజమన్యానికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెయిన్‌బో వైద్యులు డా॥రాగసుధ, హాస్పటల్ యూనిట్ హెడ్ అనిల్‌కుమార్, డా॥ శాశ్వత్ మొహంతి, డా॥ ఎంఎన్‌వీ పల్లవి, డా॥ ఎంవీఆర్ శైలజ, డా॥ నీహారిక అల్లు తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

**అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త**



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయానికి విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకు స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలి రవి, డైరెక్టర్లు ఆళ్ల శివగణేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీసంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు



**అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త**

ఆశీలమెట్టలో వేంచేసిన శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు శనివారం నిర్వహించారు. 21రోజులకు గాను రూ. 14,59,530/- బంగారం 11గ్రాముల 150మిల్లీ గ్రాములు, వెండి 144 గ్రాముల లభించాయని, నగదు యుఎస్ఏ డాలర్స్-52, యుఏఈ డిరామ్స్-5, వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ అయినా టిఆర్ చోళన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో శివజ్యోతి, శ్రీ వెంకటేశ్వరసేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారులుగా ఎస్ ప్రసన్నకుమారి వచ్చారు. దేవాలయ సిబ్బంది, జి గోవిందరెడ్డి, బిజీఎస్ ప్రసాద్, ఈ అప్పలరాజు, భక్తులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాల్గొన్నారు.

## విశాఖలో ట్రైనీ 21 మంది ఐపీఎస్‌లు

### నేడు అరకు ప్రాంతంలో పర్యటన




**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**

విశాఖ అరకు ప్రాంతాల్లో 21 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పర్యటించనున్నారు. హైదరాబాద్‌లోని జాతీయ సర్దార్ వల్లబాయ్ పోలీస్ ట్రైనీ ఐపీఎస్‌లు శనివారం విశాఖ నగరానికి చేరుకున్నారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్, డీసీపీ సుమిత్ సునీల్‌తో భేటీ అయ్యారు. ఆదివారం ఉదయం అరుకువెళ్లి సాయంత్రం వరకు గడపనున్నారు. విశాఖలో రాత్రి బస అనంతరం సోమవారం ఉదయం తిరిగి హైదరాబాద్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

## అత్యాచార బాధితురాలికి న్యాయం పట్ల దళిత సేన హర్షం

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



అత్యాచార బాధితురాలికి కోర్టు ద్వారా న్యాయం జరిగి నిందితులకు కఠిన శిక్ష విధించడం పట్ల దళిత సేన హర్షం వ్యక్తం చేసింది. స్థానిక కంచరపాలెం దళిత సేన కార్యలయంలో శనివారం దళిత సేన వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు మీడియాతో మాట్లాడుతూ యూపిలో 1994లో ఇద్దరి చేతిలో అత్యాచారానికి గురైన దళిత బాలికకు 27 ఏళ్ల తర్వాత కుమారుడి పోరాటంతో న్యాయం జరగడం విశేషమన్నారు. న్యాయం జరగడం ఆలస్యం కావచ్చు గాని, నిజాయితీగా పోరాడితే కచ్చితంగా న్యాయం జరుగుతుందనడానికి ఈ ఘటన ఉదాహరణ అని పేర్కొన్నారు. 12 ఏళ్ల బాలికపై అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ రజీ, మహమ్మద్ నఖీహసన్ అనే సోదరులు కలిసి ఆమెపై ఘోరానికి ఒడిగట్టారని వెల్లడించారు. అనంతరం ఆమె గర్భం దాల్చడంతో అబార్షన్ చేయించుకోవాలని లేదంటే చంపేస్తామని వారు బెదిరించారని, తనపై జరిగిన అన్యాయంపై పోలీసులకు ఆమె ఫిర్యాదు చేయలేకపోయిందన్నారు. ప్రస్తుతం ఆమె కుమారుడు వయసు 27 ఏళ్ల తల్లి దీనగాదను తెలుసుకున్న ఆ యువకుడు గత ఏడాది మార్చి 4న పోలీస్ కేసు పెట్టించి డీఎన్ఏ ద్వారా నిందితులను అరెస్టు చేయించి పోరాటం అభినందనీయమని కొనియాడారు. దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై పోరాడడానికి ఇటువంటి సంఘటనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. సిటీ కన్వీనర్ గొల్లమాల మీన, ధనాల అప్పారావు, పట్నాల ఝాన్సీ రాణి, డి. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు

## ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌తో దొంగతనాలకు చెక్



**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**

ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌తో దొంగతనాలకు చెక్ పెట్టవచ్చని క్రైమ్ ఎస్ఐ సల్మాన్ బేగ్ అన్నారు. శనివారం ఉదయం పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో సచివాలయ మహిళా పోలీసులతో ఆయన సమావేశమయ్యారు. పాత నేరస్థులు రౌడీ షీటర్లు అనుమానితులు సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసుల అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజలకు చోరీల పట్ల అవగాహన కల్పించాలన్నారు. పరిధిలో ఏవరైనా ఊళ్లకు వెళ్తే మహిళా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తద్వారా ఆ ఇంటికి లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) కెమెరాను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సదుపాయం పొందాలనుకునేవారు ముందుగా ప్లే స్టోర్‌లో యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు. ఈ యూప్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, నేరాలు జరగకుండా ముందు జాగ్రత్తగా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార ్యక్రమంలో స్థానిక సచివాలయాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**

విశాఖ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినట్టు పోలీసుల ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 35 నుంచి 45 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి రైలు కింద పడి మృతి చెంది నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. మృతుడి చేతికి స్టీలు కడియం ఉందని, చేతి వేళ్లకు స్టీలు ఉంగరాలున్నాయని అధికారులు తెలిపారు. అదేవిధంగా కుడి చెవికి కూడా స్టీల్‌రింగ్ ఉందని, నలుపు రంగు లోయర్, తెలుపు ఫుల్ హ్యాండ్ షర్ట్ ధరించి ఉన్నాడన్నారు. లంకెలపాలెం నుంచి విశాఖ రైల్వే స్టేషన్‌కు చేరుకునే బస్సు టిక్కెట్ అతడి వద్ద లభ్యమైందని స్పష్టం చేశారు. మృతుడి ఆచూకీ తెలిసిన వాళ్లు విశాఖ జీఆర్పీ సిబ్బందికి తెలియజేయాలని, కేసు దర్యాప్తు చేపట్టామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించామని, జీఆర్పీ ఎస్ఐ జి. బాలకృష్ణ(8985752107) ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## అదరగొట్టిన కిడ్స్ ఫాషన్ రన్ వే వైల్డ్ కార్డు ఆడిషన్

### విశాఖ టూరిజంను పెంచే మరో బ్రాండ్ : వీరుమామ

**గాజువాక, ఆగస్టు 6, ప్రభాతవార్త**

విశాక చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో జరుగుతున్న కిడ్స్ రన్ వే షోకి సంబంధించి చివరి వైల్డ్ కార్డు ఆడిషన్సుకు మంచి స్పందన లభించిందని ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ తెలిపారు. ఈవెంట్‌కు సంబంధించిన చివరి ఆడిషన్స్‌లో పిల్లలు తమ క్యాట్ వాక్‌తో అలకరించారని ఇక చివరి ఆ మెగా ఫైనల్ ఈవెంట్ ఆగస్టు 28న విశాఖలో జరుగుతుందని విజేతలతో క్యాలెండరు, మ్యూజిక్ ఆల్బం చేస్తామని తెలిపారు.

## తల్లిపాల ఆరోగ్యంపై గీతం ఫ్లాష్ మాబ్

**రుషికొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త**



తల్లి పాల సంస్కృతిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరుతూ గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాల గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు శనివారం స్థానిక ఆర్‌కెబీచ్ వద్ద ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. తల్లిపాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని పాలు ఇవ్వడం వల్ల బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యానికి మంచిదని జిమ్‌సర్ చిన్నపిల్లల వైద్య విభాగం నిపుణులు డా.వైవి హరిశ్చంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ త్రినాధ్, నర్సింగ్ కళాశాల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి.మాలతి, టి.రత్న పాల్గొన్నారు. ఫ్లాష్‌మాల్‌లో పెద్దసంఖ్యలో వైద్య విద్యార్థులు, గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినులు పోషకాహార లోపం తప్పిద్దాం- తల్లిపాలు ఇప్పిద్దాం, డబ్బాపాలు వద్దు - తల్లిపాలు ముద్దు, చనుబాల పోషణ ఆరోగ్యానికి రక్షణ అనే నినాదాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

## చంటిపిల్లలకు తల్లిపాలు అమృత శ్రేష్టం

### పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

**పాడేరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**



చంటిపిల్లలకు తల్లిపాలు అమృత శ్రేష్టమైనవని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం ఐటిడిఏ సమావేశ మందిరంలో తల్లిపాల ఆవశ్యకతపై నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడతాయ న్నారు. ఐసిడిఎస్ క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది తల్లిపాల ఆవశ్యకతపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గుడ్లు, పాలు, ఇతర సరుకులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూఢ నమ్మకాలను విడనాడి అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పోషకాహారాన్ని వినియోగించుకోవాలన్నారు. పోషకాహారం తీసుకుంటే పిల్లలకు సరిపడా పాలు ఉత్పత్తి అవుతాయన్నారు. గర్భవతులు, బాలింతల సమస్యలను అంగన్వాడీ కేంద్రాల్లో చర్చించుకుని పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ తల్లి ముర్రుపాలు బిడ్డకు అమృత తుల్యమని అన్నారు. బిడ్డకు అది మొదటి టీకా వంటిదని పేర్కొన్నారు. తల్లిపాలు బిడ్డకు పట్టడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లులు పాలు పట్టే విధానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. తల్లి పడుకుని లేదా నిద్రపోతూ చిన్నపిల్లలకు పాలు పట్టడం వలన పిల్లలు ఎక్కువ పాలు తాగడం వలన ప్రమాదాల బారిన పడతారని అన్నారు. నిర్దిష్టమైన పద్ధతిలో తల్లి బిడ్డకు పాలు తాగించాల న్నారు. గర్భవతులు ఆసుపత్రిలోనే ప్రసవించాలని సూచించారు. ప్రసవ సమయానికి ముందుగానే బర్త్ వెయిట్ హాలుకు చేరుకుని సుఖప్రసవం పొందాలన్నారు. అనంతరం పలువురు గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వి.అభిషేక్, ఎడిఎంహెచ్ఓ డా.కె.లీలా ప్రసాద్, ఆర్‌జెడి చిన్మయిదేవి, ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి, సిడిపి ఓ ఝాన్సీరాణి, సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## డొంకాడలో పొలంబడి కార్యక్రమం

**నర్సీపట్నం, ఆగస్టు 6 ప్రభాతవార్త**



డొంకాడ అగ్రహారం గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. వరినారు చివర్లు తుంచి నాట్లు వేస్తే కాండం తొలుచు పురుగు గుడ్లు నాశనమవుతాయని ఏవో శైలజ తెలిపారు. వరినాట్లు వరుస క్రమంలో వేస్తే దిగుబడుతు పెంచుకోవచ్చని ఈ సందర్భంగా ఆమె అన్నారు. రెతులందరికీ ఒక సమావేశం ఏర్పాటు చేసి పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందేందుకు ఈ నెల 10వ తేదీ వరకు ఈ కేవైసీ చేయించుకోవచ్చని ఏవో శైలజ శనివారం తెలిపారు. రూ.6 వేలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు.

## రైతు భరోసా కేంద్రం సిబ్బందికి పొలంబడి శిక్షణ

**ఎస్.రాయవరం. ఆగస్టు 6 ప్రభాతవార్త**



మండలంలోని లింగరాజుపాలెం రైతుభరోసా కేంద్రం పరిధిలో క్రివానిపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్ర సహాయకులకు పొలంబడి కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి సౌజన్య తెలిపారు. శనివారం ఉదయం ఆర్‌బికె పరిధిలోని క్రివానిపాలెం గ్రామంలో ఖరీఫ్ పంట కాలంలో వరిపంటకు గాను 11 పొలంబడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పంట దమ్ములో వాడవలసిన ఎరువుల యాజమాన్యానికి తెలియజేశారు. దమ్ములో తప్పని సరిగా భాస్వరం ఎరువుల వినియోగం ప్రాముఖ్యత తెలియజేశారు. నారు మడిలో తీసుకోవలసిన యాజమాన్య పద్దతులను తెలియజేశారు. ఆకు మడి ఊడ్చుటకు ముందు ఎకరానికి 8 కిలోల కార్తప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు జల్లుకోవాలని, దీని వలన కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గించవచ్చని తెలిపారు. వరి ఆకు నాటే ముందు వరి ఆకు కొనలు త్రుంచి నాట్లు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సౌజన్య, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, క్రివానిపాలెం సర్పంచ్ పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం





**ఎస్.రాయవరం. ఆగస్టు 6 ప్రభాతవార్త**

పాయకరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు గొల్ల బాబురావు మండలంలోని ఉప్పరాపల్లి సచివాలయ పరిధిలో గల వెంకటాపురం గ్రామాన్ని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుంటూ, వారి వినతులను స్వీకరించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలుపై స్థానికులను అడిగారు. ఇటువంటి సంక్షేమం అభివృద్ధి ముందెన్నడు లేదని మహానేత రాజశేఖర్ రెడ్డి అందించిన సుపరిపాలనే ధ్యేయంగా రాజన్న ఆశయాలకు వారధిగా జగనన్న పరిపాలన సాగుతుందని ఆయన తెలిపారు. కాబట్టి ఇటువంటి నాయకునికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని వారి దీవెనలతో మరలా అధికారం చేజిక్కించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారులకు, నాయకులకు తెలపాలని, సమస్య పరిష్కారం కోసం ప్రజలకు తను ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**యలమంచిలి, ఆగస్టు 6 ప్రభాతవార్త**



పుట్టిన పసిబిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని మున్సిపల్ చైర్ పర్సన్ రామాకుమారి అన్నారు. యలమంచిలి మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం తల్లిపాల వారోత్సవాలలో మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ గర్భిణులు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కౌన్సిలర్లకు ఆటల పోటీలు



**యలమంచిలి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో శనివారం మహిళా కౌన్సిలర్లకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కౌన్సిలర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి కమిషనర్ కృష్ణవేణి మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డివైడర్ పైకి దూసుకెళ్లిన కారు తృటిలో తప్పిన ప్రమాదం

**నక్కపల్లి, ఆగస్టు 5 ప్రభాత వార్త**



నక్కపల్లి జాతీయ రహదారిపై ఒక కారు డివైడర్ పైకి దూసుకు వెళ్ళింది. సామర్లకోట నుండి విశాఖపట్నం వెళుతున్న కారు నక్కపల్లి జంక్షన్ వద్దకు వచ్చేసరికి లారీని తప్పించబోయి ఒక్కసారిగా డివైడర్ మీదకు దూసుకుపోయింది. ఆ సమయంలో రోడ్డు పైన ఎవరూ లేకపోవడం దూసుకు వెళ్లిన కారు మధ్యలో ఇనుప రాడ్లు అడ్డు రావడంతో కారు నిలిచిపోయింది. ఈ విషయం గమనించిన స్థానిక పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను సరి చేశారు. కారులో ఉన్న యజమాని సుధీర్‌కు ప్రమాదం తప్పింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యోగుల ర్యాలీ

**నక్కపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త**



హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పట్నంలో ర్యాలీ నిర్వహించారు. శనివారం ఎండిఓ దెందుకూరి సీతారామ రాజు తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రిల ఆధ్వర్యంలో ఈ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డ్వాక్రా మహిళలతో కలిసి హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీలు నీరజ తాతాచార్యులు వెలుగు ఏపిఎం ఎన్ ఆర్జిఎస్ ఏపీవో ఈశ్వరరావు వీఆర్వోలు రాజబాబు అనిల్ పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు పివిపి రాజశేఖర్ ఈవోపీఆర్డి వెంకటనారాయణ పలువురు ఉద్యోగులు ఉన్నారు.

## విజయవంతంగా గడపగడపకు మన ప్రభుత్వం

**యలమంచిలి, ఆగస్టు 6 ప్రభాతవార్త**



యలమంచిలి నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని ఎమ్మెల్యే రమణ మూర్తి రాజు తెలిపారు. యలమంచిలి మండలం లైను కొత్తూరు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ఎంత లబ్ది చేకూర్చామనేది వివరిస్తూ ముందుకు సాగారు. ఎమ్మెల్యే మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొని గడపగడపకు వెళ్లి స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించారు. ప్రధానంగా కాలువల సమస్య ఎక్కువగా ఉండడంతో అధికారులను తక్షణమే కాలువల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవింద్ సర్పంచ్ త్రినాథ్ యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు యలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షుడు దొర ఎంపీడీవో, ప్రభుత్వ అధికారులు వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 17 వరకు ప్రతి ఇంటిపైనా జాతీయ జెండా ఎగురవేయాలి

**అరకులోయ, ఆగస్టు 6, ప్రభాతవార్త**



ప్రజలందరూ ఈనెల 17వ తేదీ వరకు ప్రతి ఇంటిపైనా జాతీయ జెండా ఎగుర వేయాలని, దానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈఓ రాజకుమార్, ఎంపిటీసీ దురియా ఆనంద్ కుమార్ కోరారు. శనివారం ఈఓ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ దురియా ఆనంద్ కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు అరకులోయలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ ఈవో రాజ్ కుమార్, ఎంపిటిసి దురియా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతి ఇంటిపైనా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జాతీయతను నింపాలని పిలుపునిచ్చారు. ఈనెల 17వ తేదీ వరకూ ప్రతి ఇంటిపైనా, దుకాణంపైనా, భవనాలపైనా, ప్రభుత్వ కార్యాలయాల పైనా జాతీయ జెండాను ఎగరవేయాలని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాల డీపీల్లో కూడా జాతీయ జెండా ఉండేలా చూసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దేశభక్తి, వక్తృత్వంపై పోటీలు



**అరకులోయ ఆగస్టు 6 ప్రభాతవార్త**

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలల జాతీయ సేవా పథకం యూనిట్ 1, యూనిట్ 2 ఆధ్వర్యంలో శనివారం దేశభక్తి, వక్తృత్వంపై శనివారం పోటీలు జరిగాయి. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.కే.భరత్ కుమార్, సిహెచ్ రామకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పోటీల్లో సీనియర్ అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, పి.సుందరిరాణి, జె.వి.ఆర్.ప్రసాద్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ల పీవోలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మిలు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ల పీవోలుగా ఇటువంటి దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ నాగేశ్వరరావు, ఎస్ అప్పారావు, వి.కామేశ్వరరావు, జి.సంధ్య, అన్నపూర్ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నడిమివలసలో ఘనంగా ఆదివాసి అంతర్జాతీయ దినోత్సవం

**అరకులోయ ఆగస్టు 6, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకులోయ మండలం, శిరగాం పంచాయతీ, నడిమి వలస గ్రామంలో శనివారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల నాయకుడు కే.రామారావు మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పరిరక్షణ కొరకు గిరిజన ప్రాంతంలో అనేక పోరాటాలు నిర్వహించి, అడవి మీద హక్కు, గిరిజనులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, సంతల్లో మోసాలపై పోరాటం, అటవీ ఉత్పత్తులు జిసిసి ద్వారా కొనుగోలు చేయాలని నిరంతరం పోరాడి సాధించుకోవడం జరిగిం దన్నారు. గిరిజనుల హక్కులు, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, నిరంతరం ఆదివాసి ప్రజలు తరపున గిరిజన సంఘం పోరాటం నిర్వహిస్తూ, గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. 75 సంవత్సరాల భారతదేశంలో నాటి నుండి నేటివరకు పరిపాలించిన బిజెపి, కాంగ్రెస్ టిడిపి, వైసిపి వంటి ప్రభుత్వాలు విధానాల వలన గిరిజన హక్కులు చట్టాలు నిర్వీర్యం చేయబడుతున్నాయన్నారు. పాలసీతో ఆదివాసీలకు అడవి మీద హక్కు లేకుండా నూతన అటవీ పాలసీ విధానం అనేక కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. విద్యా వ్యాపారం చేస్తూ పేదవాడికి చదువు నుండి దూరం చేస్తుందని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు వలన గిరిజన ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందన్నారు. నేటి వరకు రహదారి సౌకర్యం లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీరు లేక నిత్యం అనారోగ్యంతో గ్రామాల్లో ఆశలు పడుతున్నట్లు తెలిపారు. వైద్యం సకాలంలో అందక మరణాలు పెరుగుతున్నాయని తెలియజేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆదివాసి గిరిజనం ఐక్య పోరాటం సాధించి హక్కులన్నీ అమలు పరచుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుర్మన్న, రాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పరిశ్రమల రుణాలు మంజూరుకు బ్యాంకర్లు సహకరించాలి: కలెక్టర్

**పాడేరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**



జిల్లాలో ప్రైమ్ మినిస్టర్ ఎంపాయిమెంట్ గారెంటీ ప్రోగ్రాం కింద చిన్న పరిశ్రమలు స్థాపించి ఉపాధి పొందేవిధంగా లబ్దిదారులను ప్రోత్సహించటం జరుగుతోందని, వారి రుణాలు మంజూరుకు బ్యాంకర్లు ముందుకు వచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బ్యాంకర్లను కోరారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, వెలుగు అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల లబ్దిదారులతో వర్క్ షాప్ నిర్వహించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించామని, వారిని చైతన్య పరిచి దరఖాస్తులు సేకరించామని, దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం సబ్సిడీ కోసమే కాక నిజమైన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను గుర్తించి 70 మంది దరఖా స్తులను సంబంధిత బ్యాంకర్లకు పంపించటం జరిగిందని, వాందరికీ రుణాలు మంజూరు చేసి వెంటనే నగదు పంపిణీ చేయాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ యంత్రాంగం, బ్యాంకర్లు, లబ్దిదారుల మధ్య పరస్పర అవగాహన, సహాయ సహకారాలు ఉండాలని కలెక్టర్ హితబోధ చేశారు. జిల్లాలో ప్రతి మండ లం నుండి కనీసం ఏడుగురు లబ్దిదారులను గుర్తించి దరఖాస్తు చేయించాలని, డిఆర్డిఏ సిబ్బందిని ఈ సందర్భంగా ఆదేశించారు. సిబ్బంది గ్రామాల్లో పర్యటించి, గ్రామస్తులతో సర్పంచ్, పంచాయతి కార్యదర్శితో సమావేశమై వివరించాలని ఆదేశించారు. లబ్దిదారులకు ఆసక్తి ఉన్న రంగాలలో వారిచే ప్రాజెక్ట్ రిపోర్ట్ చేయించి రుణ దరఖాస్తు అందించే బాధ్యత తీసుకోవాలని డిఆర్డిఏ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా లబ్దిదారులు కేవలం సబ్సిడీ కోసమే కాకుండా గ్రామ అవసరాలను గుర్తించిఅందుకు అనుగుణంగా చిన్న పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని, జిల్లా యంత్రాంగం మద్దతుగా నిలుస్తుందని సూచించారు. జిల్లాలో శత శాతం బ్యాంకు లింకేజి కల్పించి శత శాతం గ్రూపులకు లబ్ది చేకూర్చాలని ఆదేశించారు. భారతీయ స్టేట్ బ్యాంకుకు 28, గ్రామీణ వికాస్ బ్యాం కుకు 16, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియాకు 17, బ్యాంకు ఆఫ్ బరోడా కు 04, యుకో బ్యాం కుకు 03, బ్యాంకు అఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకులకు ఒక్కొక్కటి చొప్పున టైలరింగ్, టెంట్ హౌస్, బైక్ మెకానిజం, ఫ్లై-యాష్ బ్రిక్స్, జిరాక్స్, వుడ్ ఫర్నిచర్, పసుపు, కారం మిల్లు, హొటల్, మినీ రైస్‌మిల్, వెల్డింగ్, తదితర పరిశ్రమలు ఏర్పాటుకు 70 దరఖాస్తులు రాగా ఆయా దరఖాస్తులను జిల్లా కలెక్టర్, జిల్లా లీడ్ మేనేజర్, స్మాల్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంకు మేనేజర్‌లు బ్యాంకర్లతో చర్చించి వారి అనుమానాలు నివృతి చేయటం ద్వారా రుణాలు మంజూరుకు మార్గం సుగమం చేశారు. అత్యధిక రుణాలు మంజూరు చేసిన వారిని అభినందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సూరజ్ గనొరె, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి.మురళి, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎన్ రవితేజ, చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు, పలువురు బ్యాంకు మేనేజర్లు, డిఆర్డిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

**కోటవురట్ల(నర్సీపట్నం), ఆగస్టు 6, ప్రభాతవార్త**



యండపల్లి నుండి రామచంద్రపురం వరకు 4 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు శనివారం యండపల్లిలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యండపల్లి నుండి రామచంద్రపురం వరకు 14 కి.మీ. రోడ్డు విస్తరణ పనులు చేయడం జరుగతుందని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. అనంతరం తల్లి పాల వారోత్సవాల ర్యాలీలో పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దత్తుడు బాబు, జడ్పీటిసి సిద్దాబత్తుల ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే బాబూరావు

**నక్కపల్లి/ నర్సీపట్నం, ఆగస్టు 6 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడి ఎమ్మెల్యే గొల్లబాబూరావు మానవత్వాన్ని చాటుకున్నారు. పాయ కరావుపేట ఎమ్మెల్యే, ఎస్సీ, ఎస్టీ లెజిస్లేటివ్ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు కోటవురట్ల మండలంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి తన క్యాంపు కార్యాలయానికి వస్తుండగా బైక్‌పై వెళుతున్న ఇరువురు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వెంటనే ఎమ్మెల్యే బాబూరావు, తన అనుచరులు వారిని లేపి, హుటాహుటిన కోట వురట్ల



30 పడకల ఆసుపత్రిని ఎస్ఐ నారాయణరావు వాహనంలో ఎక్కించి ధైర్యం అందించేటట్టు సకాలంలో స్పందించడం వల్ల కుటుంబ సభ్యులు సంతోషించారు. ఆ సమయంలో ఎమ్మె ల్యే రావటం మా అదృష్టమని గాయ పడిన వారు ఆనందం వ్యక్తం చేశారు.





**గడపగడప కార్యక్రమంలో భాగంగా శనివారం ఎస్.రాయవరం మండలం ఉప్పరపల్లిలో జరిగిన ఇంటింటికి కార్యక్రమం ద్వారా మహిళలు ఎమ్మెల్యే గొల్ల బాబురావు నుదుటున తిలకం దిద్ది ఆహ్వానిస్తున్న దృశ్యం. ఆ సమయంలో ఎదురుపడిన వృద్ధులను చూసి చలించిపోయారు. అనంతరం వారి కష్టాలను, బాధలను అడిగి తెలుసుకుని అధికారులను వెంటనే వారి సమస్యలు పరిష్కరించమని ఆదేశించారు. (ప్రభాతవార్త , ఎస్.రాయవరం)**

# 'మహా' విశాఖ సుందరీకరణే ప్రథమ కర్తవ్యం

7వ పేజీ తరువాయి

నుంచి జీతాలు రాలేదని తెలియపరచగా వెంటనే విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్ణయించిన సమయానికి వాహనం ఆ ప్రాంతంలో ఉండి చెత్త కలెక్షన్ చేయాలని ఆదేశించారు. అక్కడ ఉన్న కంపోస్టు మిషన్‌ను పరిశీలించి గెడ్డలో చెత్త తీసే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. కాలనీలో రోడ్లపై అక్కడక్కడ గుంతలు ఉండటం గమనించి వాటికి వెంటనే మరమ్మతులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చిన్న వాల్తేర్ గెడ్డ పక్కన పశువులు ఉండడం గమనించి, చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆ పశువులను వెంటనే తరలించాలని, పశువుల యజమానులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని ఆదేశించారు. ఉషోదయ జంక్షన్‌లో భూగర్భ మురుగు నీటి రోబోను పరిశీలించారు. చుట్టుపక్కల ఉన్న హోటల్స్‌ను పరిశీలించి తిని పడవేసి వ్యర్థాలను డస్ట్‌బిన్లలో వేయాలని నగరం సుందరంగా ఉంచే బాధ్యత మీకు కూడా వుందన్నారు. తిన్న ఆహార పదార్థాలు, ప్లేట్లు దుర్వాసన రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉషోదయ జంక్షన్ ప్రాంతంలో నివసిస్తున్న ఒంటరి మహిళకు పింఛను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరం సుందరీకరణలో భాగంగా వార్డు డెవలప్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేయాలని హార్టికల్చర్ డీడీ దామోదర్‌ను ఆదేశించారు. నగరంలో అక్రమ నిర్మాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం మేయర్ నగరంలోని పలు ప్రధాన సమస్యలను మంత్రి సురేష్ దృష్టికి తీసుకొనివచ్చారు. ఈ పర్యటనలో జీవీఎంసీ అదనపు కమిషనర్ యాదగిరి శ్రీనివాసరావు, సీఈ రవికృష్ణరాజు, సీసీపీ సురేష్, హార్టికల్చర్ డీడీ దామోదర్, సీఎంహెచ్ఓ డాక్టర్ కెఎస్ఎల్‌జి శాస్త్రి, ఎస్ఇలు, ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంజూరు చేయించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

## ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థుల తల్లిదండ్రులు



పాడేరు, ఆగస్టు 6, ప్రభాతవార్త


వైసిపి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పాడేరు నియోజకవర్గంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో విజయ వంతంగా సాగుతుంది. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పాడేరు నియోజవర్గ పరిధిలో ఉన్న పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జికెవీధి, కొయ్యూరు మండలాల్లో మారుమూల గిరిజనగ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా విస్తృతంగా పర్యటిస్తూ ఆయా గ్రామాల్లో నెలకొని ఉన్న గ్రామ సమస్యలు, అలాగే అర్హత కలిగి ఉండి ఫించన్లు, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ పథకాలు అందకుండా ఉన్న లబ్దిదారులను గుర్తించి వెంటనే వారికి ప్రభుత్వ పథకాలు అందేలా సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే పరిష్కారం అయ్యేలా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తనదైన శైలిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముందుకు తీసుకువెళుతూ విజయవంతంగా నిర్వహి



స్తున్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కారమే దిశగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నా యాలేదా అనే దానిపైఆరా తీస్తూ ఒక వేళఉండి అందక పోతే వెంటనే అందేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో రోడ్డులుక పోతే రోడ్డు మంజసూరు చేయించడం త్రాగునీటి సమస్య ఉంటే తాగునీటి సమస్య పరిష్కారానికి ఇలాగ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటుకు ఎమ్మెల్యే భ్యాలక్ష్మి చొరవతీసుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గత నెల 20వ తేదీన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కుంబిడిసింగి పంచాయితీ వెన్నెల గ్రామంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వెన్నెల గ్రామంలో ఒక చిన్నషెడ్‌లో గిరిజనసంక్షేమశాఖ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గిరిజన విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్న విషయాన్ని గమనించి ఎమ్మెల్యే ఆ షెడ్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. అంతేకాండా మధ్యాహ్నం భోజనం కూడా పాఠశాల బయటే కూర్చోని భోజనం చేయాల్సిన పరిస్థితి అక్కడ నెలకొని ఉండటాన్ని గుర్తించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో స్పందించారు. షెడ్‌లో పాఠశాల ఏమిటంటూ విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుడుని ఎమ్మెల్యే ప్రశ్నించగా హూదూద్ తుఫాన్‌లో పాఠశాల భవనం పడిపోయిందని అప్పటి నుంచి చిన్నషెడ్ నిర్మాణం చేసుకొని ఈ షెడ్‌లో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నట్టు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వెన్నెల ప్రాథమిక పాఠశాలకు భవనం లేకపోవడంతో చిన్నషెడ్‌లో విద్యాభ్యాసం చేస్తున్న విషయాన్ని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి వెన్నెల ప్రాథమిక పాఠశాలకు భవనం మంజూరు చేయాలని ఎంత వీలైతే అంత తొందరగా స్కూల్ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఐటిడిఎ పిఒను కోరారు. దీంతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అభ్యర్థన మేరకు వెన్నెల పాఠశాల భవననిర్మాణానికి రూ/-12 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ సంబంధిత భవనం నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. త్వరలో ఈ భవననిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దృష్టికి వెళ్లిన సమస్యను 14రోజుల వ్యవధిలో పరిష్కారానికి కృషి చేసారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దృష్టికి వెళ్లడంతో నిధులు మంజూరుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టి కృషిచేయడంతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి వెన్నెల గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

# గాన గంధర్వుల గీతాలు అజరామరం

అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త



ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఎస్పీ బాలు సంగీత సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ద్వారకానగర్ విశాఖ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అద్యంతం అలరించాయి. కెఎస్ ప్రకాష్, భాగ్యలక్ష్మీ, పాడిన మురిపించే అందాలే...రమేష్ పట్నాయక్, ఎం.రమణి పాడిన కురిసేను విరుజల్లులే బొమ్మిడి సత్యనారాయణ, సీవీ రాజేశ్వరి పాడిన అబ్బో నీ రేగు పళ్ళు, మహ్మద్‌ఖాన్, శైలజ మీరాజ్ పాడిన అరె ఏమయ్యింది, ఎస్ఎస్ఎన్ రాజు స్వాతిక పాడిన నీచూపులోన, లిఖిత పాడిన విరిసినది, రమణి పాడిన గోరు వెచ్చని సూరీడమ్మా, గీతాలు ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. ఈ సందర్భంగా విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ ఘంటశాల, ఎస్పీ బాలు, సంగీత ప్రపంచంలో ధ్రువతారని అభివర్ణించారు. ఏపీ టెక్నాలజీస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ సాహిత్య విలువలను కాపాడే గాయకులు ఘంటసాల, ఎస్పీ బాలు స్మారకార్థం ఇలాంటి పాటల ద్వారా స్మరించుకోవడం సంతోషం అన్నారు. చెన్నా తిరుమలరావు సారథ్యం వహించిన కార్యక్రమంలో కళాసంస్థల ప్రతినిధి కోణతాల రాజు, ఎస్పీ బాలు సంగీత సేవా ట్రస్ట్ అధ్యక్షురాలు మధుపాడ రమణి, సీనియర్ అడ్వకేట్ ఎస్ఎస్ఎన్ రాజు, జెఎంఆర్ నెహ్రూ, ఎస్ ఫణిస్వామి, ఎమ్మెస్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్, ప్రెసిడెంట్ నియామకాలను వెల్లడించిన కాటమరాన్

అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త

సుప్రసిద్ధ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ కాటమరాన్ నేడు తమ చైర్మన్‌గా ఎం డి రంగనాథ్‌ను ఎంపిక చేసుకున్నట్లు వెల్లడించింది. గత మూడు సంవత్సరాలుగా సంస్థ అధ్యక్షులుగా కొనసాగుతున్న రాంగనాథ్, సంస్థ యొక్క పెట్టుబడులు పనితీరు పరంగా మెరుగైన ప్రదర్శన కనబరచడంలో అత్యంత కీలకమైన పాత్ర పోషించారన్నారు. కాటమరాన్ ఇప్పుడు తమ అధ్యక్షునిగా దీపక్‌పడకిని ఎన్నుకుంది. సంస్థ పెట్టుబడులు నిర్వహణ వ్యూహం ముందుకు తీసుకుపోవడంలో ఆయన కీలకపాత్ర పోషించనున్నారు. సంస్థ చైర్మన్ గా రంగనాథ్‌ను ఎన్నుకోవడం పట్ల సంస్థ వేగంగా అభివృద్ధి చెందడంలో ఆయన తోడ్పాటు అనన్య సామాన్యమని కాటమరాన్ వ్యవస్థాపకులు చైర్మన్ ఎమిరిటస్ ఎన్ ఆర్ నారాయణమూర్తి అన్నారు.

# ఎగుమతిదారులు యాభై శాతం వృద్ధి

అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త

అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రోగ్రాం ద్వారా భారతదేశంలో ఎగుమతిదారులు ప్రైమ్‌డే 2022 లో సుమారు 50శాతం వ్యాపార వృద్ధిని సాధించారు ఈ ప్రైమ్ డే కకు భారతదేశంలోని ఎగుమతిదారులకు యుఎస్, యుకే అస్ట్రేలియా, వ్యాపారప్రగతిని ఉత్తేజిస్తుండగా కొత్తగా జపాన్ అధిక వృద్ధికి గమ్యస్థానంగా మారడంతోపాటు 3రెట్లు ఎక్కువ వ్యాపార వృద్ధిని చూసింది. ఈ ఏడాది జూలై 12, 13 తేదీల్లో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన ప్రైమ్ డే కార్యక్రమంలో అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ సగటు 50శాతం మేర వ్యాపార వృద్ధిని సాధించగా, లక్షలాది మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులు ప్రపంచ వ్యాప్తంగా విక్రయమయ్యాయి. ఇటీవల కాలంలో వ్యాపారులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఒడిదుడుకుల అనంతరం ఈ షాపింగ్ కార్యక్రమం పలువురు ఎగుమతిదారులను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లేందుకు భారీ అవకాశాలను కల్పించింది. ప్రపంచ వ్యాప్తంగా భారతీయ ఇ-కామర్స్ కు ఉత్తేజాన్ని అందించింది.

# రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు

అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి తమ్మినేని సీతారాం కుమారుని వివాహానికి హాజరయ్యేందుకు శనివారం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఘన స్వాగతం పలికారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన మంత్రి అమర్‌నాథ్

అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి తమ్మినేని సీతారాం కుమారుని వివాహానికి హాజరయ్యేందుకు శనివారం వచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఘన స్వాగతం పలికారు. విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

# విశాఖ ఎయిర్‌పోర్టులో సీఎం జగన్‌కు ఘన స్వాగతం

7వపేజీ తరువాయి

శ్రీనివాసరావు, సీపీ శ్రీకాంత్, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, అదనపు పోలీసు కమిషనర్ సుమిత్ సునీల్ గరుడ్, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి అక్కడ నుంచి ప్రత్యేక హెలీకాప్టర్‌లో శ్రీకాకుళంకు బయల్దేరి వెళ్లారు. సీఎం జగన్మోహన్‌రెడ్డితో పాటు మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్ కూడా వెళ్లారు.

### హైదరాబాదుకు పయనం

శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా శనివారం విశాఖ చేరుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆ జిల్లా పర్యటన ముగించుకొని ప్రత్యేక హెలికాప్టర్‌లో తిరిగి సాయంత్రం విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అనంతరం విశాఖ నుంచి హైదరాబాదుకు సాయంత్రం 5.44 గంటలకు ప్రత్యేక విమానంలో తిరుగు పయనమయ్యారు. సీఎంకి రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారా యణ, పొట్టు సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, సీపీ శ్రీకాంత్, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ తదితరులు వీడ్కోలు పలికారు.

# 4 కోట్ల 20 లక్షలతో ఇంటింటి కొళాయి పనులు

7వ పేజీ తరువాయి

సచివాలయానికి 20 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రధాన సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకొస్తే ప్రాధాన్యతను బట్టి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఇంటింటి కొళాయిల అభివృద్ధి పనులకు 4కోట్ల 20 లక్షలతో పనులు చేపడతామని తెలిపారు. జగనన్న కాలనీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**కొత్తపల్లిలో..** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శనివారం గడప గడపకు కార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిపై కరపత్రాలు ప్రజలకు అందించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉన్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొత్తపల్లి, పేరాంటాలపాలెం, తేగాడ, బయ్యవరం కలుపుకొని కోటి 50 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దంతులూరి శ్రీధర్‌రాజు, ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోద, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు, నమ్మి మీనా, పెంటకోట జ్యోతి, జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, కొత్తపల్లి సర్పంచ్ శ్యామ్, అధికారులు తహశీల్దారు బి.సుధాకర్, మండల విస్తరణాధికారి సూరిఅప్పారావు, అటవీశాఖా అధికారులు, ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో తొలి మంకీఫాక్స్ ?

7వ పేజీ తరువాయి

గోప్యంగా చికిత్స అందిస్తున్నట్టు తెలుస్తుంది. అదే ఆసుపత్రిలో ఈ వైద్య విద్యార్థి కూడా స్టూడెంట్ కావడంతో అక్కడే చికిత్సను అందిస్తున్నట్టు తెలుస్తుంది. రోగికి ముందుగా జ్వరం రావడం, అనంతరం చర్మంపై చిన్నపాటి పొక్కులు రావడంతో స్వతహాగా విద్యార్థి కూడా వైద్య కోర్సులో ఉండటంతో అనుమానంతో వైద్యులను సంప్రదించడం, చికిత్సకు హుటాహుటిన తరలించే ఏర్పాట్లు చేసినట్టు తెలుస్తుంది. అనంతరం ఆసుపత్రి సూపరంటెండెంట్ జిల్లా వైద్యశాఖకు విషయం చేరవేయడంతో వైద్యశాఖ ఉరుకులు పరుగులతో రోగి ఉన్న ఆసుపత్రికి చేరి రోగి ఆరోగ్య పరిస్థితిని సేకరించింది. జిల్లా యంత్రాంగం కూడా వెంటనే స్పందించి తక్షణ వైద్య అవసరాలు ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. రోగి కూడా వైద్యవిద్యార్థి కావడం, అదే ఆసుపత్రిలో చికిత్స అందించడంతో పెద్దగా సమస్య ఏర్పడలేదు. దీనిపై ప్రభుత్వ వైద్యులు సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఇది మంకీఫాక్స్ కాకపోవచ్చని, మశూచి లక్షణాలు కనిపిస్తున్నట్టు అనుమానిస్తున్నారు. ఏది ఏమైన ముందస్తు చర్యలో భాగంగా జిలా వైద్యశాఖ రోగి నుంచి సేకరించిన శాంపిల్స్‌ను పూణేలో ఉన్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ విభాగానికి పంపించారు. పూర్తి సమాచారం వచ్చే వరకు రోగిని ఐసోలేషన్ గదిలోనే ఉంచి చికిత్స అందించనున్నట్టు డిఎంహెచ్ఓ తెలిపారు.

### ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలంటున్న విశాఖవాసులు

మంకీఫాక్స్ విశాఖ చేరిందన్న వార్తను సమాచార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న విశాఖవాసులు ఆందోళన చెందుతున్నారు. హైరిస్క్ ట్రాన్స్‌మిషన్ ఆఫ్ వైరస్‌గా ప్రభుత్వం గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భారత్‌లో ఈ తరహా కేసులు ఇప్పటి వరకు నాలుగు గుర్తించినట్టు తెలుస్తుంది. విశాఖ వైద్య విద్యార్థికి ఈ వ్యాధి సోకినట్టు నిర్ధారిస్తే ఇది ఐదవ కేసుగా నమోదుకానుంది. ఈ వైరస్ పోక్సీవైరిడీ కుటుంబానికి చెందినదిగా వైద్యులు చెబుతున్నారు. జంతువుల నుంచి మనుషులకు అలాగే మనుషుల నుంచి మనుషులకు కూడా ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉండటంతో ఐసోలేషన్‌లో ఉంచి రోగికి చికిత్స అందించాల్సి ఉంది. తొలి ఐదు రోజుల్లో జ్వరం, శరీర నొప్పులు, లింప్స్‌నోడ్స్ వాయిడం, ముఖంపై చిన్నపాటి పొక్కులు వచ్చే అవకాశాలున్నట్టు వైద్యులు చెబుతున్నారు.

# 21న ముంబైలో శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయ భూమి పూజ

7వపేజీ తరువాయి

వైవీ సుబ్బారెడ్డి శుక్రవారం ఆహ్వానించారు. ముందుగా దేవేంద్ర ఫడ్నవీస్ దంపతులకు శాలువ కప్పి వైవీ సుబ్బారెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దంపతులకు శ్రీవెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు కూడా పాల్గొన్నారు.

# రేషన్ డిపోపై విజిలెన్స్ దాడులు

7వపేజీ తరువాయి

నేతృత్వంలో విజిలెన్స్ సిఐ పద్మావతి బృందం జరిపిన దాడుల్లో పరిమితిని మించి పిడిఎఫ్ బియ్యం బస్తాలు, కందిపప్పు ఆయిల్ ప్యాకెట్లను గుర్తించారు. ఈమేరకు తదుపరి విచారణ నిమిత్తం సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు.

# జోరు వాన!

7వపేజీ తరువాయి

సేదతీరింది.

### లబోదిబోమన్న చిరువ్యాపారులు

ఆకస్మాత్తుగా కురిసిన వర్షంతో చిరువ్యాపారులు ఆందోళన వ్యక్తంచేశారు. ఫుట్‌పాత్ వ్యాపారులకు నష్టం చేకూరింది. వ్యాపారాలు చేసుకొనే పరిసరాలన్నీ చిత్తడయ్యాయి. దీంతో.. వ్యాపారాన్ని పక్కనపెట్టారు. రాత్రి ఏడు గంటల దాటాక చిన్నపాటి వర్షం కురిసింది. మరో రెండు రోజులు పాటు ఇదే వాతావరణం వుంటోందని నిపుణులు వివరించారు.

# చంద్రబాబుకు కనిపించే సీఎం కుర్చీ..

7వపేజీ తరువాయి

పాలైందని గుర్తుచేశారు. కేవలం 23 అసెంబ్లీ సీట్లతో కుదేలైన విషయం గుర్తుంచుకోవాలన్నారు. దీంతో పాటు, చంద్రబాబు అధికారం కోల్పోయిన మరుక్షణం నుంచి ప్రజలకు దూరమవుతూ వస్తున్నారని వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి బాధ్యతగల నిర్మాణాత్మక ప్రతిపక్షంగా నిర్వహించాల్సిన పాత్రను అటు పెదబాబు, ఇటు చినబాబు పూర్తిగా విస్మరించారని తెలిపారు. జగన్ సర్కారుపైనా, ఆయన పార్టీపైనా బురద జల్లుడు కార్యక్రమంలో వారు సంపూర్ణంగా మునిగిపోయారని మండిపడ్డారు. టీడీపీ తన పది శాతం ఓట్ల లోటును భర్తీ చేసుకోవాలంటే ప్రస్తుత ఏపీ ప్రభుత్వం తప్పులు చేయాలి లేదా తెలుగుదేశం పనితీరు అనూహ్యారీతిలో మెరుగుపడాలన్నారు. కాని ఇప్పుడు ఈ రెండూ జరగడం లేదు కాబట్టి చంద్రబాబు అండ్ కంపెనీ వచ్చే సాధారణ ఎన్నికల్లో గెలిచి రాజ్యమేలుతామన్న భ్రమల నుంచి బయటపడితే అందరికీ మంచిదని హితవు పలికారు. ఇప్పటి వైఎస్సార్‌సీపీ పాలనను క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రతిపక్షానికి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని రాజకీయ పండితులు, ఎన్నికల విశ్లేషకులకు అర్థమవుతోందని విజయసాయిరెడ్డి వివరించారు.

# ట్రైనీ ఐపీఎస్‌లతో సీపీ శ్రీకాంత్ భేటీ

7వ పేజీ తరువాయి

నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ భేటీ అయ్యారు. మొదటి రోజు శిక్షణ తరగతుల్లో భాగంగా సిటిలో జరిగిన ముఖ్య కార్యక్రమాలైన మిలాన్. ఐఎఫ్ఆర్, చందనోత్సవం గిరిప్రదక్షణ మొదలగు కార్యక్రమాలు ఎలా నిర్వహించారో సీపీ ట్రైనీ ఐపీఎస్‌లకు విపులంగా వివరించారు. అనంతనరం ట్రైనీ ఐపీఎస్‌లకు సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీకి చెందిన జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ డిసిపి సుమిత్ కుమార్, క్రైమ్ డీసీపీ గంధం నాగన్న, ఎస్.బి ఏడిసిపి ఆనందరెడ్డి, ట్రాఫిక్ ఏడిసిపి షేక్ అరిఫ్ ఉల్లా. ఎమ్ఆర్‌కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వైఎస్ జగన్ పాడేరు పర్యటనకు భారీ ఏర్పాట్లు

7వ పేజీ తరువాయి

గ్రౌండ్‌లో ఆదివాసీ దినోత్సవానికి సంబందించిన సభావేధికను, ఈ ఉత్సవాలకు హాజరయ్యేకు హాజసరయ్యే వేలాది మంది గిరిజనులకు అనుకూలంగా గ్రౌండ్ ఉండటంతో ఇక్కడ వేడుకలను నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు చేస్తున్నారు. పాడేరు కాలేజీ గ్రౌండ్‌లో సుమారు ఇరవై వేల మందికి పైగా గిరిజనులు అల్లూరి జిల్లా పాడేరు, అరకు, రంపచోడవరం నియోజక వర్గాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా గిరిజనులు హాజరయ్యే అవకాశాలు ఉండటంతో దీంతో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివాసీల పండుగగా పెద్ద ఎత్తున నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం అన్నిఏర్పాట్లు చేయడానికి నిమగ్నమైఉంది. పాడేరు జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో భారీ టెంట్‌ను శనివారం వర్షం పడుతున్నా పనులను ఆపకుండా వర్షంలోనే టెంట్‌ను ఏర్పాటు చేసారు. ఈ టెంట్ ఎంత పెద్ద వర్షం వచ్చినా ఈదురుగాలులు వీచినా చెక్కుచెదరకుండా ఉండేలా టెంట్‌ను ఏర్పాటు చేసారు. శనివారం అంతా వర్షం పడుతున్నా టెంట్ ఏర్పాట్లు పనులు చురుగ్గా జరిగాయి. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి నుంచి విశాఖపట్నం చేరుకొని అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో పాడేరు రానున్నారు. అయితే సిఎం జగన్ పాడేరు టూర్ షెడ్యూల్ అధికారికంగా ప్రభుత్వం ప్రకటించాల్సిఉంది. పాడేరులో ఈనెల 9వ తేదీన జరగనున్న అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవ వేడుకలకు రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హెలీకాప్టర్‌లో పాడేరు రానున్నారు. సిఎం హెలీకాప్టర్ దిగేందుకు వర్తానాపల్లి గ్రామ సమీపంలో ఉన్న పంట పొలాల్లో ఆర్అండ్‌బి అధికారులు హెలీకాప్టర్ దిగేందుకు వీలుగా హెలీప్యాడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అయితే వర్షం పడుతున్నా ఆర్అండ్‌బి అధికారులు హెలీప్యాడ్ నిర్మాణ ప్రదేశాన్నిజెసిబితో చదును చేసిమట్టి పోసి గ్రావెల్‌తో సదును చేస్తూ హెలీకాప్టర్ దిగేందుకు వీలుగా హెలీప్యాడ్‌ను యుద్ధప్రాతిపధికన ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే వర్షం పడుతున్నా పనులను ఆపకుండా చురుగ్గా హెలీప్యాడ్ ఏర్పాట్లు పనులు చేస్తున్నారు. హెలీప్యాడ్ ప్రదేశం నుంచి సిఎం జగన్ రోడ్డు మార్గంలోనక్కలపుట్టు జంక్షన్ మీదుగా పాడేరు జూనియర్ కాలేజీ గ్రౌండ్‌కు వాహనంలో రానున్న దృశ్యా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాల్వల్లో పేరుకు పోయిన మట్టిని, చెత్తాచెదారాన్ని తొలగించేపనుల్లో పంచాయితీ అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నారు. మినీజెసిబితో కాల్వల్లో పేరుకు పోయిన మట్టిని చెత్తాచెదారాన్ని తొలగిస్తూ సిఎం వచ్చే రోడ్డు మార్గం అంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. సిఎం పాడేరు పర్యటన కేవలం రెండు రోజులు వ్యవధి మాత్రమే ఉండటంతో అన్ని శాఖల అధికారులు సిఎం ఏర్పాట్లు పనుల్లో నిమగ్నమై ఉన్నారు. అయితే వర్షం సహకరిస్తే సిఎం పర్యటనా ఏర్పాట్లు మరింత చురుగ్గా సాగే అవకాశాలు ఉన్నాయి.

# ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో కొయ్యూరు వాసికి 'గోల్డ్‌మెడల్'

## గవర్నర్ సమక్షంలో అవార్డు అందుకున్న అరుదైన అవకాశం

కొయ్యూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త




హైదరాబాద్ డా.బిఆర్.అంబేద్కర్ ఓపెన్‌యూనివర్సిటీ ద్వారా ఎం.ఎస్‌సి (ఎన్విరాన్‌మెంటల్ సైన్సు)లో నర్సీపట్నం ఫారెస్ట్‌సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేయుచున్న కొయ్యూరువాసి ధనభాగ్యలక్ష్మి గోల్డ్‌మెడల్ సాధించారు. ఈమేరకు శనివారం హైదరాబాద్‌లో తెలంగాణా రాష్ట్ర గవర్నర్ తమిలిసై సౌందరాజన్ సమక్షంలో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామన్‌వెల్త్ ఆఫ్ లెర్నింగ్ కెనడా సిఇఒ ఆశాసింగ్‌కన్వర్ చేతులమీదుగా ధనభాగ్యలక్ష్మి ఈ మెడల్ అందుకున్నారు. ఏజన్సీ ప్రాంతమైన కొయ్యూరు గ్రామానికి చెందిన ఈ మహిళ ఈ అరుదైన గౌరవం దక్కించుకోవడంపై మండలవాసులు, ధనభాగ్యలక్ష్మి కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తూనే, గోల్డ్‌మెడల్‌గ్రహీత ధనభాగ్యలక్ష్మిని మనసులోనే అభినందిస్తున్నారు

# ఆదివాసీ దినోత్సవం.. గిరిజనుల 'ఐక్యత'కు నిదర్శనం

## ఉద్యోగులకు సెలవు ప్రకటించాలి - గిరిజన సంఘాల డిమాండ్



కొయ్యూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం ద్వారా గిరిజనులంతా తమ ఐక్యతను మరొక్కసారి చాటుకోవాలని పలువురు గిరిజన సంఘాలనేతలు పిలుపునిచ్చారు. శనివారం గిరిజనోద్యోగుల సంఘ సీనియర్ నేత సీదరి సన్యాసిరావు, అల్లూరి జిల్లా గిరిజనోద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడు డి.దేవుడు, గొలుగొండ మండల గిరిజనోద్యోగులసంఘ కార్యదర్శి గొందికృష్ణమయ్య, మండల గిరిజనోద్యోగుల సంఘ ప్రతినిధులు ఫణీంద్ర, నర్సిపాపారావు, ప్రజాసంఘాల నేతలు గోకిరిచిన్నారావు, ఎస్.అశోక్‌లాల్, కాకరచిన్నారావు తదితరులు మాట్లాడుతూ ఈనెల 9న మండలకేంద్రంలో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడానికి గిరిజన సోదరులంతా పెద్దఎత్తున పాల్గొని సహకరించాలన్నారు. గిరిజనచట్టాలను, హక్కులను కాపాడుకోవడానికి ప్రతీఒక్కరూ చైతన్యంకావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఇటువంటి దినోత్సవాలను వేదికగా వినియోగించుకోవాలన్నారు. ఆదివాసీ దినోత్సవం రోజున గిరిజనోద్యోగులకు ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని నేతలు డిమాండ్ చేసారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం


## వైద్యసిబ్బంది సమావేశంలో చీడిపాలెం సర్పంచ్ సోమన్నదొర

కొయ్యూరు, ఆగస్టు6, ప్రభాతవార్త



సీజనల్‌వ్యాధులపట్ల, పారిశుద్ధ్య పరిరక్షణ పట్ల సంబంధితశాఖల ఉద్యోగులు అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండలంలోని చీడిపాలెం సర్పంచ్ నత్తూరుసోమన్నదొర అభిప్రాయపడ్డారు. శనివారం పంచాయితీలో వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు, అంగనవాడి కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో జ్వరాలు తీవ్రత అధికంగా ఉన్నందున నివారణకు ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగనవాడి కార్యకర్తలు గ్రామాల్లో గర్భిణీలకు, పిల్లలకు, బాలింతలకు సకాలంగా పౌష్టికాహారం అందించాలని, ఆశావర్కర్లంతా ప్రతికుటుంబాన్ని పరిశీలించి అనారోగ్యంగా ఉన్నవారివివరాలను వెంటనే వైద్యసిబ్బందికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ఓ, ఎఎన్ఎం, ఆశావర్కర్లు, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునసబు మాకాడ సత్యనారాయణకు ఘననివాళి



కొయ్యూరు, ఆగస్టు6, ప్రభాతవార్త

మండలకేంద్రమైన కొయ్యూరులో సుధీర్ఘంగా 25 సంవత్సరాల పాటు మునసబుగానూ, విఆర్వోగా దివంగత మాకాడ సత్యనారాయణ సత్యనారాయణ అందించినసేవలు మరవలేనివని పలువురు వక్తలు కొనియాడారు. గతనెల 27న మునసబు మాకాడ సత్యనారాయణ మృతిచెందడంతో శనివారం గ్రామంలో పెద్దకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు, అభిమానులు, కుటుంబసభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా సుధీర ్ఘంగా మునసబుగా పనిచేసిన మాకాడ సత్యనారాయణ నిస్వార్థపరుడుగానూ, స్నేహశీలిగానూ, మృధు స్వభావిగానూ పేరొందారన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సర్పంచ్ మాకాడ బాలరాజు, మాకాడ భద్రమ్మ, మాకాడ బూర్గులయ్య, మాకాడ మల్లిఖార్జునరావు, బుజ్జిబాబు, రాజశేఖర్, లోవకుమార్‌తో పాటు విఆర్వో యూనియన్ నేతలు సాగినసుదర్శన్, తుచ్చా పండయ్య, గొల్లపల్లి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



వివాహిత ఆత్మహత్య చేసుకొన్న సంఘటన శనివారం ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే అక్కయ్యపాలెం నందగిరినగర్‌కు చెందిన కొండపల్లి సునీత (25)కు ఎనిమిదేళ్ల క్రితం సురేష్‌తో వివాహం జరిగింది. భర్త సురేష్ ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. వీరికి నాలుగేళ్ళ బాలుడు ఉన్నాడు. ఇదిలా ఉండగా శనివారం మధ్యాహ్నం సుమారు 12.30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఏవరూ లేని సమయం చూసి సునీత చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది. ఈమేరకు మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఫోర్త్ టౌన్ పిఎస్ ఉమెన్ ఏస్సై గౌరీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తేలియాల్సి ఉంది.

# ప్రామాణికమైన కాల్ అనుభవాలతో సోనీ బడ్స్

అల్లిపురం, ఆగస్టు 6, ప్రభాతవార్త

సోనీ ఇండియా ప్రామాణికమైన కాల్ అనుభవాలతో సరికొత్త వైర్‌లెస్ లింక్ బడ్స్‌ను సరికొత్త ఇష్టమైన సంగీతాన్ని, జీవితంలో ముఖ్యమైన క్షణాలను ఒకేసారి ఆస్వాదించడానికి కొత్త మార్గాన్ని ప్రవేశపెడుతోంది. ఆడియో పారదర్శకత, అత్యంత, చిన్న సూపర్ ఫిట్, అత్యంత స్పష్టమైన ధ్వని కాల్ నాణ్యతతో కూడిన ఓపెన్ రింగ్ డిజైన్ సహాయంతో మీరు ఎల్లప్పుడూ కనెక్ట్ అయి అవగాహన కలిగి ఉండవచ్చు. సోనీ వైర్‌లెస్ లింక్ బడ్స్‌ను ప్రత్యేకమైన డిజైన్ దాని సెన్సార్ సేషియల్ సౌండ్ టెక్నాలజీలను ఉపయోగించుకోవడం ద్వారా సోనీ భాగస్వాముతో కలిసి ఏఆర్ గేమింగ్ ఇంటి నుంచి కొత్తపని అనుభవాలు సౌండ్ ఏఆర్ నావిగేషన్, సంగీతానికి త్వరిత ప్రాప్యత వంటి కొత్త ధ్వని అనుభవాలను సృష్టిస్తోంది. ఆడియో పారదర్శకతతో ప్రత్యేకమైన ఓపెన్ రింగ్ డిజైన్ ఎన్నడూ ఆఫ్ కానుటువంటి ధరించే అనుభవం కొరకు ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్ ప్రపంచాలను అనుసంధానం చేస్తుంది.

## కే.శే. కురుస బొజ్జయ్యకు బీజేపీ నాయకుల నివాళి

పాడేరు, ఆగస్టు 6, ప్రభాతవార్త



అల్లూరి సీతా రామరాజు జిల్లా, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు తండ్రి పూర్వ గిరిజన మోర్చా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కురుస బొజ్జయ్య తృతీయ వర్ధంతి సందర్బంగా శనివారం కొత్త పాడేరులో వారి స్వగృహం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు అర్పించారు. అనంతరం గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణ రావు, సీనియర్ నాయకులు కురుస రాజారావు, పెనుమాక రవికుమార్ మాట్లాడుతూ మొదటి నుంచి మన్య ప్రాంతంలో బీజేపీ పార్టీ కోసం, బీజేపీ జెండా కోసం అహర్నిశం శ్రమించారని, జాతీయ భావాలు గల బీజేపీ పార్టీని అల్లూరి జిల్లా బలోపేతం చెయ్యటం కోసం వారి కృషి మరువలేనిది అన్నారు. నేడు మన్యంలో బీజేపీ బలోపేతం కావడానికి కారణం వారే అన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్ల రామకృష్ణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి ఉమా మహేశ్వర రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ రావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, కె.అనంతయ్య పాల్గొన్నారు.

## అర్హత ఉంటే చాలు ప్రభుత్వ పథకం వచ్చినట్టే : ఎమ్మెల్యే

పాడేరు, ఆగస్టు6, ప్రభాతవార్త



అర్హత ఉంటే చాలు ప్రభుత్వ పథకం వచ్చినట్టేనని పాడేరు శాసనసభ్యులు పాడేరు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పార్టీలు, మతాలు, కులాలతో సంబంధం లేకుండా ఏ వ్యక్తి రెఫరెన్స్ లేకుండా అర్హత ఉంటే చాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలన్నీ కూడా ఆయా పార్టీల నాయకులు సిఫార్సు చేసిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందేవని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అందించాలన్న విప్లవాత్మక నిర్ణయానికి దేశవ్యాప్తంగా అభినందనలు అభిస్తున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పునరుద్ఘాటించారు. పాడేరు మండలం డోకులూరు గ్రామ సచివాలయం పరిధిలో బరిసింగి పంచాయతీ బూరుగు పుట్టు, గడ్డి వలస కొత్తూరు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లో శనివారం 84 గడపలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి సందర్శించారు. గడప గడపకు వెళుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించారు. లబ్ధిదారులతో స్వయంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఈ మూడేళ్లలో అందించిన సంక్షేమ పథకాల డబ్బులను ఏ విధంగా వినియోగించుకున్నారన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నాయని ప్రజలు ద్వారా తెలిస్తే వాటిని అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అర్హులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం ఒక సంక్షేమం విషయంలోనే కాకుండా అన్ని రకాలుగా ప్రజలకు మేలు జరిగే విధంగా ఈ మూడేళ్ల నుంచి కృషి చేస్తూనే ఉందని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. కోవిడ్ వల్ల రెండేళ్ల పాటు ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైపోయినా సరే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సంక్షేమ పథకాలను అందజేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని తెలిపారు. ఇంత అద్భుతమైన ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ప్రతిపక్షాలు అవాకులు, చవాకులు పేలుస్తున్నారని ప్రజలంతా వారు చేస్తున్న దుర్మార్గాలను గమనిస్తున్నారని భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రజాక్షేత్రంలో ఈ స్థాయిలో ఆదరణ లభించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్న విషయాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని ఆమె తెలిపారు. ఇంత భారీ స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో 2024 ఎన్నికల్లో ఇక డిపాజిట్లు కూడా దక్కవన్న భయంలో ప్రతిపక్షాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, డోకులూరు సర్పంచ్ కుర్ర బోయిన బాబు సన్నిబాబు, డి.గొందూరు సర్పంచ్ రాంబాబు, కించూరు సర్పంచ్ రాంబాబు, కుజ్జలి సర్పంచ్ జి.చిట్టిబాబు, లగిసిపల్లి ఎంపీటీసీ రామ కృష్ణ పాత్రుడు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి సీదరి మంగ్లన్న దొర, మాజీ సర్పంచ్ సూరిబాబు, సీనియర్ నాయకులు కన్నపాత్రుడు, మహిళా నాయకులు రమా సత్య, గంగతల్లి, ఊర్వశి, సచివాలయం అధికారులు వై.ఎస్.ఆర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయపడిన గిరిజనుడికి ఎస్టీ కమీషన్ మెంబర్ పరామర్శ

పాడేరు, ఆగస్టు6, ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం బొయితీ పంచాయితీ మద్దిగరువు గ్రామానికి చెందిన కొలకాని లక్ష్మయ్య శుక్రవారం తన స్వగ్రామంలో పనస పండు తీయడానికి చెట్టు ఎక్కుతూ కాలు జారి కింద పడటంతో ఎడమ కాలు విరిగిపోయింది. దీంతో స్థానిక అల్లూరి జిల్లా పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్టీ కమీషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆస్పత్రికి వెళ్లి లక్ష్మయ్యను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తదుపరి వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కి తరలించాలని విశ్వేశ్వర రాజు వెంటనే కేజీహెచ్‌కు పంపించే ఏర్పాట్లు చేయాలని వైద్యులను కోరారు.

## పాఠశాల పున: ప్రారంభంపై విచారణ

అనంతగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త



మండలంలోని వెంకయ్యపాలెం లోని ఎంపిపి పాఠశాల పున: ప్రారంభంపై ఏజెన్సీ డీఈవో రమేష్ శనివారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఆరు సంవత్సరం క్రితం గ్రామంలో పాఠశాల ఉండేదని పాఠశాలను చిలకలగెడ్డలోని పాఠశాల విలీనం చేయడంతో వెంకయ్యపాలెం నుంచి చిలకలగెడ్డ పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అరకు విశాఖ ప్రధాన రహదారిపై చిలకలగెడ్డ వరకు విద్యార్థులు నడచి వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో గ్రామస్తులు శుక్రవా రం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలసి సమస్యను వివరించారు. కలెక్టర్ ఆదేశాలతో ఏజెన్సీ డీఈవో రమేష్ శనివారం గ్రామానికి విచారణ చేపట్టారు. 32 మంది విద్యార్థులు గ్రామంలో ఉన్నా రని గుర్తించారు. పాఠశాల పున: ప్రారంభం అయ్యే వరకు గ్రామంలో డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయుడిని నియమించి తరగతులు నిర్వహించేందుకు చర్యలు చేపడతామని డీఈవో తెలిపారు. విచారణ నివేది కను అధికారులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గంగరాజు, ఎంఇఓ వెంకటరావు, ఉపాధ్యాయు సంగ నాయకులు సుబ్బారావు, గురుదొర, సర్పంచ్ మజ్జి దొర తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి దినోత్సవానికి మండల ప్రజా ప్రతినిధులు హాజరు కావాలి: బొబ్బిలి లక్ష్మణ్

గూడెంకొత్తవీధి ఆగస్టు 6 ప్రభాతవార్త



పాడేరులో ఈ నెల మంగళవారం 9న ఆదివాసీ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాడేరు విచ్చేయుచున్నారని కావున మండలంలో గల జెడ్పీటీసీ ఎంపిపి వైస్ ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు డైరెక్టర్ మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తప్పకుండా హాజరై సమావేశం జయప్రదం చేయాలని మండలాధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు.

## గొడిచెర్లలో వైబోయిన జన్మదిన వేడుకలు

నక్కపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త



నక్కపల్లి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మండల టిడిపి ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు కార్యకర్తలు శనివారం రాత్రి గుడిచెర్లలో నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలి పారు. మండల పార్టీ అధ్య క్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నల్లల సత్యనారాయణ అల్లు చంటి వార గాంధీ కొప్పు శెట్టి వీరబాబు కోసూరి శ్రీను సూరి గణేష్ తోపాటు పలువురు పార్టీ శ్రేణులు ఉన్నారు.

## గిరిజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

అనంతగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త





అనంతగిరి మండల కేంద్రంలో గిరిజన సంఘం కార్యాలయంలో శనివారం గిరిజన సంఘం మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం మాజీ అధ్యక్షుడు కిల్లో మోస్య మాట్లాడుతూ గిరిజన హక్కులు చట్టాలు అమలు కావాలంటే పోరాటంతోనే సాధ్యమని అన్నారు. గిరిజన హక్కుల కోసం పోరాడేది గిరిజన సంఘం మాత్రమే అని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా సీవేరి కొండలరావు కార్యదర్శిగా జన్ని సుబ్బారావు ఉపాధ్యక్షులు జే.వెంకటరమణ కె.జములు సహా య కార్యదర్శులుగా ఆర్.శ్రీను పీ.మద్దు కోశాధికారిగా మాదల కొండబాబు ట్రెజరీగా సోమెల నాగులు మొత్తం 18 మందితో కమిటీ ఎన్నిక జరిగింది. నూతన కమిటీ అధ్యక్షుడు కొండలరావు మాట్లాడుతూ గిరిజన సమస్యలపై పోరాటం చేస్తూ సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు.

## గడపగడపకు మన ప్రభుత్వం

నర్సీపట్నం, ఆగస్టు 6 ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం జిల్లెడపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శనివారం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ శంకర్ గణేష్ పాల్గొని ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, మండల శాఖ అధికారులు, గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సీలేరులో భారీగా గంజాయి పట్టివేత

### ఐదుగురు స్మగ్లర్లను అరెస్టు -గంజాయి తయారీ యంత్రం స్వాధీనం

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 6 ప్రభాతవార్త



జీకే వీధి మండలంలో సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో రామాలయం గుడి వద్ద సుమారు 75 కేజీల ఎండు గంజాయిని సీలేరు పోలీసులు శనివారం పట్టుకున్నారు. రామాలయం జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేయగా ఆరుగురు వ్యక్తులు పోలీసుల్ని చూసి వారి వద్ద వున్న గోనెసంచి మూటలతో పారిపోవుటకు ప్రయత్నించారు. దీంతో ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి 75 కేజిల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని సీలేరు ఎస్ఐ జే.రామకృష్ణ కేసును నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర, హర్యానా, కమ్మరితోటకు చెందినవారని తెలిపారు.

## నాగేశ్వరరావు లేని లోటు తీర్చలేనిది

చింతపల్లి (నర్సీపట్నము) ఆగస్టు 6 ప్రభాతవార్త



స్థానిక ఓ ప్రముఖ ఛానల్ పాత్రికేయుడు లేని లోటు తీర్చలేనిదని చింతపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు అభిప్రాయపడ్డారు. అనారోగ్యంతో బాధపడుతూ గత నెల 23న తుది శ్వాస విడిచిన పెదిరెడ్ల నాగేశ్వరరావు(కోమో) వయసులో చిన్నవాడు అయినప్పటికీ గ్రామంలోనే గాక ఎక్కడ, ఎవరికి ఏ సమస్య వచ్చినా తానున్నానంటూ ముందుండే వాడని అన్నారు. గత కొన్నేళ్లుగా చింతపల్లి పాత్రికేయునిగా విశేష సేవలు అందించిన ఆయన మరణించడం ఆ కుటుంబానికేగాక పాత్రికేయ లోకానికి తీరని లోటుగా చెప్పుకోవచ్చు. ఆయన పెద్దకర్మను కుటుంబ సభ్యులు శనివారం నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యులు మనో నిబ్బరంతో ఉండాలన్నారు.

## జీకేవీధిలో తెరచుకోని జీసీసీ డిపో

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 6 ప్రభాతవార్త



జీకే వీధి మండల కేంద్రంలో ఉచిత బియ్యం ఇవ్వాల్సిన సెల్స్ మెన్ అందుబాటులో లేకుండా జీసీసీ డిపోకు తాళలు వేసి మూతబడి ఉండటాన్ని చూసి లబ్ధిదారులు నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకటవ తారీఖు నుండి మండలంలో అన్ని జిసిసి డిపోలలో ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నప్పటికీ జీకే వీధి మండల కేంద్రంలో మాత్రం ఇప్పటికీ రేషన్ బియ్యం ఇవ్వకపోవడం చాలా దారుణమని వాపోతున్నారు. సమయాన్ని ఇలా వృధా చేయడం సరైన పద్ధతి కాదని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికా రులకు తెలియపరచగా ఆ డిపోకు సంబంధించిన సేల్స్ మెన్‌కు చెప్పడం జరిగిందని రేపటి నుండి రేషన్ ఇవ్వకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జీకే వీధి జీసిసి బ్రాంచ్ మేనేజర్ కృపానందం తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కోటవురట్ల(నర్సీపట్నం), ఆగస్టు 6, ప్రభాతవార్త



పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుంటే, ఆరోగ్యంగా జీవించవచ్చునని రాజుపేట సర్పంచ్ బి.వి.రమణ అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో శనివారం పారిశుధ్య కార్మికులతో వాటర్ ట్యాంక్‌లు క్లోరినేషన్ చేయించి, గ్రామంలో రోడ్లను శుభ్రం చేయించారు. దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ, ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సర్పంచ్ బి.వి.రమణ గ్రామస్తులకు సూచించారు.

## 10 కిలోలు గంజాయి పట్టివేత

మాడుగుల ఆగస్టు 6 ప్రభాతవార్త

విశాఖ ఏజెన్సీ మైదాన బృందానికి మోటార్ సైకిల్ పై తరలిస్తున్న పది కిలోలు గంజాయిని మాడుగుల పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి పి.దామోదర్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం పాడేరు నుంచి కాకినాడకు తరలించేందుకు మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు ఈ గంజాయిని తీసుకెళ్తుండగా వాహన తనిఖీలలో భాగంగా తాటిపర్తి వద్ద వీరు పట్టుబడ్డారని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా పెనుమతికి చెందిన కాల రాజేష్ బాబును, అలాగే జగ్గంపేట మండలం శెట్టిబలిజ పేట గ్రామానికి చెందిన ఎం రేశాక్‌ను ఈ కేసులో అరెస్ట్ చేసి వారు గంజాయి తరలిస్తున్న మోటార్ సైకిల్ కూడా సీజ్ చేసినట్టు ఎస్సై చెప్పారు.

## రైతులకు ఆర్‌బీకే సిబ్బంది అందుబాటులో ఉండాలి

మాడుగుల ఆగస్టు 6, ప్రభాతవార్త



ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనిలో నిమగ్నమై ఉన్నారని ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయి నుంచి రైతులు కావాల్సిన సలహాలు సూచనలు ఎప్పటిక ప్పుడు అందించేందుకు రైతు భరోసా కేంద్ర సిబ్బంది అందుబాటులో ఉండాలని నర్సీపట్నం డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వి.మోహన్‌రావు ఆదేశించారు. శనివారం మాడుగులలో మండల స్థాయి ఆర్‌బికే సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామీణ ప్రాంతంలో రైతులకు అందుబాటులో ఉండాలని చెప్పారు. అలాగే కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈ విషయాన్ని తెలియజేయాలని చెప్పారు ఆయా కౌలు రైతులతో జేఎల్ జి గ్రూపులు ఏర్పాటుచేసి వారికి బ్యాంకుల ద్వారా పంట రుణాలు అం దజేయడం జరుగుతుందన్నారు. మరోపక్క ఎరువులు కొరత లేకుండా ఆర్‌బికే స్థాయిలో కావలసిన నిల్వలు సిద్ధం చేశామని చెప్పారు. అలాగే పీఎం కిసాన్ పథకం కింద వంట సాయం కోసం ఇప్పటి వరకు ఈ కేవైసీ చేయించుకొని రైతులకు కేంద్రం ఈనెల 15వ తేదీ వరకు గడువు పొడిగించిందని కాబట్టి సంబంధిత రైతులు వెంటనే ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు ఏఈఓ డి.సత్యనారాయణతో పాటు మండలంలో గల 23 రైతు భరోసా కేంద్రంలో సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతమైన రక్తదానం

మాడుగుల ఆగస్టు 6, ప్రభాతవార్త



మాడుగులలో శనివారం నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరం వైద్య శిబిరాలు విజయవంతమయ్యాయి. వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిం చారు. వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ ఎస్.శ్రీనివాసరావు అధికారి పర్యటన పురస్కరించుకొని విశాఖ సింహాద్రి ఆస్పత్రి, సాగర్ దుర్గ ఆస్పత్రి ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంకు సహకారంతో శిబిరాన్ని నిర్వహించారు. మాడుగుల పంచాయితీ ఆడిటోరియంలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరాన్ని అలాగే మాడుగుల పాల కేంద్రంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ వి.రామధర్మజ సర్పంచ్ ఎడ్ల కళావతి ప్రారంభించారు. వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా అధికార పర్యటనకు విచ్చేసి శిబి రాలను పర్యవేక్షించారు. అలాగే ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్లు ఎస్.మధు, పి.వర హాల రావు, క్యాబినెట్ సెక్రెటరీ పి.అయ్యప్ప, అనకాపల్లి రీజినల్ చైర్మన్ పార్వతి జూన్ చైర్మన్ పి.మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అలాగే వైద్య శిబిరంలో పలువురు వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్నారు. పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ క్యాంప్ మేనేజర్ శ్రీనివాస్, డా. చైత్ర సిబ్బంది, ఏం సంతోష, తది తరులు పాల్గొని సహకరించారు. అలాగే సింహాద్రి సాగర్ దుర్గ ఆసుపత్రుల వైద్యులు సిబ్బంది కూడా వైద్య శిబిరంలో సేవలు అందించారు. మాడుగుల వాసవి క్లబ్ అధ్యక్షుడు పి.బలరాం ప్రతినిధులు ఎం.శ్రీనివాసరావు సతీష్, వనిత క్లబ్ అధ్యక్షురాలు జే.లక్ష్మి, నాయకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## లక్కవరం పాఠశాలలో స్వతంత్ర ఉద్యమ చాయ చిత్ర ప్రదర్శన

చోడవరం, ఆగస్టు 6 ప్రభాతవార్త



మండలంలోని గవరవరం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జి జే సుందర్ సింగ్ ఆధ్వర్యంలో అజాదికా అమృత మహోత్సవంలో భాగంగా శనివారం స్వతంత్ర ఉద్యమంపై ఛాయా చిత్రాలను ప్రదర్శించారు. గ్రామ సర్పంచ్ ఎస్.వి.రమణ ఈ ప్రదర్శన ప్రారంభించారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న నాయకులు జీవిత చరిత్ర దండసత్యా గ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం తదితర పోరాటంలో పాల్గొన్న ఉద్యమ ఛాయాచిత్రాలను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. అలాగే స్వాతంత్రం సిద్ధించిన తర్వాత ఎర్రకోటపై నిర్వహించిన ప్రధమ స్వతంత్ర దినోత్సవ ఛాయా చిత్రాలను ఈ కార్యక్రమంలో ప్రదర్శించి స్వతంత్ర ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. పలు విద్యార్థులు ఈ ఛాయా చిత్రాలను సేకరించి ప్రదర్శనలో ఉంచారు. వారందరినీ గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ కార్యదర్శి ప్రధానోపాధ్యాయుడు అభినందించారు.

## పింఛన్ల పంపిణీ

నక్కపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త



మండలంలోని ఉప్మాక పంచాయతీ పరిధిలో మంజూరైన వైఎస్సార్ నూతన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. శనివారం సచివాలయంలో సర్పంచ్ జి.అప్పల నరస ఉప సర్పంచ్ ప్రగడ వీరబాబు ఎంపీటీసీ భర్త కొల్నాటి బుజ్జి మరో ఎంపీటీసీ భర్త దేవుళ్ళు చేతులు మీదుగా అందజేశారు. వీరితోపాటు జి.సత్తి బాబు రెవెన్యూ కార్యదర్శి ఉన్నారు.

## ఘనంగా పర్యావరణ వారోత్సవాలు

నర్సీపట్నం, ఆగస్టు 6 ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ నర్సీపట్నం నవ్య ఆధ్వర్యంలో శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలోఏ ఆర్డీవో బిహెచ్ భవానీ శంకర్ వివిధ రకాల మొక్కలను నాటారు. పర్యావరణ వారోత్సవాలు పురస్కరించుకుని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలను నాటాలన్నారు. లయన్స్ క్లబ్ నర్సీపట్నం నవ్య ప్రెసిడెంట్ చెరుకూరి ఇందిర, కార్యదర్శి డా.సాదిమ, మున్సిపల్ మాజీ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, బొంతు సతీష్, వెలగా నారాయణరావు, ఎఎంసి వైస్‌చైర్మన్ మళ్ల గణేష్ పాల్గొన్నారు.

## ఆర్డీవో భవానీ శంకర్‌ను అభినందించిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, ఆగస్టు 6 ప్రభాతవార్త



నర్సీపట్నం ఆర్డీవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బిహెచ్ భవానీ శంకర్‌ను సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే గణేష్ ఆర్డీవో భవానీ శంకర్‌ను పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురు భేటీ అయ్యారు.

## 13న అజాద్‌కా అమృత్ మహోత్సవ్ : ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, ఆగస్టు 6 ప్రభాతవార్త



ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ నెల 13న నర్సీపట్నంలో 5000 మందితో పదిహేను వందల అడుగుల పొడవు గల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు దీనిని విజయవంతం చేయాల్సిందిగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. శుక్రవారం సాయంత్రం తమ క్యాంపు కార్యాలయంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న వారి నుంచి సలహాలు అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 13న శనివారం ఉదయం 7 గం.కు స్థానిక సీబీఎం కాంపౌండ్ నుంచి పెదబొడ్డేపల్లి వరకు 5 వేల మందితో విద్యార్థులు టోపీలు, టీషర్టులు ధరించి ర్యాలీలో పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎన్.జయమాధవి, డిఎస్పి సూర్యనారాయణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ కె.వి.జ్యోతిలతో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నాన్ షెడ్యూల్ ఆదివాసీలను ఆదుకోవాలి

నర్సీపట్నం, ఆగస్టు 6 ప్రభాతవార్త



నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం పరిధిలో ఉన్న గొలుగొండ, నాతవరం, రోలుగుంట, రావికమతం, వి.మాడు గుల, చీడికాడ మండలాల నాన్ షెడ్యూల్ ఆదివాసీ గ్రామాలు ఉన్నాయని ఈ గ్రామాల ఆదివాసీలకు ఎలాంటి రక్షణ లేకపోవడం, జిల్లా విభనతో పాడేరు ఐటిడిఏ వేరే జిల్లాకు తరలిపోయిందని దీంతో నాన్ షెడ్యూల్ ఆదివాసీలకు ఉన్న కొద్దిపాటి భరోసా నేడు లేకుండా పోయిందని రాష్ట్ర కన్వీనర్ 5వ షెడ్యూల్ సాధన సమితి, జాతీయ కార్యదర్శి, అఖిల భారత వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం పి.ఎస్.అజయ్‌కుమార్ అన్నారు. కొత్త జిల్లాల విభజనలో పాడేరు ఐటిడిఏ అనకాపల్లి జిల్లాలో ఉంచాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. చీడికాడ మండలం కోనాం శివారు గ్రామాలైన కొండల కొత్తూరు, కొత్తవీధి ఆదివాసీ సాగు రైతుల బాధలను పట్టించుకోవాలని వెంటనే వీరి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసంఘటిక కార్మిక సంక్షేమ సంఘం జిల్లా, అధ్యక్ష, కార్యదర్శి ఎస్.గణేష్, రావాడ సత్యనారాయణ ఆదివాసీలకు సంఘీభావం ప్రకటించారు. నర్సీపట్నం సబ్ డివిజన్ మండలాల నుంచి నాన్ షెడ్యూల్ ఆదివాసీలు, అఖిల భారత వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం వి.మాడుగుల మండల కన్వీనర్ సిరంగం దేముడు, చీడికాడ మండలం కన్వీనర్ జన్ని లక్ష్మణ, రావిక మతం మండల కన్వీనర్, మోసూరి రాజు, కొత్తం అప్పారావులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
ఆదివారం 07 ఆగస్టు 2022

## కుక్కల దాడిలో 28 గొర్రె పిల్లలు మృతి



**సంతబొమ్మాళి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండల కేంద్రంలో కుక్కలు దాడి చేసిన ఘటనలో 28 గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి. పిల్లల అప్పయ్య, గండమన అప్పయ్యలకు చెందిన 28 గొర్రెపిల్లలు మృత్యువాత పడడంతో సంరక్షకులు లబోదిబోమంటున్నారు. పెద్ద కొండ వద్ద ఉన్న గొర్రెల శాలలో పిల్లలను ఉంచి ఉదయం గొర్రెలను మేతకు తీసుకు వెళ్లామని సాయంత్రం తిరిగి వచ్చేసరికి పిల్లలు అన్ని చనిపోయాయని అప్పన్న కన్నీరు పర్యాంతమయ్యారు. దాదాపు 2లక్షలు వరకు నష్టం వాటిల్లిందని సంరక్షకులు రోధిస్తున్నారు. కాగా ఈ విషయం తెలుసుకున్న ఎంపిటిసి ప్రతినిధి శిమ్మ సోమేష్, వైస్ సర్పంచ్ ప్రతినిధి అట్టాడ కామేష్ వెళ్లి సంరక్షకులకు పరామర్శించి సానుభూతి తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత : మున్సిపల్ కమిషనర్



**ఇచ్ఛాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త** యోగా వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ 75 వసంతాల భారత స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధి రోటరీహాలులో యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా నిపుణులు శ్రీకాంత్ సమక్షంలో ద్వాదశ సూర్యనమస్కారాలు, ఆసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, 9 వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్, మేనేజర్ హరిమోహన్, పిఇటి లత, మెప్మా సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

**జ్ఞానభారతిలో...:**

జ్ఞానభారతిలో ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 8 నుంచి పై తరగతుల విద్యార్థులకు ఏక్‌భారత్ శ్రేష్ట్ భారత్ రచన పోటీలు నిర్వహించారు. కేజీ విద్యార్థులకు చిత్ర కళ పోటీలతో పాటు దేశ నాయకులు, భారతదేశ గొప్పతనాన్ని చాటుతూ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ప్రిన్సిపాల్ ఐబి పండా, ట్రస్టీ రమణమూర్తి, హెచ్‌ఎం రషీదాసుల్తానా, మేనేజర్ ప్రమోద్, రోటరీ అధ్యక్షులు లెనిన్‌కుమార్ పాల్గొన్నారు.

## మంత్రిగారూ... ఇదీ అలికాం-బత్తిలి ప్రధాన రహదారి దుస్థితి



### -మంత్రి కాన్వాయ్‌కి తప్పని రోడ్డుతిప్పలు

**కొత్తూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండలంలో అలికాం-బత్తిలి ప్రధాన రహదారి మార్గం పరిస్థితి పాఠకులకు తెలిసిన విషయమే. శనివారం సాక్షాత్తు రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు కాన్వాయ్‌కే రహదారి తిప్పలు తప్పలేదంటే మండలంలో రహదారి మార్గాల దుస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుంది. పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకం పరిశీలనకు విచ్చేసిన మంత్రికి రిజర్వాయర్‌కు కూతవేటు దూరంలో పారాపురం గ్రామ శివారులోని సందెమ్మతల్లి గుడి వద్ద ఈ పరిస్థితి ఎదురైంది. సాధారణ ప్రజల రహదారి కష్టాలు ఆర్అండ్‌బి అధికారులకు ఎలాగూ పట్టడం లేదు. కనీసం మంత్రి వస్తున్నారన్న విషయాన్నీ కూడా మర్చిపోవడం విడ్డూరంగా ఉందన్న విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి. రహదారుల పరిస్థితి స్వయంగా తిలకించిన రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి ఇప్పటికైనా సంబంధిత రవాణాశాఖామంత్రి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి ప్రధాన రహదారుల తీరు మారుస్తారన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## అన్ని దానాలు కంటే అన్నదానం గొప్పది : ఎంజీఆర్




**శ్రీకాకుళం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఎన్ని దానాలు చేసినా అన్నదానం చేయడం వలనే ఎక్కువ సంతృప్తినిస్తుందని ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు అన్నారు. శ్రీకాకుళం పట్టణంలో నిరుపేదల కొరకు డాడి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ద్వారా ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగింది. ఫుడ్ బ్యాంక్‌కు తన వంతు సహాయంను అందించిన ఎంజిఆర్ నిరుపేదలందరికీ ఉచితంగా భోజనం పంపిణీ చేయడమే ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో త్రైక్వాండో శ్రీను, పోతురాజు శ్రీధర్, డాడీ హెల్పింగ్ ఫౌండేషన్ సభ్యులు, ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కించపర్చిన ఎంపీ మాధవ్ రాజీనామా చేయాలి

### – పాలకొండ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల



**వీరఘట్టం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మహిళలను కించపర్చి మహిళా లోకానికి తలవంపులు తెచ్చిన ఎంపి గోరంట్ల మాధవ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని పాలకొండ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పారిశల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆయన అన్నారు. పార్లమెంటులో తెలుగు రాష్ట్రాల ఎంపిలు తలదించుకునేలా మాధవ్ వీడియో ఉందని, దాని గురించే మాట్లాడడానికి సమాజం సిగ్గు పడుతుందని అన్నారు. ఇలాంటి వాటిని పరిహరించేందుకు ప్రభుత్వాలు, సంబంధిత వ్యవస్థలు పూనుకోకపోతే ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం పోతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉదృతం కాక ముందే ఎంపి గోరంట్ల రాజీనామా చేయాలని వెంకటరమణ డిమాండ్ చేశారు.

## పోలవరం వరద బాధితులకు ఉచిత బియ్యం సేకరణ



**రాజాం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** రాజాం నియోజకవర్గంలో 23 వార్డు డోలపేట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం వరద బాధితులకు ఉచిత బియ్యం సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గేదెల రవి, టీడీపీ ఇతర ముఖ్య నాయకులు పాల్గొని సుమారు 500 కేజీలు బియ్యం సేకరణ జరిగిందని చెప్పారు. ఈ బియ్యం మొత్తం ఇంకో రెండు, మూడు రోజుల్లో బాధితులకు సహాయ చర్యలు కార్యక్రమంలో పంపుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రవి, షన్ముఖ, సంతోష్, సతీష్, గౌర్‌నాయుడు, రామచంద్రనాయుడు, రాము, నరసింహులు, పాల్గొన్నారు.

## అధికారపార్టీ నాయకుల ఆరాచకాలపై ఖండించిన టీడీపీ నేతలు

**సారవకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త**

సారవకోట మండలం అడ్డపనస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రస్తుతం రాష్ట్రంలలో అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఆరాచకాలు నియోజకవర్గం మరియు సారవకోట మండలంలో జరుగుతున్న పరిస్థితిపై మీడియా సమావేశం నిర్వహించి మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఖండించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినాధి ధర్మాన తేజ్‌కుమార్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి సురవరపు తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌బైరి భాస్కర్, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పలాలు అందరివీ...అదే జగనన్న ధ్యేయం

### జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు



**కవిటి, ఆగష్టు6ప్రభాతవార్త:** సంక్షేమ పలాలు అందరివీ...అదే ముఖ్యమంత్రి జగనన్న ద్యేయం అంటూ జెడ్‌పి చైర్మన్ పిరియా విజయ సాయి రాజు అన్నారు. ఈమేరకు శని వారం మండలం సహలాలపుట్టుగ పంచాయితీలో గడగడపకు ప్రభుత్వ కార్యక్రమములో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న పధకాలు రాజకీయాలకతీతంగా అర్హులకు అందుతున్నాయా లేదా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పలాలు అందరివీ...అదే ముఖ్యమంత్రి జగనన్న ద్యేయం అంటూ తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్, సర్పంచ్ లక్ష్మి రవిప్రదాన్, ఎంపిటిసి బడ్డాయి దమయంతి మురళీ, బీన డిల్లీరావులు పాల్గొన్నారు.

**పాఠశాల అభివృద్ధి పనులకు భూమిపూజ :**

మండలం సహలాలపుట్టుగ పంచాయితీలో ఉన్న జెడ్‌పి ఉన్నతపాఠశాలలో అదనపు మౌళికసౌకర్యాలకుగాను 12 లక్షల వ్యయంతో కొత్తగా నిర్మించనున్న వివిధ పనులకు జెడ్‌పి చైర్మన్ విజయమ్మ భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిరవిప్రదాన్, ఎంపిటిసి బడ్డాయి దమయంతి మురళీలతో పాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన మంత్రి



**పలాస, ఆగస్టు 6 ప్రభాతవార్త** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామస్తులు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గిన్ని కృష్ణారావు కుటుంబానికి, అలాగే ఇటీవల కిడ్నీ సమస్యతో బాధ పడుతూ మృతి చెందిన మాజీ మత్స్యకార ప్రెసిడెంట్ దౌలపిల్లి రాజు కుటుంబానికి చెరో రూ.50 వేలు చొప్పున ఆర్థిక సహాయం రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవునల్తాడ సర్పంచ్ వరదరాజులు, ఎంపిటిసి వెంకన్న, మాజీ సర్పంచ్ చిరంజీవులు, మా పార్టీ అధ్యక్షులు కుమార్, యర్రన్న, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వైద్య వృత్తిలో నైపుణ్యం సాధించాలి



**శ్రీకాకుళం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలు జెమ్స్‌లోని ఫిజియోథెరపీ నర్సింగ్ కళాశాలల్లో గ్రాడ్యుయేషన్‌డే శుక్రవారం ఘనంగా జరిగింది. ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ శ్యాంప్రసాద్ పిగిలామ్, జెమ్స్ ఆసుపత్రి చీఫ్ మెంటార్, కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, మిమ్స్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ షమీర్ బేగమ్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రాడ్యుయేషన్ చేసిన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ వృత్తికి పెరుగుతున్న ఆదరణను గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అల్లైస్ హెల్త్ కౌన్సిల్ చైర్మన్ కె.మాధవాదిత్య, ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి బొల్లినేని ఆద్విక్, జెమ్స్ సిఇఒ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ మత్స్యకార సొసైటీ పరిష్కరించండి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త** స్థానినిక కంద్రవీధికి చెందిన స్వదేశీ మత్స్యకార కోపరేటివ్ సొసైటీ వివాదాన్ని పరిష్కరించాలని కిరమణి బెహరా మరికొంత మంది సభ్యులు డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, ఫిషరీష్ ఇన్‌స్పెక్టర్లకు వినతిపత్రం అందజేశారు. గతంలో కంద్రవీధికి చెందిన కొంతమంది సభ్యులను తొలగించారని 496 మంది పేర్లు చేర్చి సభ్యత్వం జమ చేసి ఆలస్యం చేశారని ఇంతలో నిర్వహించిన ఎన్నికలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లగా వాటిని రద్దు చేశారని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫిర్యాదు చేసిన వారిని తంపర సబ్ లీజులో గాని, చేపలవేటలో గాని అవకాశం ఇవ్వకుండా మావులు, తడకలు జప్తు చేస్తున్నారని తామంతా రోడ్డు బారిన పడతామని వెంటనే చర్యలు తీసుకోవాలని గాంధీ బెహరా, కైలాస్ బెహరా, కిరాబి బెహరా, రామారావు బెహరా, తదితరులు చెప్పారు.

## తాళ్లవలసలో దోమల నివారణ చర్యలు




**సంతబొమ్మాళి, ఆగస్టు 7 ప్రభాతవార్త** సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో శనివారం పాగింగ్ మిషన్‌తో దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ గున్న జానకమ్మ ఆధ్వర్యంలో వీధుల్లో ఫాగింగ్ కార్యక్రమం జరిగింది. సచివాలయం కార్యదర్శి విజయకుమార్ ఆధ్వర్యంలో మురికి కాలువలు, పెంటకుప్పలు తదితర ప్రాంతాల్లో పాగింగ్ నిర్వహించారు. అలాగే ప్రతిఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా స్థానికులకు అవగాహన కల్పించారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలి కుటుంబాన్ని మాజీ మంత్రి కోండ్రు పరామర్శ



**రణస్థలం, ఆగష్టు 06ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జెఆర్‌పురం గ్రామానికి చెందిన దివంగత రిటైర్ట్ ఉపాద్యాయులు జాన్ మాస్టర్ సతీమణి రిటైర్డ్ ఉపాద్యాయురాలు కూనపో గ్రేస్ సలోమి ఇటీవల మరణించారు. ఆకుటుంబాన్ని శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, తెదేపా రాజాం ఇన్‌చార్జ్ కోండ్రు మురళీమోహన్ పరామర్శించారు. ఉపాధ్యాయురాలు మృతి గల కారణాలను ఆమె కుమారులు రవీంద్ర, జాస్పర్‌ను ఆయన అడిగి తెలుసుకొని వారిని ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. లంక ప్రభాకరరావు, రవి, బొంతు ప్రకాశరావు, పలువురు నాయకులు, ఎచ్చెర్ల అంబేద్కర్ విశ్వవిద్యాలయం పీడి మన్నెల శ్రీనివాసరావు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ధర్మానను కలిసిన కిమ్స్ సీఎండి బొల్లినేని





**శ్రీకాకుళం, ఆగస్టు 6 ప్రభాతవార్త** రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద రావును శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో కిమ్స్ సిఎండి డాక్టర్ బొల్లినేని భాస్కరరావు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మానను దుశ్శాలువతో సత్కరించారు. ధర్మానను కలిసిన వారిలో కిమ్స్ ఎండి బొల్లినేని, అద్విక్, సిఇఒ రామ్మోహన్, వైద్యులు సుధీర్, గూడేన సోమేశ్వరరావు, బాలమురళీ, ప్రవీణ్, సాయివివేక్ ఉన్నారు.

## సభాపతి తమ్మినేని తనయుని కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన సీఎం







**ఆమదాలవలస, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఆమదాలవలసలో శనివారం జరుగుతున్న శాసనసభాపతి తమ్మినేని సీతారాం, వాణిశ్రీ ఏకైక తనయుడు వెంకట చిరంజీవి నాగ్, మాధురి వివాహ పరిణయ వేడుక అంగరంగ వైభవంగా సాగుతుంది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న వివాహ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. తాడేపల్లి నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అక్కడ నుంచి నేరుగా హెలికాప్టర్‌లో ఆమదాలవలస చేరుకున్నారు. అనంతరం కళ్యాణ వేదిక వద్దకు సిఎం చేరుకున్నారు. వేద పండితులు మంత్రోచ్చరణలు మధ్య నవ వధూవరులను ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణ వేదిక వద్ద సుమారు 20 నిమిషాలు గడిపిన సిఎం అనంతరం వేదిక నుంచి తిరుగు పయనం అయ్యారు. సీఎం రాక సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు నిర్వహించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ, రాష్ట్ర స్టాంపులు, రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, నీటి పారుదల శాఖమంత్రి అంబటి రాంబాబు, ఐటి శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్, మత్స్య, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



**శ్రీకాకుళం రూరల్ క్రైం, ఆగస్టు 06 ప్రభాతవార్త :** శ్రీకాకుళం మండలం,పొన్నాం పంచాయతీ, బమ్మిడివానిపేట గ్రామంలో జగనన్న కాలనీ నిర్మాణంలో ఉన్న నీలంశెట్టి ఏకాశమ్మ ఇంటి ముందు భాగం మెట్ల క్రిందన సెప్టిక్ ట్యాంకులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం బోర్లాపడి దుర్వాసన రావడంతో స్థానికులు పొన్నాం విఆర్‌ఎ అప్పలసూరికి సమాచారం అందించారు. తక్షణమే విఆర్‌వో టంకాల యశ్వంత్, విఆర్‌ఎ లు కలసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో అనుమానస్పదంగా మృతి చెందిన మహిళ మృతిపై ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు మేరకు శ్రీకాకుళం రూరల్ ఎస్ఐ ఎ.విజయ్‌కుమార్, సీఐ సిహెచ్ అంబేద్కర్ లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మహిళ గులాబి రంగు చీర ధరించిందని, ఆమె మెడలో ఒక పుస్తె, నల్ల పూసలు, జత చెవిదిమ్మలు, ఎడమచేతికి 5 గాజులు ఉన్నట్లు గుర్తించారు. గుర్తు తెలియన మహిళ మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు శ్రీకాకుళం రూరల్ పోలీసులకు సంప్రదించాలని కోరారు.

## భూవివాదంపై తహాశీల్దార్‌కు ఫిర్యాదు



**కోటబొమ్మాళి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండలంలోని కన్నేవలస గ్రామానికి చెందిన కాళ్ల గణపతి కుటుంబ సభ్యులు మా ఆస్తిలో అక్రమంగా దౌర్జన్యంగా రావడమే కాకుండా మాకు బెదిరిస్తున్నారని చిన్నసాన గ్రామానికి చెందిన బలగ తులసయ్య, బలగ భాగవతిరావులు శనివారం స్థానిక తహాశీల్దార్ జె.ఈశ్వరమ్మకు ఫిర్యాదు చేశారు. మండలం కిష్టిపురం గ్రామం పరిధిలో సర్వేనెంబరు 275/14 లో ఎ.0.10 సెంట్లు జి.మెట్టు భూమిని కన్నేవలస గ్రామానికి చెందిన హనుమంతు దుర్గారావు నుంచి 1.6.2022లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని నాటి నుంచి ఆ స్థలం మా స్వాధీనంలో ఉందని ఆ ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. అయితే గత వారం రోజులుగా ఆ ఆస్థిలోకి కాళ్ల గణపతి, కాళ్ల శాంతి, కాళ్ల సంతోష్, కాళ్ల కుమార్‌లతో కలిసి మరి కొంత మంది అనుచరులతో కలిసి వచ్చి మేము కొనుగోలు చేసిన స్థలంలో అక్రమంగా ప్రవేశించి మమ్మల్ని బెదిరించి మాపై దాడికి ప్రయత్నిస్తున్నారని దీనిపై దర్యాప్తు చేసి మా స్థలంపై ఇతరులు రాకుండా భవిష్యత్తులో వారి నుంచి ఎటువంటి హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు తహాశీల్దార్‌ను కోరారు. అలాగే దీనిపై స్థానిక ఎస్సై ఖాదర్ భాషాకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. వీరిలో బి.ఎల్లయ్య, తోట సింహాచలం, తదితరులు ఫిర్యాదు ఇచ్చిన వారిలో ఉన్నారు.

## జగనన్న స్వచ్ఛ గ్రంథాలయం ప్రారంభం



**ఆమదాలవలస, ఆగస్టు 6 ప్రభాతవార్త :** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జగనన్న స్వచ్ఛ గ్రంథాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా పలు రకాల మొక్కలు నాటిపర్యావరణ పరిరక్షణలో అందరు భాగస్వామ్యం కావాలని, గ్రంథాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అది మనందరి బాధ్యత అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ అన్నారు. ప్రతినెలా మొదటి శనివారం మనం-మన గ్రంథాలయం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సువ్వారి సత్యన్నారాయణ, గ్రంథాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**సారవకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త** బాదుడే బాదుడు టీడీపీ చేపట్టిన కార్యక్రమం శుక్రవారం రాత్రి పద్మపురం కేశవలస గ్రామంలో ముగిసిన అనంతరం రాత్రి 10 గంటల నుంచి 11 గంటల సమయంలో సారవకోట గ్రామం రెల్లివీధికి చెందిన అడపా రాము (53) ఇంటికిచేరుకోవడానికి నడుచుకుంటూ వస్తుండగా అలుదు ప్రధాన రహదారి బజారు వద్ద గుర్తు తెలియని వాహనం ఎదురుగా వచ్చి ఢీకొంది. దీంతో అతని గుండెపై, తల వెనుక భాగంలో బలమైన గాయాలు తగిలాయి. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. సోదరిరాలు కూన అప్పలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని పాతపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు హెచ్‌సి కృష్ణారావు తెలిపారు.

# 'బుల్లెట్ ట్రైన్'తో వస్తున్న బ్రాడ్‌పిట్

అకాడమీ అవార్డు గెల్చుకున్న నటుడు బ్రాడ్ పిట్ మూడేళ్ల తర్వాత మళ్లీ వెండితెరపై కన్పించారు.. ప్రముఖ నటుడు బ్రాడ్ పిట్ పెద్ద స్క్రీన్‌పై మళ్లీ కన్పించిన భారీ అంచనాల యాక్షన్ కామెడీ చిత్రం బుల్లెట్ ట్రైన్... ఈచిత్రం ఆగస్టు 4న విడుదలైంది.. ఊహించిన విధంగా నటుడు మరోసారి ఉత్తేజకరమైన యాక్షన్ సన్నివేశాలు, కామెడీతోపాటు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కూడిన ఉత్తేజకరమైన రైడ్‌లో ప్రేక్షకులను తీసుకెళ్లారు..ట్రాయ్, మిస్టర్ మిసెస్ స్మిత్ వంటి బ్లాక్ బస్టర్ విన్నింగ్ సినిమాల్లో తన మాజీ భార్య ఏంజెలీనా జోలీతో నటించాడు.. ది క్యూరియస్ కేస్ ఆఫ్



బెంజమిన్ బటన్, టరాన్టినోస్ ఇన్గ్లోనియస్ బాస్టర్ట్స, మనీబాల్, ఓషన్స్, ఓషన్స్ ఎలెవన్, వంటి బ్లాక్ బస్టర్ అవార్డు విన్నింగ్ చిత్రాలలో నటించిన ప్రసిద్ధి నటుడు.. క్వెంటిన్ టరాన్టినో యొక్క అపాన్‌ఎటైమ్‌లో అకాడమీ అవార్డు గెలుచుకున్న ప్రదర్శనలను హాలీవుడ్‌లో లియోనార్డో డికాప్రియా , యాడ్ ఆస్టాతో కలిసి అందించాడు.. తన తాజా చిత్రం బుల్లెట్ ట్రైన్‌తో మరోసారి అదే మ్యాజిక్‌ను తెరపైకి తీసుకువచ్చాడు.. దేశవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది.. ఈచిత్రం పూర్తిగా థ్రిల్లింగ్‌గా హాస్యభరితంగా ఉందని ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.. డెడ్‌పూల్ 2 దర్శకుడు డేవిడ్ లీచ్ దర్శకత్వం వహించిన ఈచిత్రం కోటారో ఇసాకా యొక్క బెస్ట్ సెల్లర్ మరియా బీటిల్ ఆధారంగా రూపొందించారు.

# శాంతిటాకీస్ 'మహావీరుడు' స్టార్ట్

హీరో శివకార్తికేయన్ హీరోగా మడోన్ అశ్విన్ దర్శకత్వంలో శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వా నిర్మాణంలో ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న చిత్రం మహావీరుడు.. ఆదితి శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది..



పూజా కార్యక్రమానికి లెజండరీ డైరెక్టర్ శంకర్ ముఖ్యఅతిథిగా హాజరైన చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలిపారు.. కాగా ఇటీవలే సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఆవిష్కరించిన ఈసినిమా టైటిల్ వీడియోకు భారీ స్పందన వచ్చింది..భరత్ శంకర్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# డైమండ్ రాజా..నుంచి ఆకాశమే నువ్వని...సాంగ్ రిలీజ్

వరుణ్‌సందేశ్, డాలీషా జంటగా శ్రీ ఓబులేశ్వర ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీనివాస్ గుండ్రెడ్డి దర్శకత్వంలో తమటం కుమార్‌రెడ్డి , బి.క్రాంతి ప్రభాత్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం డైమండ్ రాజా.. ఈచిత్రం నుంచి ఆకాశమే నువ్వని... పాటను హీరో నిఖిల్ విడుదల చేశారు.. సిద్‌శ్రీరామ్, చిన్మయి శ్రీపాద అద్భుతంగా ఆలపించారు. రాంబాబు గోశాల సాహిత్యం అందించారు. నిఖిల్ మాట్లా డుతూ, ఈపాట చాలా బాగుందన్నారు.. ఇది పెద్ద విజయం సాధించాలని కోరుకుంటు



న్నానని అన్నారు. వరుణ్ చాలా బాగున్నాడని, ఒక్క హిట్‌తో మళ్లీ కమ్‌బ్యాక్ కావచ్చు అన్నారు.. డైమండ్ రాజాతో వరుణ్‌కూడ ఇండస్ట్రీని రాక్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శక, నిర్మాతలకు ఈచిత్రం యూనిట్ మొత్తానికి ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, నిఖిల్ ఈపాటను విన్నారని, అతనికిచాలా నచ్చిందన్నారు.. మాకు సపోర్ట్ ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు.. కార్యక్రమలో డాలీషా, తదితరులు మాట్లాడారు. దర్శక నిర్మాతలు మాట్లాడుతూ, కంప్లీట్ ఎంటర్‌టైనర్ అని , ఫ్యామిలీస్ అంతా హాయిఆ చూడాల్సిన సినిమా అన్నారు. సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు . త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటిస్తామన్నారు.

# కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తారు: మెగాస్టార్ ట్వీట్



సీతారామం . బింబిసార చిత్రాలపై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు కురిపించారు.. ఓ సినిమా మాస్ కమర్షియల్ అంశాలతో మాస్ ఆడియెన్స్‌ను మెప్పిస్తుంటే, మరో చిత్రం స్వచ్ఛమైన ప్రేమకథతో పొయెటిక్ లవ్‌స్టోరీతో క్లాస్ ఆడియెన్స్ హృదయాలను కొల్లగొడుతోంది.. ఇలా బింబిసార, సీతారామం రెండూ విజయవంతంగా రన్ అవుతున్నాయి.. ప్రేక్షకులు సినిమా థియేటర్లకు రావటం లేదని బాధపడుతున్న ఇండస్ట్రీకి ఎంతో ఊరటని, మరింత ప్రోత్సాహాన్ని ఇస్తూ కంటెంట్ బాగుంటే ప్రేక్షకులెప్పుడూ ఆదరిస్తారని మరోసారి నిరూపిస్తూ ఈ రెండు చిత్రాలు విజయం సాధించటం ఎంతో సంతోకరం అని పేర్కొన్నారు.. ఈసందర్భంగా యూనిట్‌కు అభినందనలు తెలిపారు.




న్యూ ఫొటో: న్యూయార్క్ నగరంలో 'బుట్టబొమ్మ' పూజా హెగ్డే


# నెగెటివ్ పాత్రలో?..



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తాజా చిత్రం'పుష్ప' క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. ఇపుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఇపుడు బన్నీ పుష్ప 2కోసం బిజీగా ఉన్నారు. ఇదిలా ఉండగా పుష్ప-2 లో నటించే హీరోయిన్ కోసం పలు గాసిప్స్ చోటు చేసుకుంటున్నాయి. .ఇదే విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.. సీనియర్ హీరోయిన ప్రియమణి పుష్ప-2లో నటించనుందని సమాచారం.. ఇందులో ఆమెది నెగెటివ్ పాత్ర అని తెలిసింది.పుష్ప-2లో మరో పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ ఉందని, ఆ క్యారెక్టర్‌లో విజయ్ సేతుపతి విలన్‌గా కన్పించనున్నారు.. విజయ్ సేతుపతి పుష్ప పార్ట్1లోనే నటించాల్సి ఉంది. అయితే, అపుడు కుదరలేదు.. ఏదిఏమైనా,..అల్లు అర్జున్‌నటన ఓరేంజ్‌లో ఉంటుందని తెలిసింది..

# 'లైగర్' నుంచి మూడో సింగిల్


పాన్‌ఇండియా స్టార్ విజయ్ దేవరకొండ, పాత్ బ్రేకింగ్ డైరెక్టర్ పూరీజగన్నాథ్ క్రేజీ కాంబినేషన్‌లో పాన్‌ఇండియా ప్రాజెక్టు లైగర్.. ఆగస్టు 25న విడుదల కానుంది.. ది గ్రేట్ మైక్ టైసన్ ఈ సినిమాతో ఇండియన్ సినిమాలో అరంగేట్రం చేస్తున్నారు..ఇటీవల విడుదలైన ట్రైలర్, రెండు సింగిల్స్, భారీ హైప్, అంచాలను పెంచాయి.. దేశం మొత్తం ఎదురుచూస్తున్న ఈచిత్రం ప్రమో షన్స్



ప్రస్తుతం జోరుగా సాగుతూన్నయి.. ఈచిత్రంలో మూడో పాట ఆఫత్ తాజాగా విడు దలైంది.. అందమైన బీచ్ హౌస్ నేపథ్యలో చిత్రీకరించిన ఈ పాట ప్రేక్షకలను మెస్మరైజ్ చేసింది.. రమ్యకృష్ణ తన కొడుకు విజయ్ దేవరకొండకు అమ్మాయిలతో జాగ్రత్తగా ఉండమని చెప్పటం, విజయ్, అనన్య ఇంటి నుంచి బయటకు వచ్చి బీచ్‌కు వెళ్లటం లవ్లీగా ఉంది..విజయ్, అనన్యల కెమిస్ట్రీ సిజిలింగ్‌గా ఉంది.. విజయ్ సూపర్ హ్యాండ్సమ్‌గా కన్పింస్తుంటే అనన్య నాజూకు అందాలు ఆకట్టుకున్నాయి. డాన్స్‌లు కూడ అందంగా ఉన్నాయి. తెలుగు పాటని సింహా, శ్రావణ భార్గవి ఆలపించిన తీరు అద్భుతంగా ఉంది.. పూరి కనెక్ట్స్ , ధర్మప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మించాయి.. పూరి జగన్నాథ్, చార్మీకౌర్, కరణ్ జోహార్ , అపూర్వ మెహతా సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు.

# ఘనంగా శ్రీ ఇష్ట కామేశ్వర క్రియేషన్స్ లోగో లాంచ్

దర్శకత్వ శాఖలో మంచి అనుభవం కలిగి, ప్రేమంటే సులువు కాదురా..చిత్రంతో దర్శకుడిగా పరిచయమై తొలి చిత్రంతోనే ప్రతిభను నిరూపించుకున్న యువ ప్రతిభాశాలి చందా గోవిందరెడ్డి. నిర్మాతగా మారుతున్నారు. స్వీయ దర్శకత్వంలో యాక్షన్‌ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.. తన సొంతూరులోవిలసిల్లుతున్న శ్రీ ఇష్టకామేశ్వరస్వామి పేరిట శ్రీ ఇష్ట



కామేశ్వర క్రియేషన్స్ నిర్మాణ సంస్థను ఏర్పాటుచేశారు. లోగోను సంచలన దర్శకుడు వివి వినాయక్ ఆవిష్కరించారు.. సీనియర్ ద్శకుడు కె.సాగర్ తదితరులు అభినందనలు, ఆశీస్సులు తెలిపారు. ఈసందర్భంగా వినాయక్ మాట్లాడుతూ, ఈబ్యానర్ అంచెలంచెలుగా ఎదిగి టాలీవుడ్‌లో అగ్రనిర్మాణ సంస్థల జాబితాలో చోటు సంపాదించుకోవాలని అన్నారు. ఈచిత్రం వివరాలను త్వరలో తెలియజేస్తామని గోవిందరెడ్డి తెలిపారు.. ప్రముఖ దర్శకులు సుబ్బారెడ్డి, సీనియర్‌కోడైరెక్టర్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది: కృతిశెట్టి

నితిన్ తాజా చిత్రం మాచర్ల నియోజకవర్గం.. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. శ్రేష్ఠమూవీస్ పతాకంపై సుధాకర్‌రెడ్డి, నికితా రెడ్డి నిర్మిస్తున్నారు.. రాజశేఖర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హీరోయిన్ కృతిశెట్టితో ఇంటర్వ్యూ విశేషాలు. ఈ ఆదివారం మీకోసం..



**కరోనా తర్వాత టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేయటం ఎలా అన్పిస్తోంది?**

నాలోని ప్రతిభను గుర్తించి అవకాశాలు ఇస్తున్న దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు.. వరుస సినిమాలు చేయటాన్నిచాలా ఎంజాయ్ చేస్తున్నాను..

**వరుస సినిమాలు చేయటం వల్ల మీ కెరీర్‌కు ఉపయోగపడే కథలు ఎంచుకుంటున్నారా?**

నేను వచ్చి ఏడాదే అవుతుంది.. రాంగ్‌చాయిస్ ఉంటుందని అనుకోను..నాకు వర్క్ అంటే ఇష్టం. వర్క్‌లేకపోతేనే రాంగ్ అన్పిస్తుంది.. ఎపుడు షూటింగ్‌కి వెళ్దామా అన్పిస్తుంది.. కథ విన్నపుడే ఒక నమ్మకం వస్తుంది.సినిమా ప్రేక్షకులకు వినోదం పంచుతుందని అన్పిస్తుంది.. అలా అనుకునే నేను చేస్తాను.. ఫలితంపై నాకు ఎలాంటి రిగ్రేట్ ఉండదు. ఏదైనా లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ గానే తీసుకుంటాను.

**మాచర్ల నియోజకవర్గంలో మీ పాత్ర?**

ఈచిత్రంలో నా పాత్ర పేరు స్వాతి.. సింపుల్ అండ్ ఇన్నోసెంట్ ..అలాగే స్వాతి పాత్రలో షేడ్స్ ఉంటాయి.. సీన్‌ను బట్టి ఒక్కో షేడ్ బయటికి వస్తుంది.. నా పాత్ర చాలా బ్యూటిఫుల్‌గా ఉంటుంది. కథలోనా పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుంది.

**ఈచిత్రం కథ ఎలా ఉండబోతోంది?**

కథ గురించి అపుడే ఎక్కువ చెప్పకూడదు.. కానీ, నేను విన్న వెంటనే ఓకే చెప్పిన స్క్రిప్టు ఇది.. ఇది చాలా అద్భుతమైన కథ. సినిమాచాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది.. పొలిటికల్ టచ్‌తోపాటు మంచి సాంగ్స్ కామెడీ, యాక్షన్ అన్నీ మంచి ప్యాకేజీగా ఉంటుంది.. తెలుగు ప్రేక్షకులు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ ఎంతగానో ఇష్టపడతారు.. ఈచిత్రం ఒక లాంగ్ వీకెండ్‌లో వస్తోంది.. ఫ్యామిలీస్ అంతా థియేటర్‌కు వచ్చి ఎంజాయ్ చేస్తారు.

**దర్శకుడు రాజశేఖర్‌రెడ్డి గురించి ?**

రాజశేఖర్ గారు చాలా కూల్ పర్సన్.. ఎపుడూ కోపం రాదు.. చిరాకు పడరు. సీన్ చెప్పటానికి చాలా ఎక్సయిట్ అవుతుంటారు ప్రతిసీన్‌నుచాలా క్లియర్‌గా చెబుతారు. తొలిసారి దర్శకుడిగా అన్పించరు.. ఆయనతో వర్క్ చేయటం మంచి ఎక్స్‌పీరియన్స్ . మరో సినిమా ఎపుడు చేస్తారని అడుగు తుంటాను... ఆయనకి గొప్ప విజయాలు దక్కాలని కోరుకుంటున్నాను.

**లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేసే ఆలోచన వచ్చిందా?**

ఇప్పటికి ఆ ఆలోచన రాలేదు. అది చాలా బాధ్యతతో కూడుకున్న అంశం.. దర్శక, నిర్మాతలు బలమైన నమ్మకం కలిగించినపుడు దాని గురించి ఆలోచిస్తాను.. ఉప్పెన తర్వాత అలాంటి రోల్స్ వచ్చాయి. కానీ సిమిలర్‌గా ఉంటాయని చేయలేదు.

**సినిమాలు కాకుండా వేరే లక్ష్యాలు ఏమైనా ఉన్నాయా?**

నాకు చిన్నప్పటి నుంచి ఎన్జీఓ స్టార్ట్‌చేయాలని ఉండేది.. త్వరలోనే మొదలుపెడతానని అనుకుంటున్నాను.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

సూర్య గారితోఒక సినిమా అలాగే నాగచైతన్యతో మరోసినిమా ..ఇంద్రగంటి గారి సినిమా... ఇంకొన్ని కథలు చర్చల్లో ఉన్నాయి.

# రేషన్ సరుకులు అందించిన డిప్యూటీ సీఎం



**సాలూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** వైఎస్సార్ ప్రభుత్వంలో పేదవారు ఆకలితో ఉండకూడదని ప్రతి నెల అందిస్తున్న రేషన్ సరుకులు వాహనం వద్ద సాక్షాత్తూ డిప్యూటీ సిఎం రాజన్న దొర వృద్ధురాలికి బియ్యం, కందిపప్పు అందిస్తూ సక్రమంగా అన్ని సరుకులు అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులతో కొద్దిసేపు ముచ్చటించారు. శనివారం ఉదయం పట్టణ 27వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కౌన్సిలర్ బి.గౌతమి, సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి వారికి అందిన సంక్షేమ పథకాలు వలంటీర్ వివరిస్తుంటే డిప్యూటీ సిఎం ఏవైనా సమస్యలుంటే చెప్పాలని వెంటనే వాటిని పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఏ ప్రభుత్వంలోని ప్రజలకు ఇన్ని సంక్షేమ పథకాలు అందలేదని, ఒక్క వైఎస్సార్ ప్రభుత్వంలోనే ప్రజలకు ఇన్ని సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని అందరూ ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకర రావు, వైస్ చైర్మన్లు వంగపండు అప్పలనాయుడు, జరజాపు దీప్తి, సూరిబాబు, రాపాక మాదవరావు, గిరి రఘు, వెంకటరమణ, పప్పల లక్ష్మణ, మధు, ఎం.అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల పోషణపై తల్లులు జాగ్రత్త వహించాలి



**వేపాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త :** రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న ఈ రోజుల్లో పిల్లల పోషణపట్ల తల్లులు ప్రత్యేక దృష్టిసారించాలని, తల్లిపాలతోనే పిల్లల్లో ఆరోగ్యవంతైన పెరుగుదల ఉంటుందని కొత్త వలస మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి అన్నారు. మండలంలోని నీలకంఠరాజపురం గ్రామంలో ప్రపంచ తల్లిపాలవారోత్సవాలను పురస్కరించుకుని శనివారం నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడుతూ బిడ్డకు పాలిస్తే ఆరోగ్యం, అందం చెడుతుందన్న బావన కొంతమంది తల్లుల్లో ఇంకా ఉందని పాలివ్వడం వలన ఉభయులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అపోహలు వీడి ఆరు నెలల వరకు తల్లిపాలివ్వాలని కస్తూరి సూచించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రామకృష్ణమ్మ మాట్లాడుతూ తల్లులు పిల్లలకు పాలివ్వడం వల్ల క్యాన్సర్ వంటి రోగాలు సోకవన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉండవచ్చన్నారు. ఈ ర్యాలీలో నీలకంఠరాజపురం, చినగుడిపాల సర్పంచ్‌లు జి.దేవి, బి.రామునాయుడు, ఆరోగ్యకర్యకర్త పుష్పరాణి, ప్రియాంక, అంగన్వాడీ కార్యకర్తలు, రమాబాయి, బి.నాగమణి తదితరులతో పాటు సెక్టార్ పరిధిలోని 26 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ సర్కార్‌ని గద్దె దించడమే ధ్యేయం కావాలి



**గరివిడి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ప్రజలపై భారం వేసిన జగన్ సర్కార్‌ని గద్దె దించేటంతవరకు ప్రతీ ఒక్కరూ అలుపెరగని విధంగా పోరాటం చేయాలని జిల్లా టిడిపి రైతు అద్యక్షులు పైలబలరాం ప్రజానీకానికి పిలుపునిచ్చారు. నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీలు ఆర్టీసీ చార్జీలతో పాటు అన్ని చార్జీలు మోత మోగించిన జగన్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాల్సిన సమయం అసన్నమైందన్నారు. మండలంలోని మందిరవలస, ఏనుగువలస గ్రామాల్లో బాదుడే బాదుడే కార్యక్రమం పేరిట నిరశన వెళ్లగక్కారు. ప్రతీ ఇంటి తలుపు తట్టి జగన్ ప్రభుత్వ అకృత్యాలు పెంచిన ధరలు వివరాలుతో కూడిన ప్రతిని అందించారు. ప్రతీ ఒక్కరూ జగన్ ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని బలరాం కోరారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పిలుపుతో జిల్లా టిడిపి అద్యక్షులు కిమిడి నాగార్జున ఆదేశాలు మేరకు చేపట్టిన బాదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో గరివిడి మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు సారేపాక సురేష్, ఉపాధ్యక్షుడు యజ్జిపురపు సత్యం, దేశం నాయకులు శంభాన సత్యనారాయణ, మన్నెపుర సూర్యనారాయణ, శనపతి ఆదినారాయణ, మహంతి సూర్యనారాయణ, వెంపడాపు బాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే బడ్డుకొండ



**పూసపాటిరేగ, ఆగస్టు 6 ప్రభాతవార్త :** కుమిలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బడుగు బలహీన మైనార్టీ వర్గాల ప్రజలు ఏ పార్టీకి చెందిన వారైనా సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ ప్రదాన లక్ష్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పతివాడ అప్పలనాయుడు, ఎంపిపి మహంతి కల్యాణి, జడ్పీటీసీ మహంతి సీతాలక్ష్మి, మండల వైఎస్సార్ సిపి నాయకులు మహంతి శ్రీను, సత్యనారాయణరాజు, మహంతి జనార్ధన్, ఆకుల మహాలక్ష్మినాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధుపాడ సర్పంచ్ అప్పారావుకు టిడిపి నేతల పరామర్శ



**నెల్లిమర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండలంలోని మధుపాడ గ్రామ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు నల్లం అప్పారావు,ఆయన కుమారుడు మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావులను టిడిపి సీనియర్ నాయకులు శనివారం పరామర్శ చేశారు. అప్పారావు అల్లుడు రెడ్లం సింహాచలం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పార్టీ సీనియర్ నాయకుడు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావుతో పాటు భోగాపురం సిహెచ్‌సి అభివృద్ధి కమిటి మాజీ చైర్మన్ పతివాడ తమ్మినాయుడు,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర అదికార ప్రతినిధి పోతల రాజప్పన్న తదితరులు శనివారం మధుపాడ వెళ్లి అప్పారావును, ఆయన కుమారుడు శ్రీనివాసరావును ఓదార్చారు. మనోధైర్యంతో ఉండాలని సూచించారు. తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సారిపల్లి బాబూరావు,తాడ్డి సత్యనారాయణ,తోట రమేష్, బొంతు అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

# సేంద్రియ ఎరువులతో రైతులకు ఎంతో మేలు

**మెంటాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండలంలోని బుచ్చిరాజుపేట గ్రామంలో మండల వ్యవసాయాధికారి గోకుల్‌కృష్ణ ఆధ్వర్యంలో శనివారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరినారుమల్లో వరి నారిని బీజ అమృ తంతో శుద్ధి చేసిన తరువాత వరినాట్లు వేస్తే నెల రోజులు వరకు ఎటువంటి తెగుళ్ళు రావని రైతులకు సూచనలిచ్చారు. దీనివలన పంట అధిక దిగుబడి వచ్చి రైతులకు లాభదాయకమైన దిగుబడి వస్తుందని రైతులు ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడుకున్న మంచి ఫలితాలను అందుకుంటారని తక్కువ పెట్టుబడి పెడుతూ ఎక్కువ లాభం వచ్చే విధంగా సేంద్రీయ ఎరువులు వాడటం వలన తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చని సేంద్రీయ ఎరువుల వాడకం వలన రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హేమంత్, ఐసిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలలో సీఎం చరిత్ర సృష్టించారు



**శృంగవరపుకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలోనే ముఖ్యమంత్రి జగన్ చరిత్ర సృష్టించారని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స తెలిపారు. శనివారం ఎస్.కోట లోని ఆకుల డిపోవద్ద ఎస్.కోట నియోజకవర్గం వైసిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అద్యక్షతన భారీ బహిరంగసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొత్స ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజలు సంక్షేమమే ధ్యేయంఠ ముఖ్యమంత్రి జగన్ పరిపాలన చేస్తున్నారన్నారు. ముఖ్యంగా విద్య,వైద్యం కోసం ప్రతీ ఏటా బడ్జెట్‌లో వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారన్నారు. అదేవిధంగా రైతు సంక్షేమం, అభివృద్ధికోసం అనేక పథకాలు అమలు చేశారన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పార్టీలకతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇలా ప్రజలు కోసం అనేక సంక్షేమ పథకాలను సిఎం జగన్ అమలు చేస్తుంటే పథకాలపై టిడిపి పార్టీ బురదజల్లే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో టిడిపి పార్టీ మూతపడిపోయిందని ఆ పార్టీ కోసం మాట్లాడటం అనవసరమన్నారు. ప్రస్తుతం చందబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఇక ప్రతీ ఒక్కరూ వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వచ్చే ఎన్నికల్లో 175/175 సీట్లు వచ్చేలా అందరం కృషి చేయాలని మళ్ళీ సిఎంగా జగన్‌ను గెలిపించాలని మంత్రి బొత్స కోరారు. జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ నవరత్నాలే జగనన్నకు ఆయుధమని, ముఖ్యమంత్రి మరోసారి జగన్‌ను ప్రజలే గెలిపిస్తారని ఆయన తెలిపారు. కేవలం మూడేళ్ళ పరిపాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో సిఎం జగన్ అమలు చేసి చూపించారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి, జిసిసి చైర్మన్ శోభాస్వాతిరాణి, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు పాల్గొని ప్రసంగించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి ఆధ్వర్యంలో ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన సుమారు వెయ్యి మంది కార్యకర్తలు వైసిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంఠ మంత్రి బొత్స వీరందరికీ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. వైసిపి పార్టీకి ఎస్.కోట నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నావంతు కార్యకర్తలతో కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే హైమావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోటవర్గానికి చెందిన ఎంపిపిలు, జడ్పీటీసీలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైస్ ఎంపిపిలు, పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ గోరంట్ల మాదవ్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలి



**కొత్తవలస, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మహిళలతో అసభ్యకరంగా వ్యవహరించిన ఎంపీ గోరంట్ల మాదవ్‌ను పార్లమెంటరీ ప్రివిలేజ్ కమిటీ వెంటనే ఎంపి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని ఎస్.కోట నియోజకవర్గ ఇన్‌చార్జి కోళ్ళ లలిత కుమారి డిమాండ్ చేశారు. శనివారం నియోజకవర్గ ఇన్‌చార్జి కోళ్ళ లలితకుమారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎం.పి గోరంట్ల మాదవ్ దేశం సిగ్గుపడేలా ఒక మహిళతో దిగంబరంగా, అసభ్యకరమైన చేష్టలతో వికృతంగా మాట్లాడిన తీరు దారుణమని ఆమె విమర్శించారు. ఇటువంటి గోరంట్ల మాదవ్‌ను వెంటనే జగన్ పార్టీ నుంచి తొలగించానలి, అలా చేయకుంటే జగనన్నను ప్రజలు క్షమించరని హెచ్చరించారు. వికృత మనస్తత్వం గల నాయకులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెంచి పోషిస్తుందన్నారు. గతంలో అవంతి శ్రీనివాస్, అంబటి రాంబాలు మహిళలతో అసభ్యకరంగా వ్యవహరించారని, ఇప్పుడు గోరంట్ల మాదవ్ మరీ వికృతంగా ప్రవర్తించారని అన్నారు. ఒక మహిళ పట్ల ఎం.పి గోరంట్ల మాదవ్ ఎంతో అసభ్యకరంగా ప్రవర్తిస్తే మహిళా హోంమంత్రి, మహిళా కమిషనర్ చైర్మన్ ఏం చేస్తున్నారని లలితకుమారి ప్రశ్నించారు. వైసిపి నాయకుల తీరు దారుణంగా ఉంటుందని ఆయన ఘాటుగా విమర్శలు చేశారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ మాట్లాడుతూ మహిళల పట్ల వైసిపి నాయకులకు ఏ మాత్రం గౌరవం లేదని ఈ సంఘటనలు స్పష్టం చేస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని చెప్పారు. సమావేశంలో తెలుగుదేశం ఎల్.కోట మండల పార్టీ అద్యక్షులు చొక్కాకుల మల్లునాయుడు, కొట్యాడ ఈశ్వరరావు, అక్కిరెడ్డి రమణ, గేదెల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సాగు చేయడానికి సాంకేతిక పరికరాలు



**పాచిపెంట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేయడానికి రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించడం వలన రైతులకు డబ్బులు ఆదా, సమయం కలిసి వస్తుందని మండల వ్యవసాయాధికారి కె.తిరుపతి రావు రైతులకు సూచించారు. మండలంలో విశ్వనాథపురం గ్రామంలో శనివారం ఒక రైతు పత్తి చేన్లో పురుగులు నివారించేందుకు పురుగుల మందును డ్రోన్ల సహాయంతో పిచికారి చేసి రైతులకు సూచించారు. పత్తిపంటలో పురుగులు నివారించడానికి రైతులు పురుగులు మందలు పిచికారి చేయడానికి ఎకరానికి సుమారుగా గంట సమయం పడుతుందని ఈ డ్రోన్లుతో పురుగుల మందు పిచికారి చేయడానికి ఎకరానికి సుమరుగా గంట సమయం పడుతుందని ఈ డ్రోన్లుతో పురుగుల మందులు పిచికారి చేయడానికి ఎకరానికి సుమారుగా గంట సమయం పడుతుందని ఈ డ్రోన్లతో పురుగుల మందు పిచికారి చేసినట్లయితే పది నిముషాల్లో ఎకరా పత్రి పంటలో పిచికారి చేయవచ్చని ఆయన రైతులకు తెలిపారు. ఈ సాంకేతిక విధానం వలన రైతులకు చాలా లాభదాయకమని ఆయన తెలిపారు. పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో కచ్చితత్వానికి ప్రతీకగా వ్యవసాయం రంగంలో డ్రోన్ టెక్నాలజీ అవశ్యకత ఎంతైనా ఉందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. రానున్న రోజుల్లో ఈ టెక్నాలజీ వ్యవసాయంలో అంత ర్భాగంగా మారనుందని తెలిపారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా డ్రోన్ టెక్నాలజీ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రతీ మండలానికి ఎంపిక చేసిన మూడు రైతు భరోసా కేంద్రాలలో కష్టం హైరింగ్ సెంటర్ ద్వారా రాయితీపై డ్రోన్లను పంపణీ చేయడానికి చర్యలు చేపడుతుందని అన్నారు. ఆసక్తిగల రైతులు ఉద్యాన పంటలలో పిచికారికి ఆసక్తి చూపించే రైతులు 9701130934నెంబర్‌కు కాల్ చేస్తే వారి డ్రోన్ అందుబాటులో వివరాలు తెలియేజేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ముగడ గ్రామంలో పొలంబడి కార్యక్రమం



**బాడంగి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండలంలోని ముగడ రైతు భరోసా కేంద్రం పరిధిలో డాక్టర్ వై.ఎస్.ఆర్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారి కె.శిరీష ఆధ్వర్యంలో యామల సత్య నారాయణ పొలంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో వరుసలులో వరినాట్లు వేయించడం జరిగింది. వరుసలలో వరినాట్లు వేయడం మొక్కలకి కావాల్సిన గాలి, వెలుతురు సమపాల్లో అంది తెగుళ్ళు, పురుగులు రాకుండా అరికట్టవచ్చని తెలియజేశారు. అలాగే వరినాట్లు వేసే ముందు వరినారు కొనలను త్రుంచడం ద్వారా పీక పురుగును అరికట్టవచ్చని తెలియజేశారు. అలాగే రైతులు అందరూ కూడా ఈ నెల 10లోగా పిఎం కిసాన్ ఇకెవైసి చేసుకుంటేనే 12వ విడత డబ్బులు రైతులు ఖాతాలో జమ అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి జి.పుష్పలత, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎ.ప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై.ఈశ్వరరావు, వై.సత్యనారాయణ, ఇతర రైతులు పాల్గొన్నారు.


విజయనగరం వార్త
25
ఆదివారం, 07 ఆగస్టు 2022
పార్వతీపురం మన్యం


# శిక్షణకు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలి




– జెడ్పీ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

**విజయనగరం (ప్రభాత వార్త) :** ప్రభుత్వం ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని యువత వృద్ధిలోకి రావాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. డిఆర్‌డిఎ, సీడాప్ ద్వారా హోటల్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ పొందిన 116 మందికి, స్థానిక డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో శనివారం సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ యువతకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ప్రతీ ఒక్కరూ చదువు కొనేవిధంగా అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన తదితర పథకాలను అమలు చేస్తోందన్నారు. ఆత్మగౌరవంతో యువత తమ కాళ్లమీద తాము నిలబడేటట్టు చేసేందుకు ఇలాంటి అత్యుత్తమ శిక్షణ దోహదపడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సి.హెచ్.వెంకటలక్ష్మి, డిఆర్‌డిఎ జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మార్టిన్ లూథర్, ఇతర అధికారులు, సిబ్బంది, శిక్షణా సంస్థలు, హోటల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'నడిపల్లి' నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

## టిడిపి నాయకుల డిమాండ్ – దిశ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం



**విజయనగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** పూసపాటిరేగ మండలం నడిపల్లి సర్పంచ్ లంకలపల్లి గాయత్రిపై దాడి చేసిన వైసిపి నాయకులను అరెస్టు చేయకపోవడం దారుణమని టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, కర్రోతు బంగార్రాజు, పతివాడ తమ్మినాయుడు, కంది చంద్రశేఖర్, నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, ఆరోపించారు.దాడి జరిగి మూడు రోజులు కావస్తున్నా పోలీసులు ఇంతవరకు నిందితులను అరెస్టు చేయకపోవడం విచారకరమని వారు అన్నారు. పోలీసుల తీరుకు నిరసనగా విజయనగరం దిశ పోలీస్ స్టేషన్ ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు రవిశేఖర్, ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దిశ పోలీస్ స్టేషన్ సిఐకు వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా రవిశేఖర్, ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పోలీసులు తీరును తప్పుబట్టారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు.పోలీసులకు ఫిర్యాదు చేసి మూడు రోజులు గడుస్తున్నా పోలీసుల్లో చలనం లేకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. అంతకు ముందు పార్టీ నాయకులు అందరూ మహారాజ కేంద్ర ఆసుపత్రికి వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్ గాయత్రిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రవిశేఖర్, ఆనంద్ కుమార్‌లతో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, మాజీఎంపీపీ కంది చంద్రశేఖరరావు, పతివాడ తమ్మినాయుడు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పతివాడ తారకరామానాయుడు, పూసపాటిరేగ మాజీ జెడ్‌పిటిసి ఆకిరి ప్రసాదరావు,విక్రమ్ జగన్నాధం,జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, మహంతి శంకరరావు,ఇజ్జురోతు ఈశ్వరరావు, మహిళా నాయకురాళ్లు చిల్ల పద్మావతి,సుహాసిని, కింతాడ కళావతి,నరవ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆరికతోట ప్రజలకు ఎవైర్‌నెస్ కార్యక్రమం




**రామభద్రపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల ఆరికతోట గ్రామంలో జరిగిన హత్య, కొట్లాటలను పురస్కరించుకుని గత సన్నివేశాలను మనసులో ఉంచుకుని తప్పులు పునరావృతం కాకూడదని గ్రామస్తులను పెద్దలను పిలిచి సి.ఐ తిరుమలరావు, ఎస్.ఐ కృష్ణమూర్తి హెచ్చరించారు. కక్షల వలన కుటుంబాలు నాశనమవుతాయని ఇలాంటి దుశ్చర్య మంచిది కాదని హితవు పలికారు. ఆరికతోట గ్రామ ప్రజల శ్రేయసుస కోసం, శాంతి కమిటీని ఏర్పాటు చేశారు. ఇకపై శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదని పెద్దలకు, గ్రామస్తులకు హితవు పలికారు.

# సమస్యల పరిష్కరానికి న్యాయ అవగాహన సదస్సు దోహదం



**కురుపాం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కరించకోవటానికి న్యాయ అవగాహన సదస్సులు ఎంతగానో దోహద పడతాయని లీగల్ ఆడ్వయిజర్ కమిటీ చైర్మన్, కురుపాం ప్రదాన న్యాయ మూర్తి ఇ.ఆంజనేయులు అన్నారు. శనివారం గుమ్మలక్ష్మీపురంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళలపై బాలికలపై ఇటీవల పలు అత్యాచారాలు జరుగుతున్నా చట్టాలు చాలా కట్టుదిట్టంగా ఉన్నాయన్నారు. రాజీయే రాజమార్గమని కాబట్టి ఏ సమస్యలు కేసులు ఉంటే లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎస్.ఐ శేషుభూషన్, లోక్‌అదాలత్ సభ్యులు గోదారి వెంకటరావు, ఎఎల్‌ఒ కోటేశ్వరరావు, సర్పంచ్ గౌరి శంకర రావు, వై.ఎస్.ఎంపిపి శేఖర్ తదితర గ్రామస్తులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# దేశభక్తి గీతాలపై పాటల పోటీలు




**పార్వతీపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** అజాద్ కా అమృత మహోత్సవాల్లో భాగంగా ఆరోతరగతి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి గీతాలపై జిల్లాస్థాయి పాటలు పోటీ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ పాటల పోటీ కార్యక్రమానికి జిల్లాలో 15 మండలాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి మండలం నుంచి ఎంపిక చేసిన ముగ్గురు విద్యార్థులు చొప్పున 45 మంది ఈ పోటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విద్యార్థినీ విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం రోజు బహుమతి ప్రదానం ఉంటుందని జిల్లా విద్యాధికారి పి.బ్రహ్మాజీరావు తెలిపారు. ఈ పోటీ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు, సహాయ సంచాలకులు సుమబాను, పార్వతీపురం, సాలూరు సంగీత ఉపాధ్యాయులు, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

7-8Pg10:Layout 1 8/7/22 12:53 AM Page 1



ఆట



# ఇంగ్లండ్‌పై భారత్ సూపర్‌విక్టరీ

## ఫైనల్స్‌కు ప్రవేశించిన టీమిండియా ఉమన్



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌గేమ్స్‌లో టీమిండియా మహిళల జట్టు అద్భుత విజయం అందుకుంది. సెమీఫైనల్‌మ్యాచ్‌లోభారత మహిళల జట్టు నాలుగుపరుగుల తేడాతో విజయం సాధించింది. 165 పరుగుల విజయంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 20 ఓవర్లలో ఆరువికెట్లకు 160 పరుగులుమాత్రమేచేసింది. భారత్‌సూపర్‌విక్టరీని నమోదు చేసింది. స్నేహ్‌రాణా రెండు వికెట్లతో భారత విజయంలో కీలకంగా నిలిచింది. భారత్ ఆదివారం జరిగే గోల్డ్‌మెడల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. ఛేదనలో ఇంగ్లండ్ జట్టు దూకుడుగా ఆరంభించింది. సోఫియా డంక్లీ 19, డానివ్యాట్ 35 దూకుడుగా ఆడారు. సూపర్‌ఫామ్‌లో ఉన్న రేణుకసింగ్ వేసిన తొలి ఓవర్‌లో ఏకంగా 15 పరుగులు రాబట్టారు. సోఫియా ఔట్ అయ్యాక అలైస్ 13 వెంటనే ఔట్ అయింది. అయినా కెప్టెన్ నాట్ స్కీవర్ 41తో కలిసి వ్యాట్ జట్టును ముందుకు నడిపించింది. అయితే అనవసరపు షాట్‌కు యత్నించి డానివ్యాట్ పెవిలియన్‌కు చేరింది. ఇక భారత్ బౌలర్లు కమ్‌బాక్‌తో స్కీవర్,జోన్స్ 31పరుగులతో నెమ్మదించారు. భారత ఫీల్డర్లు మెరుపు ఫీల్డింగ్‌తో వీరిద్దరూకూడా క్రీజును వీడారు. చివరి ఓవర్‌లో ఇంగ్లండ్ విజయానికి 14 పరుగులు అవసరం అయితే బౌలింగ్‌కు స్నేహ్‌రాణా వచ్చింది. తొలిబంతికి పరుగులు ఇవ్వని రాణా తర్వాతి బంతికి సింగిల్ ఇచ్చింది. ఇకమూడో బంతికి కేథరిన్‌బ్రంట్‌ను స్నేహ్‌రాణా బోల్తాకొట్టించింది. చివరి మూడు బంతులకు 11 పరుగులు అవసరం అయితే నాలుద్దైగు బంతులకు కేవలం రెండు పరుగులుమాత్రమే ఇచ్చింది. చివరిబంతిని సిక్సర్‌గా మలచిన ఎకెల్‌స్టోన్ ఓటమి అంతరాన్ని తప్పించిందే తప్ప భారత్ విజయం అడ్డుకోలేకోయింది. తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా వుమన్ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 164 పరుగులుచేసింది. స్మృతి మంధాన 32 బంతుల్లో 61 పరుగులుచేసింది. ఎనిమిది ఫోర్లు, మూడు సిక్సులుసాధించింది. ఆరంభంలో రెచ్చిపోతే చివరిలో జెమీమా రోడ్రిగ్స్ 31 బంతుల్లో 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. ఏడు ఫోర్లు ఉన్నాయి. సూపర్‌ఫినిష్‌తో మ్యాచ్ గెలిపించింది. కీలకపోరులోభారీ స్కోరును అందుకున్న ఇంగ్లండ్ బౌలర్లలో కెంప్ రెండు వికెట్లు తీసింది.

# అంపైర్ల నిర్ణయంతో భారత్‌కు ఓటమి!

**బర్మింగ్‌హామ్:** ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్ వేదికగా సాగుతున్న కామన్వెల్త్‌గేమ్స్ 2022లో భారత్ అంచనాలకు మించి రాణిస్తోంది. పతకాల పంట పండిస్తోంది. పతకాల పట్టికలో తొలిఐదు స్థానాల్లో నిలిచిందంటే భారత్‌క్రీడాకారుల దూకుడు అర్థం అవుతోంది. సుమారు అన్ని ఈవెంట్లలోనూ మెడల్స్ కొల్లగొడుతోంది. వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్, రెజ్లింగ్‌లలో పతకాలు అందాయి. ఇప్పటివరకూ 26 మెడల్స్ భారత్ తన ఖాతాలో వేసుకుంది. హాకీలో కూడా భారత మహిళాజట్టుకు తిరుగుండదని భావించినా అనూహ్య మార్పులు వెంటాడాయి. ఫైనల్స్‌కుచేరే అవకాశం దూరం అయింది. ఫైనల్స్‌కు చేరి ఉంటే పసిడి లేదా వెండిపతకం ఖాయం అయ్యేది. ఇపుడు ఆఛాన్స్‌లేదు. సెమీఫైనల్స్‌లో గెలిస్తే రజతంతో సరిపెట్టుకోవాలి. భారత్‌ను ఓడించి ఫైనల్స్‌లో అడుగుపెట్టిన ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌తో తలపడాల్సి ఉంది. రెండో సెమీఫైనల్స్‌లోభారత్‌న్యూజిలాండ్‌తో తలపడుతుంది. రజతపతకాన్ని ఖాయంచేసే మ్యాచ్‌ఇది. సెమీఫైనల్స్‌లో ఆస్ట్రేలియా వుమన్స్ హామీ ఆడిన తీరు అంపైరింగ్ వ్యవహారం వివాదాస్పదమైంది. దీనిపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. పెనాల్టీషూటౌట్‌లో అంపైర్లు తీసుకున్న నిర్ణయమే భారత జట్టు ఓటమికి కారణమైందంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. చీటింగ్ అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్‌మీడియాలోట్రెండ్ అవుతోంది. ఆస్ట్రేలియా ప్లేయర్లు తొండాట ఆడారని దానికి అంపైర్లు వత్తాసుపలుకుతున్నారని నెటిజన్లు ఆరోపించారు.పెనాల్టీ షూటౌట్‌లో 3:0 గోల్స్‌తేడాతో భారత్‌ను ఓడించింది. మ్యాచ్ 16వ నిమిషంలో ఆస్ట్రేలియా అటాకింగ్ ప్లేయరక్ష్ రెబెక్కాగ్రేనియర్ తొలిగోల్ సాధించింది. 49వ నిమిషంలో స్టార్‌స్ట్రైకర్ వందన కటారియా గోల్‌సాధించింది. 1:1తో స్కోరును సమంచేసింది. చివరినిమిషంలో ఆసీస్ రెండు పెనాల్టీకర్నార్లను గోల్స్‌గా మార్చడానికిచేసిన యత్నాలను టీమిండియా ప్లేయర్లు అడ్డుకున్నారు. దీనితోమ్యాచ్‌పెనాల్టీ షూటౌట్‌కు వెళ్లింది. తొలిషూటౌట్‌ను ఆసీస్ గోల్‌చేయలేకపోయింది. బంతిని నెట్స్‌లోనికి నెట్టడంలో స్ట్రైకర్ ఆంబ్రోసియా మలోనే తడబడింది. ఆ బంతిని గోల్‌కీపర్ సవిత పూనియా అడ్డుకుంది.టైమర్‌లో సాంకేతికలోపాలు వచ్చాయన్న కారణంతో రిఫరీ రీటేక్‌కు ఛాన్స్ ఇచ్చాడు. అదే కొంపముంచింది.ఆస్ట్రేలియా డిఫెండర్ కైట్లీన్ నాబ్స్ రెండో షూటౌట్‌ను గోల్‌గా మలిచింది. భారత్ తరపున నేహా గోయల్, నవ్‌నీత్‌కౌర్ పెనాల్టీ షూటౌట్‌లను గోల్స్‌గా మలచలేకపోయారు.



## లాన్‌బౌల్స్ పురుషుల టీంకు రజతం

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌గేమ్స్‌లో భారత అథ్లెట్లు అంచనాలకు మించి రాణిస్తున్నారు. ట్రాక్ అండ్‌ఫీల్డ్ అథ్లెటిక్స్ నాలుగు పతకాలుసాధించారు. లాన్‌బౌల్స్ ఒకటి, జూడో మూడు, స్క్వాష్ ఒకటి వంటిక్రీడల్లో ఇప్పటికే 8 పతకాలుసాధించిన అథ్లెట్లు తాజాగా లాన్‌బౌల్స్‌లో మరోపతకం సాధించారు. పురుషుల టీమ్ ఈవెంట్‌లో సునీల్‌బహదూర్, నవ్‌నీత్‌సింగ్,ఒదన్‌కుమార్‌సింగ్‌దినేష్‌కుమార్‌లతోకూడిన భారత జట్టు ఫైనల్‌లో నార్తరన్ ఐర్లాండ్‌చేతిలో 5:18తేడాతో ఓటమిపాలయి రజతంతో సరిపెట్టుకుంది. దీనితో లాన్‌బౌల్స్‌లో రెండోమెడల్ ఓవరాల్‌గా 29వ మెడల్ సాధించింది. మహిళల లాన్‌బౌల్స్ టీమ్ గతంలోనే స్వర్ణం నెగ్గింది. లవ్లీచౌబే, పింకీ, నయన్మోని సైకి,ఆ రూపారాణితోకూడిన భారత మహిళల జట్టు ఫైనల్స్‌లో దక్షిణాఫ్రికా టీమ్‌పై 178:10తేడాతో విజయం సాధించి స్వర్ణం చేజిక్కించుకుంది. కామన్‌వెల్త్‌క్రీడల తొమ్మిదోరోజు భారత్ ఖాతాలో మొత్తం మూడుపతకాలుచేరాయి. ట్రాక్‌అండ్‌ఫీల్డ్‌లో రెండు, లాన్‌బౌల్స్‌లో ఒకపతకం భారత్ సొంతం అయ్యాయి. మహిళల పదివేల మీటర్ల రేస్‌లో ప్రియాంక గోస్వామి సిల్వర్‌సాధించింది.పురుషుల మూడువేల మీటర్లరేజ్‌లో అవినాష్ సాబ్లే రజతంసాధించాడు. పురుషులు లాన్‌బౌల్స్ టీమ్‌కూడా రజతం సాధించింది.

## సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించిన పివిసింధు



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌గేమ్స్ 2022లో భారత స్టార్‌షట్లర్ పివిసింధు సెమిఫైనల్‌కు దూసుకుపోయింది. శనివారం మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో మలేసియాకు చెందిన గోహ్‌జిన్‌వీపై సింధు గెలిచింది. తొలిసెట్‌లో 19:21తేడాతో ఓటమి పాలయిన సింధు రెండోసెట్‌లో తిరిగిపుంజుకుని 21:14తో అద్భుత విజయం సాధించింది. నిర్ణయాత్మకమైన మూడోసెట్‌లో 21:18తో ప్రత్యర్థిని మట్టికరిపించి సెమీస్‌లో సింధు ప్రవేశించింది. సెమీఫైనల్‌లో సింధు గెలుపొందితే భారత్‌కు మరోపతకం ఖాయం అవుతోంది. ఇక కామన్‌వెల్త్‌గేమ్స్‌లో భాగంగా తొమ్మిదోరోజు భారత అథ్లెట్లు అదరగొడుతున్నారు. రెండురజతపతకాలు భారత ఖాతాలో చేరాయి.

## ఫాస్టెస్ట్ ఫిఫ్టీగా స్మృతి మంధాన రికార్డ్



**బర్మింగ్‌హామ్:** భారత మహిళల క్రికెట్ జట్టు వైస్‌కెప్టెన్ నేషనల్‌క్రష్ స్మృతి మంధాన అరుదైన ఘనతను సొంతంచేసుకుంది. కామన్వెల్త్ గేమ్స్‌లోభాగంగా ఇంగ్లండ్ జట్టుతో జరుగుతున్న కీలక సెమిఫైనల్‌లో అర్థసెంచరీ బాదిన మంధాన 32 బంతుల్లో 8 ఫోర్లు మూడు సిక్సులతో 61 పరుగులుచేసి మహిళల టి20 క్రికెట్‌లో శరవేగంగా 50 నమోదుచేసింది.ఇన్నింగ్స్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన ఈక్రికెట్ బ్యూటీ 23 బంతుల్లోనే 8 ఫోర్లు, రెండు సిక్స్‌ల సాయంతో అర్థసెంచరీ మార్కు అందుకుంది. ఓవరాల్‌గా టి20 క్రికెట్‌లో నాకౌట్ మ్యాచ్‌లో ఫాస్టెస్ట్‌అర్థశతకం బాదిన బ్యాటర్‌గా మంధాన రికార్డుసాధించింది. మహిళా క్రికెట్‌లో నాకౌట్ మ్యాచ్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డు ఆస్ట్రేలియా బ్యాటర్ మెగ్‌లాన్నింగ్ 27 బంతుల్లోనే చేసిన రికార్డు ఆమెపేరిట ఉంది. మంధాన తాజాగా ఆ రికార్డుబ్రేక్‌చేసింది. కామన్వెల్త్‌గేమ్స్‌లో అత్యధిక సిక్స్‌లు బౌండరీలు బాదిన బ్యాటర్ కూడామంధానాయే. లీడ్‌స్కోరర్‌కూడా ఈ క్రికెట్ బ్యూటీనే. ఈ మ్యాచ్‌కు ముందు 24 బంతుల్లో 25 బంతుల్లో మంధాన రెండుసార్లు వేగంగా అర్థసెంచరీలుచేసింది. తాజాప్రదర్శనతో తన రికార్డును మెరుగుపరుచుకుంది. సెమీస్‌పోరులో కవర్‌డ్రైవ్, ఫ్లిక్, కట్‌షాట్స్‌తోపాటు స్క్వేర్‌డ్రైవ్, పుల్ అండ్ హుక్‌షాట్, స్వీప్ రివర్స్ స ఈ్వప్‌లతో బౌండరీలు బాది క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె బ్యాటింగ్‌కు సంబంధించిన విడియో నెట్టింట వైరల్ అవుతుండగా అభిమానులు మంధాన బ్యాటింగ్‌కు ఫిదా అవుతున్నారు.

# రూ.52వేలు దాటిన బంగారం



**ముంబై, ఆగస్టు 6:** బంగారం ధర భారీగా పెరిగింది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలు దేశీయ బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపుతోన్నాయి. శనివారం పసిడి ధరలు మళ్లీ 10 గ్రాములకు రూ.160 పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో బంగారం 10 గ్రాముల ధర రూ.52వేలను అధిగమించింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.10 గ్రాములకు రూ.48,650కి చేరింది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.53,070కు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,650, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,980గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,800, 24 క్యారెట్ల ధర రూ.52,140గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.47,650, 24 క్యారెట్ల ధర రూ.51,980, బెంగళూరులో 22క్యారెట్ల ధర రూ.47,700, 24 క్యారెట్ల ధర రూ.52,040, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,650, 24 క్యారెట్ల ధర రూ.51,980, తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.47,650, 24 క్యారెట్ల ధర రూ.51,980గా ఉన్నాయి. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,680, 24 క్యారెట్ల ధర రూ.52,010, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.47,680, 24 క్యారెట్ల ధర రూ.52,010, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,700, 24 క్యారెట్ల ధర రూ.52,040, జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,800, 24 క్యారెట్ల ధర రూ.52,140గా ఉన్నాయి. ఇక విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,650, 24 క్యారెట్ల ధర రూ.51,980గా నమోదు కాగా, విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.47,650, 24క్యారెట్లధర రూ.51,980గా నమోదయ్యాయి.

# వాణిజ్యం

## ఎస్‌బిఐ నికర లాభం రూ.6,068 కోట్లు




**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంకు నికర లాభం స్టాండెలోన్ పద్ధతిన రూ.6,068 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో నికర లాభం రూ.6,504 కోట్లతో పోలిస్తే 7శాతం తగ్గింది. బ్యాంకు మొత్తం ఆదాయం కూడా స్వల్పంగా పడిపోయింది. గతేడాది ఇదే త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ.77,347.17 కోట్లుగా నమోదు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 74,998.57 కోట్లకు చేరినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఎస్‌బిఐ పేర్కొంది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 5.32 శాతం నుంచి 3.91 శాతానికి తగ్గింది. స్థూల ఎన్‌పిఎలు కూడా 1.7 శాతం నుంచి 1.02 శాతానికి చేరినట్లు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తెలిపింది.

## బ్రిటానియాకు ధరల భారం!




**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** నిరంతరం పెరుగుతున్న ముడి సరుకుల ధరలు, వ్యయ భారాన్ని అధిగమించడానికి ఉత్పత్తుల ధరలు 6-7 శాతం పెంచనున్నట్లు ప్రముఖ ఎఫ్‌ఎంసిజి, బిస్కెట్ల తయారీ దిగ్గజం బ్రిటానియా ఇండస్ట్రీస్ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ధరల పెరుగుదల నిర్ణయం ఉంటుందని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అన్నారు. గత కొంతకాలంగా దేశంలో అధిక ద్రవ్యోల్బణం కారణంగా అమ్మకాలు తగ్గుతున్నాయని, త్వరలో సమస్యల నుంచి బయటపడగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతికూల సవాళ్ల మధ్య కంపెనీ లాభదాయకతను పునరుద్ధరించడానికి ధరల పెంపు, ఇతర వ్యయ నియంత్రణ చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో కంపెనీ గోధుమ పిండి ధర 20శాతం పెరిగిందని, ఇండస్ట్రియల్ ఫ్యూయెల్ 15శాతం, పామాయల్ ధరలు 5శాతం పెరిగాయని కంపెనీ పేర్కొంది. దీనివల్ల కంపెనీకి తయారీ భారం అధికమవుతోందని, అందుకే తమ ఉత్పత్తుల ధరలు మరోసారి పెంచనున్నట్లు వెల్లడించారు. కాగా సమీక్షించిన త్రైమాసికంలో కంపెనీ 337.44 కోట్ల రూపాయల నికర లాభాలను ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో 389.55 కోట్ల రూపాయలతో పోలిస్తే ఇది 13.37 శాతం పడిపోయింది. అలాగే మొత్తం ఆదాయం 8.74 శాతం పెరిగి 3,700.96 కోట్ల రూపాయలకు చేరుకుంది.

## బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులకు కేంద్ర మంత్రి వార్నింగ్




**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులకు కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ గట్టి హెచ్చరిక పంపారు. సర్కారీ మనస్తత్వాన్ని వదులుకోవాలని సూచించారు. ఇటీవలే బిఎస్‌ఎన్‌ఎల్ పునరుద్ధరణకు రూ.1.64 లక్షల కోట్లతో కేంద్ర ప్రభుత్వం భారీ ప్యాకేజీని ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో బిఎస్‌ఎన్‌ఎల్ సీనియర్ యాజమాన్యంతో మంత్రి సమావేశం నిర్వహించారు. 'ఆశించిన మేర రాకపోతే మేమే 56 జే నిబంధన వాడతాం అని మంత్రి పేర్కొన్నారు. బిఎస్‌ఎన్‌ఎల్ ఎక్ఛేంజ్‌లు, కార్యాలయాల్లో అపరిశుభ్ర వాతావరణాన్ని కూడా మంత్రి ప్రస్తావించారు. మెరుగ్గా పని చేయకపోతే ఉన్నతోద్యోగులను కూడా తొలగిస్తామని, ఈ విషయంలో చాలా స్పష్టంగా ఉన్నామని వారికి మంత్రి తేల్చి చెప్పారు. మీరు పనిచేయాలి. లేదంటే ప్యాకప్ చెప్పుకోవాల్సిందే. ఈ విషయంలో మీకు ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఇక మీదట ఇది ఒక సాధారణ నియమం. పనిచేయడమా లేదంటే వెళ్లిపోవడమా' అని మంత్రి బిఎస్‌ఎన్‌ఎల్ టాప్ ఉద్యోగులకు తేల్చి చెప్పారు. ఎంతో పోటీతత్వంతో పనిచేయాలని సూచించారు. టాప్ ప్రైవేటు కంపెనీలతో పోటీపడాల్సి ఉంటుందన్నారు. పని చేయడం ఇష్టం లేని వారు స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుని ఇంటికి పోవడమే. వారు విఆర్‌ఎస్ తీసుకోవడానికి ముందుకు

## పెరిగిన పేటీఎం నష్టాలు




**ముంబై, ఆగస్టు 6:** డిజిటల్ పేమెంట్స్ సంస్థ, వన్ 97 కమ్యూనికేషన్స్ కన్సాలిడేటెడ్ నష్టాలు జూన్ త్రైమాసికంలో మరింత పెరిగి రూ.644 కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు యేడాది ఇదే త్రైమాసికంలో సంస్థ నష్టాలు రూ.380 కోట్లుగా ఉన్నాయి. ఆదాయం 89 శాతం పెరిగి రూ.1,680కోట్లుగా నమోదైంది. గ్రాస్ మర్చండైజ్ విలువ రెట్టింపై రూ.3లక్షలకు చేరింది. నెలవారీ లావాదేవీలు నిర్వహించే యాక్టివ్ యూజర్ల సంఖ్య 49 శాతం పెరిగి 7.48 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. పోస్ట్‌పెయిడ్ లోన్లు సంవత్సరానికి 486 శాతం పెరగ్గా, పంపిణీ చేసిన రుణాల విలువ యేడాది క్రితం రూ.447 కోట్లతో పోలిస్తే 656 శాతం పెరిగి రూ.3,383 కోట్లకు చేరుకుంది. ముఖ్యంగా వ్యక్తిగత రుణాల వ్యాపారం బాగా పెరిగిందని పేటీఎం తెలిపింది. జూన్ త్రైమాసికంలో పేటీఎం రూ.5,554 కోట్ల రుణాలను మంజూరు చేసింది. అంతకు ముందు యేడాది ఇదే కాలంలో సంస్థ పంపిణీ చేసిన రుణాలు రూ.632 కోట్లతో పోలిస్తే రుణ వ్యాపారం ఎన్నో రెట్లు పెరిగింది. వార్షికంగా చూస్తే రుణాల పంపిణీ రూ.24 వేల కోట్లుగా ఉంటుందని పేటీఎం పేర్కొంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 92 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 114 |
| విత్ స్కిన్ | (with skin) | 165 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 188 |

## ఓలా విక్రయాలు డల్




**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ఎలక్ట్రిక్ వాహన విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ విక్రయాలు మరోసారి మందగించాయి. జూన్‌లో 5,874 వాహనాలు విక్రయించిన ఓలా సంస్థ, జులైలో కేవలం 3,426 యూనిట్లను మాత్రమే విక్రయించింది. గత నెలతో పోలిస్తే విక్రయాలు 42 శాతం తగ్గాయి. కొన్ని నెలలుగా విక్రయాలపరంగా అగ్రస్థానంలో నిలిచిన ఒకినావా ఆటో టెక్‌కు దూకుడుకు హీరో ఎలక్ట్రిక్ బ్రేకులు వేసింది. సేల్స్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ వెలువరించిన డేటాలో వెల్లడైంది. ఈ యేడాది ఏప్రిల్‌లో 12,691 వాహన విక్రయాలతో ఓలా ఎలక్ట్రిక్ అగ్రస్థానంలో నిలిచిన సంగతి విదితమే. మే నెల నుంచి ఆ కంపెనీ వాహన అమ్మకాలు పడిపోవడం మొదలయ్యాయి. దీంతో ఒకప్పుడు అగ్రస్థానంలో నిలిచిన ఆ కంపెనీ ఇపుడు నాలుగో స్థానానికి పడిపోయింది. ఇక జులై నెలకు సంబంధించిన విక్రయాల్లో హీరో ఎలక్ట్రిక్ అగ్రస్థానంలో నిలిచింది. 8,679 వాహనాలతో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. గత నెలతో పోలిస్తే 14.5 శాతం విక్రయాలు పెరగడం విశేషం. ఇదే సమయంలో ఒకినావా ఆటో టెక్ 7,999 వాహనాలను విక్రయించింది. 6,106 వాహన విక్రయాలతో ఏంపియర్ మూడో స్థానంలో నిలిచింది. హీరో మోటోకార్ప్‌కు చెందిన ఏథర్ ఎనర్జీ సేల్స్ కూడా 68.6 శాతం వృద్ధితో 1,192 వాహనాలను విక్రయించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.